www.vishalabharati.com
epaper:vishalabharati.com

శనివారం, హైదరాబాద్
10.02.2024
సంపుటి:2 సంచిక:117

విశాల భారతి
తెలుగు దిన పత్రిక



# తెలంగాణ బిడ్డకు అత్యున్నత పురస్కారం

- పీవీ నరసింహారావుకు భారత రత్న
- ఎంఎస్ స్వామినాథన్, చరణ్ సింగ్ కి కూడా..

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

మాజీ ప్రధాన మంత్రి పీవీ నరసింహా రావుకి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించింది. ప్రధాని నరేంద్ర మోదీ అధికారికంగా ఈ ప్రకటన చేశారు. X వేదికగా పోస్ట్ పెట్టారు. పీవీ నరసింహా రావుని భారతరత్నతో సత్కరించడం చాలా ఆనందంగా ఉందని అన్నారు. పీవీ నరసింహారావుతో పాటు మరో మాజీ ప్రధాని చరణ్ సింగ్‌కి కూడా భారతరత్న ప్రకటించారు. వీరితో పాటు భారత హరిత విప్లవ పితామహుడు, ప్రముఖ వ్యవసాయ శాస్త్రవేత్త ఎంఎస్ స్వామినాథ్‌ను దేశ అత్యున్నత పురస్కారానికి ఎంపిక చేసింది కేంద్ర ప్రభుత్వం. ఈ సందర్భంగా వీళ్ల సేవల్ని గుర్తు చేసుకున్న

..మిగతా 2 లో

### పీవీకి భారతరత్న హర్షణీయం

మాజీ ప్రధాని పీవీ నరసింహారావు కి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు "ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి పీవీ, పీవీ నరసింహారావు భారత రత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నామని పేర్కొన్నారు. ఆలస్యమైనా వారికి ఈ గౌరవం దక్కడం గర్వకారణమని అన్నారు. వారికి తన తరపున, సభ తరపున, తెలంగాణ ప్రజల తరపున వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలియజేశారు. ఇది మనందరికీ గర్వకారణం అన్నారు.
- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

### పీవీకి భారతరత్న ఇవ్వడం గర్వకారణం

భారత మాజీ ప్రధాని, తెలంగాణ ముద్దుబిడ్డ పీవీ నరసింహా రావుకు భారతరత్న ప్రకటించడం పట్ల తెలంగాణ తొలి ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ప్రధాని నరేంద్ర మోదీకి కేసీఆర్ ట్వీట్ చేశారు. మాజీ ప్రధాని పీవీకి భారతరత్న ప్రకటించడం పట్ల ఎక్స్ వేదికగా కేసీఆర్ మోదీకి ధన్యవాదాలు తెలిపారు. పీవీ నరసింహా రావుకు భారతరత్న ఇవ్వాలనే ప్రధాని మోదీ నిర్ణయం తెలంగాణ ప్రజలకు ఎంతో సంతోషాన్ని కలిగించింది అని కేసీఆర్ పేర్కొన్నారు. - కేసీఆర్

# ప్రజాస్వామ్య స్ఫూర్తితో పని చేస్తున్నం

- జయ జయహే తెలంగాణ మన రాష్ట్రగీతం
- రాష్ట్ర అధికారిక చిహ్నం కూడా మారుస్తున్నం
- రాచరికపు ఆనవాళ్లు రాష్ట్రంలో ఇక భరించరు
- వజ్ర, వైడూర్యాలున్న తెలంగాణ తల్లి వద్దు
- 80 వేల పుస్తకాలు చదివిన మేధావి సలహాలు ఇవ్వరా?
- ప్రతి పక్షనేత కుర్చీ ఖాళీగా ఉండడం సరికాదు
- ముఖ్య మంత్రి రేవంత్‌రెడ్డి ఫైర్



> అసెంబ్లీ వేదికగా బీఆర్ఎస్‌పై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఫైరయ్యారు. నియోజకవర్గ పనుల కోసం బీఆర్ఎస్‌కు చెందిన ఎమ్మెల్యేలు తనను కలుస్తున్నారని.. సమస్యలు చెప్పకోవడానికి ఎవరొచ్చినా కలుస్తామని రేవంత్‌రెడ్డి తెలిపారు. కానీ బీఆర్ఎస్ అధిష్టానం మాత్రం సొంత ఎమ్మెల్యేలను అవమానిస్తున్నారని రేవంత్ చెప్పకొచ్చారు.

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

"పింఛన్లు 15 తారీఖులోపే పూర్తి స్థాయిలో పడతాయి. ఇకపై గతంలో జరిగినట్టుగా ఇప్పుడు జరగదు. కాళోజీ కళాక్షేత్రం 9 ఏళ్లు అయినా పూర్తి చేయలేదు. కాళోజీ కళాక్షేత్రం పూర్తి చేయించే బాధ్యత ప్రభుత్వానిదే. 9 నెలల్లో ప్రగతి భవన్ కట్టారు. సచివాలయం ఆగమేఘాల మీద కట్టారు. కాళోజీ కళాక్షేత్రం ఎందుకు కట్టలేదు." అని సీఎం ప్రశ్నించారు. "కాళేశ్వరం అవినీతిపై చర్చ వచ్చినప్పుడు కేఆర్ఎంబీకి ప్రాజెక్టులు అప్పగించారని బీఆర్ఎస్ వాళ్లు అంటున్నారు. రూ. 97 వేల కోట్లు ఖర్చు చేసి కట్టిన ప్రాజెక్టు.. 90 వేల ఎకరాలకైనా నీళ్లు ఇచ్చారా..?, విజిలెన్స్ నివేదికకు అనుమతి ఇస్తే సభలో మంత్రి ఉత్తమ్ ప్రస్తావిస్తారు. కేంద్రం ప్రాజెక్టులు తీసుకుంటుంటే నల్గొండలో సభ పెడతారంట. నల్గొండలో మోడీ ఉన్నారా? అమరుడు అయ్యేవరకు ఢిల్లీలో దీక్ష చేయండి. ఎన్నికల సమయంలో నాగార్జున సాగర్ పైకి ఏపీ పోలీసులు వస్తారా?, ఎందుకు మాట్లాడలేదు అప్పుడు. ఏపీ మంత్రి రోజా ఇంట్లో

..మిగతా 2 లో




# ముందస్తు కాదు .. మార్చి రెండో వారంలో

- కేంద్ర ఎన్నికల సంఘం క్లారిటీ
- ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు ఒడిశాకు ఎన్నికల సంఘం

**విశాలభారతి, నేషనల్ బ్యూరో:**

త్వరలో లోక్‌సభ ఎన్నికల నగారా మోగనుంది. ముందస్తు ఎన్నికల ఊహాగానాలకు చెక్ పెడుతూ.. మార్చి రెండో వారంలోనే పార్లమెంట్ ఎన్నికలు, 5 రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల షెడ్యూల్ విడుదలకు సన్నాహాలు చేస్తోంది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ మేరకు ఎన్నికల నిర్వహణపై ఫోకస్ పెట్టిన ఎలక్షన్ కమిషన్ పలు రాష్ట్రాల్లో పర్యటించేందుకు సిద్ధమవుతోంది. త్వరలో లోక్‌సభ ఎన్నికలతో దేశంలో ఎన్నికల మూడ్ నెలకొంది. ముందుస్తు ఎన్నికలు జరగొచ్చంటూ జోరుగా ప్రచారం సాగింది. ఫిబ్రవరి తర్వాత ఎప్పుడైనా ఎన్నికలు వచ్చే అవకాశముందన్న ఊహాగానాలు జోరందుకున్నాయి. అయితే.. ఈ ప్రచారానికి చెక్ పెడుతూ

..మిగతా 2 లో

# గ్రూప్– 4 ఫలితాలు విడుదల



- రిలీజ్‌చేసిన టీఎస్పీఎస్సీ అధికారులు
- త్వరలో సర్టిఫికెట్‌వెరిఫికేషన్ కు ఎంపికైన వారి వివరాలు

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

తెలంగాణలో గతేడాదిలో నిర్వహించిన గ్రూప్ - 4 పరీక్షలకు సంబంధించిన ఫలితాలను టీఎస్‌పీఎస్సీ అధికారులు విడుదల చేశారు. శుక్రవారం టీఎస్‌పీఎస్సీ ఈ ఫలితాలను విడుదల చేసింది. పరీక్షలో ఉత్తీర్ణత సాధించిన అభ్యర్థుల ర్యాంకుల వివరాలను అధికారులు విడుదల చేశారు. అభ్యర్థులు టీఎస్‌పీఎస్సీ అధికారిక వెబ్‌సైట్‌లో ర్యాంకులు చూసుకోవచ్చని తెలిపారు. సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి వివరాలు త్వరలో వెల్లడిస్తామని టీఎస్‌పీఎస్సీ తెలిపింది. ఇదిలా ఉంటే తెలంగాణలో గ్రూప్- 4 సర్వీసుల్లో 8,180 పోస్టుల భర్తీకి సంబంధించి రాత పరీక్ష (పేపర్1, పేపర్2) గతేడాది జులై 1న నిర్వహించిన విషయం తెలిసిందే. ఈ పరీక్షకు రాష్ట్ర వ్యాప్తంగా 9,51,321 మంది దరఖాస్తు చేసుకోగా.. దాదాపు 80శాతం మందికి పైగా అభ్యర్థులు హాజరయ్యారు. గతేడాది జూలైలో నిర్వహించిన ఈ పరీక్షలో 7,62,872 మంది పేపర్1 రాశారు. 7,61,198 మంది పేపర్ 2 పరీక్ష రాశారు. టీఎస్‌పీఎస్సీ ఫైనల్ కీ కూడా విడుదల చేసింది. సర్టిఫికేట్ వెరిఫికేషన్‌కు ఎంపికైన వారి వివరాలు త్వరలో వెల్లడిస్తామని టీఎస్‌పీఎస్సీ ఈ సందర్భంగా తెలిపింది.



# కృష్ణా బోర్డుకు మేం ప్రాజెక్టులు అప్పగించలే..

- గత పాలకుల నిర్ణయాల వల్లే రాష్ట్రానికి అన్యాయం
- బీఆర్ఎస్‌తప్పుడు ప్రచారం సరికాదు
- రాష్ట్ర ఇరిగేషన్ శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి

**విశాల భారతి, స్టేట్‌బ్యూరో:**

గత ప్రభుత్వం వల్లే కృష్ణా జలాల విషయంలో తెలంగాణకు అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆరోపించారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాదాలు తెలిపే తీర్మానంపై చర్చ సందర్భంగా మంత్రి మాట్లాడారు. కృష్ణా నదిపై ప్రాజెక్టులను కేఆర్ఎంబీకి అప్పగించినట్లుగా బీఆర్ఎస్ ప్రచారం చేస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. కృష్ణా బోర్డుకు తాము ప్రాజెక్టులు అప్పగించలేదని తెలిపారు. ఎక్కడి నుండో మినిట్స్ తెచ్చి సమాధానం చెప్తూ అంటే ఎలా అని ప్రశ్నించారు.కృష్ణా

..మిగతా 2 లో

# ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు నోటీసులు

- కేసు విచారణను తెలంగాణ నుంచి మార్చాలంటూ జగదీశ్ రెడ్డి పిటిషన్
- రేవంత్ రెడ్డితో పాటు ప్రతివాదులకు నోటీసులు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

ఓటుకు నోటు కేసులో తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి షాక్ తగిలింది. ఈ కేసులో ఆయనకు శుక్రవారం దేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు నోటీసులు జారీ చేసింది. ఈ కేసు విచారణను తెలంగాణ నుంచి మధ్యప్రదేశ్‌కు మార్చాలంటూ మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత జగదీష్ రెడ్డి సుప్రీంలో ట్రాన్స్‌ఫర్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై జస్టిస్ బీఆర్ గవాయ్, జస్టిస్ సందీప్ మోహతా బెంచ్ ఇవాళ విచారణ చేపట్టింది.



..మిగతా 2 లో



# వ్యంగ్యం ఎక్కువైంది వ్యవహారం తక్కువైంది

- ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామనడం అసత్యం
- ఇప్పటికీ కొన్ని శాఖల్లో జీతాలే పడలేదు
- రైతుబంధు విషయంలో అసత్యాలు
- ఇవ్వాల్సింది ఇంకా చాలా ఉంది
- రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం
- సీఎం రేవంత్‌కు హరీశ్‌రావు చురకలు

**విశాలభారతి,స్టేట్ బ్యూరో:**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులందరికీ ఒకటో తారీఖున జీతాలు ఇచ్చామని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం అసత్యం అని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు పేర్కొన్నారు. పలు శాఖల్లో ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. ఇప్పటికీ కొన్ని శాఖల్లో జీతాలే పడలేదు అని హరీశ్‌రావు స్పష్టం చేశారు. శాసన సభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానం పై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. ప్రభుత్వ ఉద్యోగులకు ఒకటో తేదీన జీతభత్యాలు ఇచ్చామని సీఎం చెప్పారు. అది సత్య దూరం. ఏడో తారీఖు వరకు కూడా జీతాలు పడ్డాయి. కాంట్రాక్ట్ లెక్చరర్లకు రెండు నెలల జీతాలు రాలేదు. ఐకేపీ, బీవోఏలకు జీతాలు పడలేదు. విద్యాశాఖలో సర్వ శిక్షా అభియాన్‌లో జీతాలు

..మిగతా 2 లో

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily
www.vishalabharati.com
epaper:vishalabharati.com
2
శనివారం, 10.02.2024 హైదరాబాద్

# కృష్ణా బోర్డుకు మేం ప్రాజెక్టులు అప్పగించలే..

మొదటిపేజీ తరువాయి

నది పై వచ్చిన వివాదానికి గత ప్రభుత్వ విధానమే కారణమని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి పేర్కొన్నారు. క్యాచ్‌మెంట్ ఏరియా ప్రకారం కృష్ణా జలాల్లో మనకు 68 శాతం వాటా దక్కాలన్నారు. కృష్ణా నదిలో వాటా వదులుకున్నది బీఆర్ఎస్సేనని.. కేసీఆర్ హయాంలో అన్యాయం జరిగిందని.. తెలంగాణకి కృష్ణా నదిలో అన్యాయం జరిగిందని మంత్రి తెలిపారు. ఏపీకి తరలిపోతున్న నీటి ఒప్పందం ప్రగతి భవన్ లో జరిగిందా లేదా అని ప్రశ్నించారు. కృష్ణా నదిపై ఉన్న ప్రాజెక్టు కేఆర్ఎంబీకి ఇవ్వలేదు.. ఇవ్వమని మంత్రి పేర్కొన్నారు.

# తెలంగాణ బిడ్డకు అత్యున్నత పురస్కారం

మొదటిపేజీ తరువాయి

ప్రధాని మోదీ. పీవీ నరసింహా రావు ఓ మేధావి అంటూ ప్రశంసలు కురిపించారు. ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగానే కాకుండా కేంద్రమంత్రిగానూ తన బాధ్యతల్ని సక్రమంగా నిర్వర్తించారని అన్నారు. అటు ఎంపీగానూ ఎన్నో ఏళ్లుగా సేవలందించారని చెప్పారు. భారత ఆర్థిక వ్యవస్థను మలుపు తిప్పిన వ్యక్తి అంటూ కొనియాడారు. దేశ అభివృద్ధికి బలమైన పునాది వేశారని అన్నారు. ప్రధానిగా ఆయన అందించిన సేవల్ని ఎప్పటికీ గుర్తుంచుకుంటామని వెల్లడించారు. మరో మాజీ ప్రధాని చౌదరి చరణ్ సింగ్‌కీ భారతరత్న ఇస్తున్నట్టు ప్రకటించారు ప్రధాని మోదీ. దేశానికి ఆయన అందించిన సేవలకు లభించిన సత్కారమని వెల్లడించారు. రైతుల సంక్షేమం, హక్కుల కోసం తన జీవితాన్ని త్యాగం చేశారని ప్రశంసించారు. ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రిగా, దేశ హోం మంత్రిగా, ఎమ్మెల్యేగా ఆయన అందించిన సేవల్ని స్మరించుకున్నారు. ఎమర్జెన్సీ రోజులకు ఎదురు నిలిచి ఆ నిర్ణయాన్ని తీవ్రంగా వ్యతిరేకించారని గుర్తు చేసుకున్నారు. ఆయన దేశానికి స్ఫూర్తిదాయకం అని అన్నారు.

ఇక హరిత విప్లవ పితామహుడు, వ్యవసాయ శాస్త్రవేత్త ఎమ్ ఎస్ స్వామినాథన్ సేవల్నీ గుర్తు చేసుకున్నారు ప్రధాని నరేంద్ర మోదీ. దేశ వ్యవసాయ రంగానికి, రైతులకు ఆయన అందించిన సేవలను ఇలా గౌరవించుకుంటున్నట్టు వెల్లడించారు. వ్యవసాయ రంగంలో భారత్ ఆత్మ నిర్భరతతో నిలబడడానికి కారణం స్వామినాథన్ అంటూ ప్రశంసించారు. ఆయన కేవలం వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేయడమే కాకుండా... ఆహార భద్రతనూ కల్పించారని అన్నారు.

# ప్రజాస్వామ్య స్ఫూర్తితో పని చేస్తున్నం

మొదటిపేజీ తరువాయి

పులుసు తిని సైలెంట్‌గా ఉన్నది నువ్వా మేమా?, రాయలసీమ ప్రాజెక్టుకు నీళ్లు తరలింపు బీజం పడింది మీ డైనింగ్ టేబుల్ మీదా కాదా? కృష్ణా జలాల మీద మరణశాసనం రాశారు'' అంటూ కేసీఆర్‌పై సీఎం రేవంత్ ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ తొమ్మిదిన్నరేళ్ళలో కూడా అణచివేతలు.. ఆధిపత్య ధోరణి కొనసాగిందని రేవంత్‌రెడ్డి ఆరోపించారు. అందుకే మార్పు కావాలని ప్రజలు చూశారని తెలిపారు. దురదృష్టవశాత్తు కేసీఆర్ ఇవాళ సభకు రాలేదు.. 80 వేల పుస్తకాలు చదివిన మేధావి కేసీఆర్.. ఆయన మేధావితనంతో సలహాలు సూచనలు ఇస్తే బాగుండేది అరి అన్నారు. వారి సూచనలు తీసుకుని గౌరవిస్తాం.. కానీ ప్రతిపక్ష నేత సీటు ఇలా ఖాళీగా ఉండటం మంచిది కాదని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు.ప్రజలు ఇచ్చిన బాధ్యత నెరవేర్చాలి అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తెలిపారు. తాము 60 రోజుల పాలన పూర్తి చేసుకున్నాం.. గతంలో చాలా లోపభూయిష్టంగా నిర్ణయాలు జరిగాయని అన్నారు. వాటిని సరిదిద్దుకుంటూ ముందుకు వెళ్తున్నామని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నేతలు ప్రభుత్వం మంచి నిర్ణయాలను అభినందిస్తారు అనుకున్నాం.. సవరించాల్సిన విషయాలు చెప్తారు అనుకున్నాం.. కానీ బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు వాళ్ళ నాయకుల మెప్పు కోసం మాట్లాడారని ఆరోపించారు.

# ముందస్తు కాదు .. మార్చి రెండో వారంలో

మొదటిపేజీ తరువాయి

మార్చి రెండో వారంలోనే ఎన్నికల షెడ్యూల్ విడుదలవుతుందని వెల్లడించాయి ఎలక్షన్ వర్గాలు. అయితే.. గతసారి 2019లో జరిగిన ఎన్నికలకు కూడా మార్చి 10వ తేదీన షెడ్యూల్ ప్రకటించింది కేంద్ర ఎన్నికల సంఘం. ఈ సారి కూడా అదే తరహాలో ఎన్నికలు నిర్వహించేందుకు దృష్టి సారించిన అధికారులు పలు రాష్ట్రాల్లో పర్యటించనున్నారు. ఫిబ్రవరి 15 నుంచి 17 వరకు ఒరిస్సాకు వెళ్లనుండగా.. ఆ తర్వాత బీహార్, తమిళనాడు, పశ్చిమ బెంగాల్, యూపీలో పర్యటించనున్నారు. అసెంబ్లీ ఎన్నికలు నిర్వహించాల్సిన జమ్మూకశ్మీర్‌లోనూ కేంద్ర ఎన్నికల సంఘం పర్యటించనుంది. ఇప్పటికే ఏపీలో పర్యటించిన ఈసీ.. అక్కడి పరిస్థితులపై పరిశీలించింది. రాష్ట్రంలో రాజకీయంగా నెలకొన్న సమస్యలను పలు పార్టీల నేతలు ఈసీ దృష్టికి తీసుకెళ్లారు. అయితే.. ఎన్నికల షెడ్యూల్ వచ్చే నాటికే టెన్త్, ఇంటర్ పరీక్షలు కూడా జరిగే అవకాశం ఉండగా.. ఏపీలో ఎన్నికలు ఎప్పుడు జరుగుతాయన్న దానిపై ఇంకా క్లారిటీ లేదు. ఇప్పటి వరకూ వచ్చిన సర్వేల ఆధారంగా చూస్తే.. ఏపీలో ఈసారి టిడిపిజనసేన కూటమి అధికారంలోకి రానుంది. మరోవైపు వైసీపీకి ఫేవర్‌గానూ పలు సర్వేలు వెల్లడయ్యాయి. వైసీపీలో సిట్టింగులకు అధిష్ఠానం మొండిచేయి చూపడంతో.. పార్టీకి పలువురు నేతలు రాజీనామాలు చేసి.. టిడిపి, జనసేన పార్టీల్లో చేరారు. మరికొందరు నేతలు సైతం పక్కచూపులు చూస్తున్నారు. కొందరికి పోటీ స్థానాలను మార్చడం, మరికొందరికి అసలు టిక్కెట్టే ఇవ్వకపోవడంతో అధిష్ఠానంపై తీవ్ర అసంతృప్తితో ఉన్నారు. పైకి పార్టీ ఏది చెప్తే అది చేస్తామంటూనే.. తమ అనుచరుల వద్ద పార్టీపై అసంతృప్తిని బయటపెడుతున్నారు. పార్టీకోసం ఎంత సేవచేసినా.. ఇప్పుడు అసలు పట్టించుకోవడం లేదని వాపోతున్నారు.

# వ్యంగ్యం ఎక్కువైంది వ్యవహారం తక్కువైంది

మొదటిపేజీ తరువాయి

పడని పరిస్థితి. వీటిని సీఎం కరెక్షన్ చేసుకోవాలి.. ఒకటో తారీఖున కాదు.. ఆరేడు తారీఖు వరకు జీతాలు ఇచ్చారని హరీశ్‌రావు తెలిపారు.

ఈ రాష్ట్రంలో జనవరి నెలలో ఆసరా పెన్షన్లు ఇవ్వలేదు. ఫిబ్రవరి ఒకటి, రెండో తారీఖు నుంచి పెన్షన్లు ఇవ్వడం స్టార్ట్ చేశారు. అది జనవరి నెలదా..? ఫిబ్రవరి నెలదా..? స్పష్టత ఇవ్వాలి. ఒకటో తారీఖు రోజునే పెన్షన్లు ఇచ్చామని గొప్పలు చెప్పి పప్పులో కాలేశారు. ఇది కరెక్షన్ చేసుకోవాలి అని హరీశ్‌రావు సూచించారు. రైతుబంధు విషయంలో అసత్యాలు మాట్లాడారు. తాము రూ. 7500 కోట్ల రైతుబంధు ఇవ్వాల్సి ఉంటే.. దాదాపు రూ. 6 వేల కోట్లు మొదటి నెల రోజుల్లోనే ఇచ్చాం. మిగిలి దాని విషయంలో ఆలస్యం జరిగి ఉండొచ్చు. మీ హయాంలో ఇవ్వాల్సింది ఇంకా చాలా ఉంది అని హరీశ్‌రావు పేర్కొన్నారు.రాష్ట్ర ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేసిన సీఎం రేవంత్ రెడ్డిపై బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్‌రావు ధ్వజమెత్తారు. ఇక ప్రతిపక్షంపై ఇష్టమొచ్చిన ఆరోపణలు చేయడం సరికాదన్నారు. వ్యంగ్యం ఎక్కువైంది.. వ్యవహారం తక్కువైందంటూ రేవంత్‌కు హరీశ్‌రావు చురకలంటించారు. శాసనసభలో గవర్నర్ ప్రసంగానికి ధన్యవాద తీర్మానంపై చర్చ సందర్భంగా హరీశ్‌రావు మాట్లాడారు. చాలా చిన్న వయసులో సీఎం కావడం తన అదృష్టమని రేవంత్ అన్నారు. కాబట్టి వ్యంగ్యం తగ్గించుకోని, వ్యవహారం మీద దృష్టి సారించాలని సీఎంకు సూచిస్తున్నాను. మీ మాటల్లో వ్యంగ్యం ఎక్కువైంది. వ్యవహారం తక్కువైంది. చక్కగా మాట్లాడితే తప్పకుండా సహకరిస్తాం అని హరీశ్‌రావు చెప్పారు.

ఈ రోజు గొప్పదినం. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వడం మనందరికీ గర్వకారణం. పీవీ నరసింహారావుకు భారతరత్న ఇవ్వాలని బీఆర్ఎస్ ప్రభుత్వం ఏకగ్రీవ తీర్మానం చేసి పంపిస్తే.. ఈ రోజు కేంద్రం వారికి భారతరత్న ఇచ్చినందుకు ఈ సభలో ఏగగ్రీవ తీర్మానం చేసి కేంద్రానికి కృతజ్ఞతలు చెప్పాలి. మన పీవీ గౌరవాన్ని పెంచుకోవాల్సిన అవసరం ఉంది. కాంగ్రెస్ ప్రభుత్వం పీవీని పట్టించుకోలేదు. బీఆర్ఎస్ ప్రభుత్వం పీవీ ఘాట్‌ను ఏర్పాటు చేసింది. అసెంబ్లీలో పీవీ చిత్రపటం ఏర్పాటు చేశాం. పీవీ కుమార్తె సురభి వాణిదేవీకి ఎమ్మెల్సీ ఇచ్చాం. పీవీ శతజయంతి వేడుకలను ఘనంగా నిర్వహించాం. భారతరత్న ఇవ్వాలని నినందించం.. అది నిజం కావడం మనందరికీ గర్వకారణం. ఈ నేపథ్యంలో కేంద్రానికి ధన్యవాదాలు తెలియజేస్తూ ఏకగ్రీవ తీర్మానం చేయాలని కోరుతున్నాను అని హరీశ్‌రావు పేర్కొన్నారు.




# కనులు మిరిమిట్లు గొలిపిన 'ఆటో షో'



**సాంకేతిక-సాంస్కృతికోత్సవాలతో సందడిగా మారిన గీతం**

**పటాన్‌చెరు,విశాలభారతి:** గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం, హైదరాబాద్ ప్రాంగణంలో నిర్వహిస్తున్న ప్రమాణ2024 శుక్రవారం కనులు మిరిమిట్లు గొలిపిన ఆటో షోతో శ్రీకారం చుట్టుకుంది. ఆటోమొబెల్ పరిశ్రమలో తాజా పురోగతులను తెలుసుకోవాలనే ఆసక్తి ఉన్న విభిన్న నేపథ్యాల విద్యార్థులను ఆకర్షించింది. ఆడీ ఆర్ 8, బీఎండబ్ల్యూ, స్కోడా వంటి అత్యాధునిక, ఖరీదైన కార్లు, సీబీజెడ్, కవాసాకి వంటి బైకులు ప్రాంగణంలో సందడి చేశాయి. ప్రమాణ ఉత్సవాలలో భాగంగా రోజంతా వివిధ కార్యక్రమాలు, పోటీలు నిర్వహించారు. ఎంటర్ప్రెన్యూర్ వర్క్ షాప్, నృత్య శిక్షణ కార్యశాల, ఆర్కిటెక్చర్ మోడళ్ల ప్రదర్శన, రా అండ్ రియల్ పేరిట డ్యాన్స్ పోటీలు, రోబో సాకర్, ఫోటోగ్రఫీ పోటీలలో పలువురు విద్యార్థులు పాల్గొన్నారు. ఇవన్నీ ఆయా విద్యార్థుల నైపుణ్యాలు, సృజనాత్మకత, ఆవిష్కరణలను ప్రదర్శించడానికి వేదికగా తోడ్పడ్డాయి. దీనికి తోడు వాయిద్య హోరు కుర్రకారు హుషారు ప్రాంగణాన్ని సందడిగా మార్చింది. బృంద నృత్యాలు, పాటలు, కీబోర్డు, వివిధ రకాల వాద్యపరికరాలతో సాంస్కృతి కార్యక్రమాలు హోరెత్తాయి. ర్యాంప్ వాక్లో పాల్గొన్న వారి హొయలు, హావభావాలు, వేషధారణ, ఆత్మవిశ్వాసం వంటివి ఆహూతులను ఆకట్టుకున్నాయి. విద్యార్థులు తమలో నిబిడీకృతంగా ఉన్న నైపుణ్యాలు, ప్రతిభను ప్రదర్శించి, వేదిక పైన తమ అభినయాన్ని ఎటువంటి జంకుగొంకు లేకుండా ప్రేక్షకుల ముందు ధైర్యంగా ప్రదర్శించి అలరించారు. ఈ ప్రదర్శనలు తోటి విద్యార్థుల కరతాళ ధ్వనులు, ప్రోత్సాహక నినాదాలతో మార్మోగాయి. కళాకారుల ప్రదర్శనలో భాగంగా, రామ్ మిరియాల, సాహితీ చాగంటి తమ తాజా సినీ పాటలతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. జంట నగరాల చుట్టుపక్కలున్న పలు కళాశాలల నుంచి వేలాదిగా తరలివచ్చిన విద్యార్థులు రెండవ రోజు ప్రమాణ కార్యక్రమాలలో ఉత్సాహంగా పాల్గొన్నారు. పలు అంశాలలో పోటీపడి తమ సామర్థ్యాన్ని పరీక్షించుకున్నారు. ప్రమాణ పేరిట నిర్వహిస్తున్న ఈ మూడు రోజుల ఉత్సవాలు శనివారం సాయంత్రం భారత్ లోనే పేరొందిన ప్రముఖ డీజే ప్రాజెక్ట్ 91, స్కాట్లాండ్ నుంచి వస్తున్న ప్రపంచ ప్రసిద్ధ నినా సుర్దా నిర్వహించనున్న సంగీత హోరు (ఎలక్ట్రానిక్ డాన్స్ మ్యూజిక్ నెట్ / డీజే)తో ముగియనున్నాయి.



# ఇసుక అక్రమంగా తరలింపు

**భద్రాచలం, విశాలభారతి:** ఆంధ్ర నుండి తెలంగాణకు ఏ అనుమతులు లేకుండా యథేచ్ఛగా అక్రమ ఇసుక రవాణా జరగటం చాలా దారుణమైన విషయం తెలంగాణ ప్రాంతానికి ఇసుకను తరలించడం పట్ల పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి వ్యక్తం అవుతున్నాయి. తెలంగాణ ఆదాయానికి గండి కొడతా ఉన్నారని ప్రజలు ఆవేదన చెందుతున్నారు తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇసుక అక్రమాలకు పాల్పడిన వారిపైన కఠినమైన చర్యలు తీసుకోవాలని జారీచేసిన అది ఆచరణలో నోస్కోపోవటం వెనుక ఏ మతలబ్ ఉందని ప్రజలు అంటున్నారు సీఎం ఆదేశాలనే బేకాతర చేయడం లేదు చేయకపోవడం అధికారుల తీరు అర్థమవుతుంది ఇప్పటికైనా సంబంధిత విజిలెన్స్అధికారులు తక్షణమే స్పందించి తెలంగాణకు ఆర్థిక నష్టం చేపట్టి టీఎస్ ఎం డి సి నుండి ఎటువంటి వే బిల్లులు లేకుండా పట్టపగలే ఇసుక మాఫియా చెలరేగిపోవటం అధికారుల నిర్లక్ష్యానికి ఇది నిదర్శనం ప్రతిరోజు 50 నుండి 100 బండ్లు ఆంధ్ర ఇసుక తెలంగాణకు తరలిపోవడం వలన తెలంగాణ ఆదాయానికి గండిపడుతుంది వెంటనే అధికారులు స్పందించి ఎటువంటి అనుమతులు లేకుండా ఇసుక అక్రమ రవాణాను అడ్డుకోవాలని తెలంగాణ ప్రజలు కోరుతున్నారు.



# గృహ జ్యోతి పథకానికి రేషన్, ఆధార్ కార్డు చూపించాలి

**విద్యుత్ శాఖ అధికారి ఏఈ రవికుమార్**

**తిరుమలాయపాలెం, విశాలభారతి:** గృహ జ్యోతి పథకం కోసం ప్రజా పాలన కార్యక్రమంలో అందజేసిన సమాచార ధ్రువీకరణ కార్యక్రమం విద్యుత్ సిబ్బంది ద్వారా జరుగుతుందని తిరుమలయపాలెం విద్యుత్ శాఖ అధికారి ఏఈ రవికుమార్ తెలిపారు శుక్రవారం పిండిప్రోలు గ్రామంలో స్పాట్ బిల్లింగ్ ధృవీకరించారు ఈ సందర్భంగా ఏ ఈ రవికుమార్ మాట్లాడుతూ విచారణకు వచ్చే సిబ్బందికి ప్రజా పాలన దరఖాస్తు రసీదు ఆహార భద్రత కార్డు రేషన్ కార్డు నెంబర్ ఆధార్ కార్డు నెంబర్ చూపాల్సి ఉంటుందని విద్యుత్ వినియోగదారులు అందుబాటులో ఉండాలని తెలిపారు ఒకవేళ ఏదైనా కారణం వల్ల సిబ్బంది అందుబాటులో లేనట్లయితే పైన తెలిపిన వివరాలు తెలిపారు.



# గీతం యూనివర్సిటీని సందర్శించిన జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**పటాన్‌చెరు,విశాలభారతి:** రానున్న పార్లమెంట్ ఎన్నికల సన్నద్ధతలో భాగంగా జహీరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం(7) సెగ్మెంట్లకు అవసరమైన స్ట్రాంగ్ రూమ్ లు, కౌంటింగ్ హాళ్ల ఏర్పాటు కోసం శుక్రవారం పటాన్ చెరు మండలం రుద్రారం వద్ద గల గీతం డీమ్డ్ యూనివర్సిటీని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి సందర్శించి ఆయా గదులు, హాళ్లు పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె సంబంధిత అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు చంద్రశేఖర్, మాధురి, పటాన్ చెరు డీఎస్పీ పురుషోత్తం రెడ్డి, డిప్యూటీ కలెక్టర్ మహిపాల్ రెడ్డి, పటాన్ చెరు తహశీల్దార్ భాస్కర్, ఆర్అండ్బి అధికారులు, గీతం యూనివర్సిటీ ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.





# రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలి

**కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జ్ ఝాన్సీరెడ్డి**

**పాలకుర్తి, విశాలభారతి:** రాబోయే ఎన్నికల్లో సత్తా చాటాలని కాంగ్రెస్ పార్టీ పాలకుర్తి ఇంఛార్జ్ ఝాన్సీ రెడ్డి పార్టీ నేతలు, కార్యకర్తలకు పిలుపునిచ్చారు. శుక్రవారం మండల కేంద్రంలోని పార్టీ కార్యాలయంలో నిర్వహించిన ముఖ్య నేతల సమావేశంలో ఆమె మాట్లాడారు. పాలకుర్తి అంటే రాష్ట్రవ్యాప్తంగా ఓ సంచలనం సృష్టించిన నియోజకవర్గమని అన్నారు. యశస్విని రెడ్డిని ప్రజలు గుండెల్లో పెట్టుకొని గెలిపించారని, అది తమ గెలుపు కాదు పార్టీ నేతలు, కార్యకర్తల గెలుపు అని అన్నారు. ఎమ్మెల్యే ఎన్నికల్లో ఎలాగైతే పార్టీ అభ్యర్థి గెలుపు కోసం పని చేశారో వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో కూడా అలాగే పని చేయాలని కోరారు. పార్టీ కోసం పని చేసేవాళ్లకు తగిన గుర్తింపు ఉంటుందని అన్నారు. ప్రతి కార్యకర్తను కంటికి రెప్పలా కాపాడుకుంటానని అన్నారు. అవినీతి, అక్రమాలకు పాల్పడితే ఎంతటివారికైనా కఠిన శిక్ష తప్పదని హెచ్చరించారు. రానున్న రోజుల్లో పాలకుర్తి నియోజకవర్గాన్ని మరింత అభివృద్ధి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సత్యనారాయణ, పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమారస్వామి, మండల ప్రధాన కార్యదర్శి భైరు భార్గవ్, సీనియర్ నాయకులు నిరంజన్ రెడ్డి, తిరుపతి రెడ్డి, చక్రాల రఘు, మల్లారెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ రాఘవరావు, మాజీ ఎంపీపీలు శ్రీనివాస్, యాకసోమయ్య, కృష్ణమూర్తి, మండల పార్టీ ముఖ్యనాయకులు, అనుబంధ సంఘ నాయకులు, మహిళ నాయకురాళ్లు, తదితరులు పాల్గొన్నారు.



# ఓటుకు నోటు కేసులో రేవంత్‌కు నోటీసులు

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా కేసులో నిందితుడిగా ఉన్న రేవంత్ రెడ్డితో పాటు తెలంగాణ ప్రభుత్వం, ఇతర ప్రతివాదులకు సుప్రీం నోటీసులు జారీ చేసింది. నోటీసులకు నాలుగు వారాల్లో సమాధానం ఇవ్వాలని ఆదేశాలు జారీ చేసింది. రేవంత్ సీఎంగా బాధ్యతలు చేపట్టి 60 రోజులు పూర్తైంది. ఈ క్రమంలో ఓటుకు నోటు కేసు తెరపైకి రావడం, సుప్రీం నుంచి నోటీసులు రావడం కాంగ్రెస్ వర్గాల్లో ఉత్కంఠ రేపుతోంది. నోటీసులకు రేవంత్, తెలంగాణ ప్రభుత్వం ఎలాంటి రెస్పాన్స్ ఇస్తుందనేది కీలకంగా మారింది.



మాజీ ప్రధాని శ్రీ పీవీ నరసింహారావు గారికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించిన నేపథ్యంలో శాసనసభలో హర్షం వ్యక్తం చేసిన ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి గారు. "ఆర్థిక సంస్కరణలు తెచ్చి దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపించిన గొప్ప వ్యక్తి పీవీ. పీవీ నరసింహారావు గారికి భారత రత్న ప్రకటించడాన్ని స్వాగతిస్తున్నాం. ఆలస్యమైనా వారికి ఈ గౌరవం దక్కడం గర్వకారణం. నా తరపున, సభ తరపున, తెలంగాణ ప్రజల తరపున వారి కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు. ఇది మనందరికీ గర్వకారణం" ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి

విశాల భారతి
తెలుగు దిన పత్రిక
AP NEWS
ఆంధ్రప్రదేశ్ న్యూస్
www.vishalabharati.com
epaper:vishalabharati.com
vishalabharathi Telugu Daily

శనివారం,
10.02.2024
హైదరాబాద్

# భారతరత్నకు పీవీ అన్ని విధాలా అర్హులు

- సంతోషం వెలిబుచ్చిన ఏపీ సీఎం జగన్
- ఇది తెలుగు ప్రజలందరికీ దక్కిన గౌరవం
- పీవీ ఉన్నతస్థాయి రాజకీయ, నైతిక విలువల కలిగిన వ్యక్తి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** దివంగత మాజీ ప్రధాని, తెలుగువాడు పీవీ నరసింహారావుకు ఎన్డీయే సర్కారు సర్వోత్తమ పౌర పురస్కారం భారతరత్న ప్రకటించడం పట్ల ఏపీ సీఎం జగన్ స్పందించారు. పీవీ నరసింహారావుకు మరణానంతరం భారతరత్న ప్రకటించడం పట్ల సంతోషం వెలిబుచ్చారు. భారతరత్న వంటి అత్యున్నత పౌర పురస్కారానికి పీవీ అన్ని విధాలా అర్హులని కొనియాడారు. అందుకే అన్ని వర్గాల నుంచి అభినందనల వర్షం కురుస్తోందని వివరించారు. ఉన్నతస్థాయి రాజకీయ, నైతిక విలువలు కలిగిన ఓ రాజనీతి కోవిదుడికి భారతరత్న ప్రకటించడం తెలుగు ప్రజలందరికీ లభించిన గౌరవం అని సీఎం జగన్ పేర్కొన్నారు.

# సర్వే దెబ్బకు వైసీపీ దుకాణం బంద్

- తాడేపల్లిలో పునాదులు కదులుతున్నాయన్న బొండా ఉమ
- సజ్జల జీర్ణించుకోలేకపోతున్నారు
- నిన్న ఇండియా టుడే-సీ ఓటర్ సర్వే వివరాల వెల్లడి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి**: ఇండియాటుడేసీ ఓటర్ 'మూడ్ ఆఫ్ ద నేషన్' సర్వేలో టీడీపీకి 17 లోక్ సభ స్థానాలు, వైసీపీకి 8 లోక్ సభ స్థానాలు వస్తాయని పేర్కొనడం తెలిసిందే. దీనిపై టీడీపీ పొలిట్ బ్యూరో సభ్యుడు బొండా ఉమ స్పందించారు. జాతీయ మీడియాలో వచ్చిన సర్వేతో వైసీపీ దుకాణం బంద్ అంటూ వ్యాఖ్యానించారు. చంద్రబాబు, అమిత్ షా భేటీతో వైసీపీ వర్గాల్లో వణుకు పుడుతోందని ఎద్దేవా చేశారు. రాబోయే ఎన్నికల్లో 60 శాతం ఓటు బ్యాంకుతో టీడీపీజనసేన కూటమి క్లీన్ స్వీప్ చేయబోతోందని బొండా ఉమ స్పష్టం చేశారు. జగన్ దెబ్బకు అసెంబ్లీ నుంచి మంత్రులు, వైసీపీ ఎమ్మెల్యేలు పారిపోతున్నారని వ్యంగ్యం ప్రదర్శించారు. జాతీయ సర్వే దెబ్బకు తాడేపల్లిలో పునాదులు కదులుతున్నాయని అన్నారు. అసెంబ్లీలో చివరి సమావేశాలు అని పెడితే కనీసం 20 మంది ఎమ్మెల్యేలు కూడా లేరని, 26 మంది మంత్రుల్లో ముగ్గురో, నలుగురో కనిపించారని బొండా ఉమ వెల్లడించారు. బడ్జెట్ ప్రవేశపెట్టిన పిట్టకథల మంత్రి, మరో ఇద్దరు... వీళ్లు తప్పితే ఇతర మంత్రులెవరూ అసెంబ్లీ దారిదాపుల్లో కనిపించలేదని తెలిపారు. దీన్ని బట్టి.. జగన్ మోహన్ రెడ్డి ముఖం చూడడం ఇష్టంలేకనే వైసీపీ ఎమ్మెల్యేలు కానీ, మంత్రులు కానీ రాలేదని అర్థమవుతోంది. ఇక నీ పని అయిపోయింది జగన్ మోహన్ రెడ్డీ అని సొంత పార్టీ వాళ్లే చెబుతున్నారు. మేం కాదు. జాతీయ స్థాయిలో సర్వేలు చెబుతున్నాయి, ప్రజలు చెబుతున్నారు. నిన్న 'మూడ్ ఆఫ్ ద నేషన్' సర్వే వివరాలు వెల్లడించిన ఇండియా టుడేసీ ఓటర్ వాళ్లు, 2019లోనూ సర్వే చేపట్టి ఏపీలో వైసీపీ అధికారంలోకి వస్తుందని చెప్పారు. కానీ ఇవాళ సాక్షి పత్రికలో ఏమని వేసుకున్నారో చూడండి. సీ ఓటర్ సర్వే నేతి బీర సర్వే అని రాశారు. వైసీపీ గెలుస్తుందని చెబితేనేమో వాళ్లు సూపర్... లేకపోతేనేమో పాపర్. రూ.140 కోట్లు మేసిన సజ్జల వంటి సలహాదారులందరూ వైసీపీ అధికారం కోల్పోతుందంటే నమ్మలేకపోతున్నారు, జీర్ణించుకోలేకపోతున్నారని విమర్శించారు.




# ఇన్నర్ రింగ్ రోడ్డు కేసు.. A1గా చంద్రబాబు

- సింగపూర్ తో తప్పుడు ఒప్పందం
- అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు కేసుపై సీఐడీ ఛార్జ్ షీట్
- అలైన్‌మెంట్ మార్పుపై ప్రధాన అభియోగం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ స్కామ్‌కు సంబంధించి ఏసీబీ కోర్టులో ఏపీ సీఐడీ ఛార్జిషీట్ దాఖలు చేసింది. టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణను ప్రధాన నిందితులుగా ఛార్జిషీట్ లో పేర్కొంది. తమ భూములకు విలువ పెరిగేందుకు నిందితులు.. ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చారనేది సీఐడీ చేస్తున్న ప్రధాన అభియోగం. రాజధాని ఇన్నర్ రింగ్ రోడ్డు స్కామ్‌లో టీడీపీ అధినేత చంద్రబాబు, మాజీ మంత్రి నారాయణ, వ్యాపారవేత్తలు లింగమనేని రమేష్, లింగమనేని రాజశేఖర్‌లను ప్రధాన నిందితులుగా పేర్కొంది ఏపీ సీఐడీ. ఈమేరకు విజయవాడ ఏసీబీ కోర్టులో చార్జిషీట్‌ను దాఖలు చేసింది. చంద్రబాబు తదితరులు.. ఇన్నర్ రింగ్ రోడ్డు కేసులో అనుచితంగా లబ్ధి పొందాలని చూశారని ఛార్జ్ షీట్‌లో సీఐడీ పేర్కొంది. ఈ కేసులో A1గా చంద్రబాబు, A2గా నారాయణ ఉన్నారు. గత చంద్రబాబు ప్రభుత్వం... సింగపూర్‌తో చేసుకున్నది తప్పుడు ఒప్పందమని ఆ ఛార్జిషీట్‌లో సీఐడీ ఆరోపించింది. గవర్నమెంటు టు గవర్నమెంట్ ఒప్పందం అన్నారని, అసలు G 2 G ఒప్పందమే జరగలేదని తన విచారణలో సీఐడీ నిర్ధారించింది.అసలు సింగపూర్‌తో నాటి చంద్రబాబు సర్కార్ చేసుకున్న ఒప్పందానికి కేంద్ర ప్రభుత్వ అనుమతి లేదని పేర్కొంది. మాస్టర్ ప్లాన్ పేరుతో చట్ట విరుద్ధంగా సుర్బానా జురాంగ్‌కు నగదు చెల్లింపులు జరిగినట్లు ఛార్జిషీట్‌లో సీఐడీ పేర్కొంది. నిందితులకు మేలు చేసేలా ఇన్నర్ రింగ్ రోడ్, సీడ్ కేపిటల్, మాస్టర్ ప్లాన్‌లను రూపొందించినట్లు ఆ ఛార్జిషీట్‌లో సీఐడీ తెలిపింది. లింగమనేని భూములు, హెరిటేజ్ భూములు, నారాయణ భూములకు అనుగుణంగా ఇన్నర్ రింగ్ రోడ్‌ను మార్చినట్లు సీఐడీ ఛార్జిషీట్‌లో పేర్కొంది. బంధువుల పేరుతో నారాయణ 58 ఎకరాలు కొన్నారని, లింగమనేని 340 ఎకరాల ల్యాండ్ బ్యాంక్‌కు మేలు జరిగేలా అలైన్‌మెంట్‌లో మార్పులు చేశారని ఛార్జిషీట్‌లో దర్యాప్తు సంస్థ అభియోగాలు మోపింది. దీనికి బదులుగా చంద్రబాబుకు లింగమనేని ఇల్లు ఇచ్చారని సీఐడీ ఆరోపించింది. ఇక లింగమనేని ల్యాండ్ బ్యాంకుకు పక్కనే హెరిటేజ్ సంస్థ 14 ఎకరాల భూములు కొన్నట్లు సీఐడీ చెబుతోంది. ఈ భూములకు విలువ పెరిగేందుకు ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్‌మెంట్ మార్చారనేది సీఐడీ చేస్తున్న ప్రధాన అభియోగం.

# ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యత

**కోదాడ డిఎస్పి ప్రకాష్**



**కోదాడ, విశాలభారతి:** రోడ్డు నియమ నిబంధనలపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉంటేనే ప్రమాదాల నివారణ సాధ్యమవుతుందని కోదాడ డిఎస్పి ప్రకాష్, మోటార్ వెహికల్ ఇన్ స్పెక్టర్ బాబు లు అన్నారు. శుక్రవారం కోదాడ పట్టణంలోని స్థానిక లారీ అసోసియేషన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జాతీయ 35వ రోడ్డు భద్రత వారోత్సవాల్లో వారు ముఖ్యఅతిథిలుగా పాల్గొని మాట్లాడారు. ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నియమ, నిబంధనలు పాటిస్తూ ప్రమాదాల నివారణ సమిష్టి బాధ్యతగా గుర్తించాలని అన్నారు. 80 శాతం ప్రమాదాలు మానవ తప్పిదాలతోనే జరుగుతున్నాయని సెల్ ఫోన్ మాట్లాడుతూ మద్యం సేవించి, మితిమీరిన వేగంతో వాహనాలు నడపడంతో ప్రమాదాలకు ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయని అన్నారు. ప్రమాదాలు జరగకుండా తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలపై లారీ యజమానులకు, డ్రైవర్లకు వివరిస్తూ అవగాహన కల్పించారు. అనంతరం ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు పాటించాలి అంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సీఐ రాము, ఎస్సై యాదవేందర్ రెడ్డి, కోదాడ అసోసియేషన్ అధ్యక్షులు కనగల నాగేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర లారీ ఓనర్స్ అసోసియేషన్ చైర్మన్ రామినేని శ్రీనివాసరావు, తూనం కృష్ణ, యలమందల తదితరులు పాల్గొన్నారు.

# 25 మందిపై వీధి కుక్కల దాడి

- ఆసుపత్రికి క్యూ కట్టిన స్థానికులు
- కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీలో ఘటన
- అధికారులు పట్టించుకోవాలని విన్నపం




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**
ఒకరు కాదు ఇద్దరు కాదు ఏకంగా పాతిక మందిని కరిచేసాయి. పిచ్చికుక్కల స్వైర విహారంతో ఆ ప్రాంతంలోని ప్రజలంతా బెంబేలెత్తిపోయారు. ఏమి చేయాలో తెలీక కుక్కల మీద తిరగబడలేక నానా అగచాట్లు పడ్డారు. సీన్ కట్ చేస్తే అంతా ప్రభుత్వాసుపత్రికి క్యూ కట్టారు. గ్రామ సింహాల ధాటికి ప్రజలు వీధులలో కాకుండా ఇళ్ళలోకి పరుగులు తీశారు. కడప జిల్లా బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని పదికి పైగా ప్రాంతాలలో పిచ్చికుక్కల స్వైరవిహారం చేశాయి. ఉదయం నుంచి కుక్కలదాడులతో ప్రభుత్వ ఆసుపత్రికి క్యూ కడుతున్నారు బాధితులు. వీటి మధ్య వెళ్లాలంటే భయభ్రాంతులకు గురవుతున్నారు. బద్వేల్ మున్సిపాలిటీ పరిధిలోని మార్కెట్ యార్డ్, వీరారెడ్డి కాలేజ్, సుమిత్రానగర్, ఐలమ్మ కాలనీ, ఆంజనేయ నగర్, పట్టణంలోని మరికొన్ని ప్రాంతాలలో నడుచుకుంటూ వెళుతున్న వారిపై పిచ్చి కుక్కలు దాడులు చేస్తున్నాయి. పిచ్చికుక్కల దాడిలో సుమారు 25 మంది పైగా గాయాల పాలై వైద్యం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి చేరారు. ప్రస్తుతం చికిత్స తీసుకుంటున్న వారే కాకుండా గతంలోనూ పది మంది కుక్కలదాడిలో గాయపడినట్లు తెలుస్తోంది. వారిలో మహిళలు, వృద్ధులు, యువకులు ఉన్నారు. గత కొన్ని నెలలుగా మున్సిపాలిటీలోని పలు ప్రాంతాలలో కుక్కలతో ఇబ్బంది పడుతున్నామని అధికారులకు తెలియజేసినా పట్టించుకోవడం లేదంటున్నారు స్థానికులు. ఇప్పటికైనా పై అధికారులు స్పందించి తగిన చర్యలు తీసుకోవాలని వేడుకుంటున్నారు. రోడెక్కితే కుక్కలతో కరిపించుకోలేక పనులు మానుకోలేక అవస్తలు పడుతున్నామని చెబుతున్నారు. అధికాకులేమో నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని ప్రజలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. కనీసం జిల్లా అధికారులైనా పట్టించుకోవాలని విన్నవించుకుంటున్నారు.

# పీవీకి గౌరవం దక్కింది

- పవన్ కల్యాన్
- విప్లవాత్మక ఆర్థిక సంస్కరణలకు నాంది పలికారు
- ఆర్థిక వ్యవస్థకు పునరుజ్జీవం అందించారని కితాబు




**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**
మాజీ ప్రధానమంత్రి పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా పవన్ కల్యాణ్ ఓ పత్రికా ప్రకటన విడుదల చేశారు. దేశ ఆర్థిక వ్యవస్థలో విప్లవాత్మక సంస్కరణలకు నాంది పలికిన నాయకుడు పీవీ నరసింహారావు అని కొనియాడారు. భారతదేశ 9వ ప్రధానమంత్రిగా ఆయన తీసుకువచ్చిన సరళీకరణ విధానాలతో ఆర్థిక వ్యవస్థ పునరుజ్జీవం పొందిందని తెలిపారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రిగా, కేంద్రమంత్రిగా, ప్రధానమంత్రిగా ఆయన అందించిన సేవలు అనుపమానమైనవని కీర్తించారు. ఆ సేవలకు సముచిత గౌరవం ఇస్తూ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న పురస్కారం ప్రకటించడం ప్రతి తెలుగువాడు సంతోషించదగ్గ అంశం అని పేర్కొన్నారు. టెక్నాలజీని విస్తృతపర్చడంతో పాటు దేశ రక్షణ, దౌత్య సంబంధ విషయాల్లో గణనీయమైన విజయాలు సాధించారని పవన్ కల్యాణ్ వివరించారు. బహుభాషా కోవిదుడైన పీవీ నరసింహారావు కంప్యూటర్ సంబంధిత అంశాలను సైతం నేర్చుకున్నారంటే ప్రతి ఒక్కరం ఆయన జీవితం నుంచి స్ఫూర్తి పొందాలని పిలుపునిచ్చారు. విశ్వనాథ సత్యనారాయణ గారి 'వేయి పడగలు' నవలను పీవీ నరసింహారావు హిందీలోకి అనువదించి ఆ రచన విలువను అందరికీ పంచారని వెల్లడించారు. ఉన్నతమైన పదవిలో ఉన్నవారికి దేశాభివృద్ధి విషయంలో దూరదృష్టి అవసరం అనడానికి పీవీ నరసింహారావు సంస్కరణలు, పాలనా విధానమే తార్కాణం అని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. ఆ మహనీయుడికి భారతరత్న దక్కిన నేపథ్యంలో మనఃపూర్వక నివాళులు అర్పిస్తున్నానని తెలిపారు.

# షర్మిలను ప్రజలు గమనిస్తున్నారు

- షర్మిలపై రోజా విమర్శలు
- సీఎం జగన్ ను జైలుకి పంపినవారితో షర్మిల
- రాష్ట్రానికి రావాల్సిన అప్పులు రాబట్టాలి



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** ఏపీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిలపై రాష్ట్ర క్రీడలు, యువజన సర్వీసులు, పర్యాటక శాఖ మంత్రి రోజా సంచలన వ్యాఖ్యలు చేశారు. షర్మిల ఇప్పుడు ఏ పార్టీలో ఉందో అందరూ ఒక సారి గమనించాలన్నారు. జగన్మోహన్ రెడ్డిని జైలు పాలు చేసిన పార్టీతో షర్మిల చేతులు కలిపి ఏపీకి అన్యాయం చేస్తున్నారని విమర్శించారు. శుక్రవారం విశాఖ రైల్వే గ్రౌండ్‌లో ఆడుదాం ఆంధ్రరాష్ట్ర స్థాయి క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ.. ''షర్మిలకు సలహా ఇస్తున్నాను... తెలంగాణాలో మీ కాంగ్రెస్ ప్రభుత్వమే ఉంది కదా.. రేవంత్ రెడ్డి సర్కార్ నుంచి మనకి రావాల్సిన రూ. 6 వేల కోట్లు తీసుకురండి'' అని సూచించారు. ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ హయాంలో ఏపీకి రావాల్సిన రూ. లక్ష 80 కోట్ల ఆస్తులు రాబట్టాలని షర్మిలకు మంత్రి రోజా సూచించారు. ఇప్పుడు రాష్ట్రంలో టూర్‌లు పెట్టి జగన్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రచారం చేస్తున్నారని విమర్శించారు. తెలంగాణలో పోరాటం చేస్తా అని చెప్పిన షర్మిల.. తన పార్టీని కాంగ్రెస్‌లో ఎందుకు విలీనం చేశారో చెప్పాలన్నారు. ఏపీలో ఏ లబ్ది పొందడానికి కాంగ్రెస్ తరపున ప్రచారం చేస్తున్నారో ఆమె తెలపాలని డిమాండ్ చేశారు. వైఎస్ రాజశేఖర్ రెడ్డి బతికి ఉంటే కాంగ్రెస్ మీద ఉమ్మేసే వాళ్ళని చెప్పి.. ఇప్పుడు ఏ మొహం పెట్టుకొని కాంగ్రెస్‌లో మళ్ళీ జాయిన్ అయ్యారో షర్మిల చెప్పాలని మంత్రి రోజా డిమాండ్ చేశారు.



# శ్రీశైలం ప్రసాదంలో ఎలుక

- బ్రహ్మానందరాయ గోపురం వద్ద పులిహోర ప్రసాదం పంపిణీ
- హరీశ్ రెడ్డి అనే భక్తుడికి పంపిణీ చేసిన ప్రసాదంలో ఎముక

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి :** దేశంలోని ద్వాదశ జ్యోతిర్లింగ క్షేత్రాల్లో శ్రీశైలం ఒకటి. శైవ భక్తులకు ఇది పరమ పవిత్ర పుణ్యక్షేత్రం. అలాంటి దివ్య క్షేత్రంలో అపచారం చోటుచేసుకుంది. శ్రీశైలంలోని భ్రమరాంబ అమ్మవారి ఆలయం వెనుక ఉన్న బ్రహ్మానందరాయ గోపురం వద్ద పులిహోర ప్రసాదం పంపిణీ చేస్తుండగా, ప్రసాదంలోకి ఎముక వచ్చింది. హరీశ్ రెడ్డి అనే భక్తుడు తనకు పంపిణీ చేసిన ప్రసాదంలో ఎముకను చూసి దిగ్భ్రాంతికి గురయ్యాడు. ఈ విషయాన్ని ఆధారాలతో సహా శ్రీశైలం దేవస్థానం అధికారులకు లిఖితపూర్వక ఫిర్యాదు చేశాడు. దీనిపై స్పందించిన అధికారులు విచారణకు ఆదేశించినట్టు తెలుస్తోంది.

# జగన్ అసమర్థ సీఎం

- కేవీపీ రామచంద్రరావు తీవ్ర విమర్శలు
- ఏపీ అక్రమాల్లో బీజేపీ పెద్దలకు వాటాలు
- తల్లి, చెల్లెలిని కూడా సంరక్షించుకోలేని వ్యక్తి జగన్



**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:**
ముఖ్యమంత్రి జగన్ పై ఆయన తండ్రి వైఎస్ రాజశేఖరరెడ్డి ఆత్మబంధువు కేవీపీ రామచంద్రరావు తీవ్ర విమర్శలు గుప్పించారు. సొంత చెల్లెలు షర్మిల, కన్నతల్లి విజయమ్మను కించపరుస్తూ వైసీపీ మద్దతుదారులు దారుణమైన పోస్టులు పెడుతున్నా... జగన్ స్పందించడం లేదని ఆయన మండిపడ్డారు. తల్లిని, చెల్లెలిని సంరక్షించుకోలేని జగన్ కంటే అసమర్థ ప్రభుత్వ అధినేత దేశంలో ఎవరున్నారని ఆయన ప్రశ్నించారు. ఢిల్లీకి జగన్ వెళ్లినన్ని సార్లు ఏ ఇతర ముఖ్యమంత్రి కూడా వెళ్లలేదని అన్నారు. బీజేపీయేతర పాలన ఉన్న రాష్ట్రాల్లో పలువురు మంత్రులను ఈడీ అరెస్ట్ చేసిందని... ఏపీ మంత్రులను మోదీ ప్రభుత్వం ఎందుకు వదిలేసిందని ప్రశ్నించారు. ఏపీలో విచ్చలవిడిగా జరుగుతున్న మద్యం విక్రయాలు, ఇసుక అక్రమాలు కేంద్ర ప్రభుత్వానికి కనిపించడం లేదా? అని నిలదీశారు. ఏపీలో జరుగుతున్న అక్రమాల్లో బీజేపీ పెద్దలకు వాటాలు అందుతున్నాయా? అని అనుమానాలు వ్యక్తం చేశారు. పోలవరం ప్రాజెక్టును వైసీపీ ప్రభుత్వం ఏటీఎంలా వాడుకుంటోందని విమర్శించారు.



# ప్రధాని మోదీతో భేటీ అయిన సీఎం జగన్

- ఢిల్లీలో బిజీబిజీగా సీఎం జగన్
- విభజన హామీలపై ప్రధానితో చర్చ
- రాజకీయ అంశాలపై చర్చించినట్లు సమాచారం

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** సీఎం వైఎస్ జగన్ ఢిల్లీ పర్యటనలో బిజీ బిజీగా ఉన్నారు. ఇవాళ తన పార్టీ ఎంపీలతో కలిసి పార్లమెంట్‌కు వెళ్లారు ముఖ్యమంత్రి జగన్. ముందుగా పార్లమెంట్ భవనంలో ప్రధాని మోదీతో సమావేశం అయ్యారు. పార్లమెంట్‌లోని ప్రధాని కార్యాలయంలో గంటన్నర పాటు మోదీ - జగన్‌ల మీటింగ్ సాగింది. ఎన్నికల ముందు వీరిద్దరి భేటీ కీలకంగా మారింది. పెండింగ్ బిల్లులు, విభజన హామీలతోపాటు.. తాజా రాజకీయ అంశాలపైనా ఇద్దరి మధ్య చర్చ జరిగినట్లు తెలుస్తోంది. ఢిల్లీ వచ్చిన ప్రతిసారీ ఏపీ అంశాల్ని ప్రస్తావిస్తూనే వచ్చారు సీఎం జగన్. ప్రధానికి కొన్ని వినతిపత్రాలు కూడా ఇస్తూ వచ్చారు. ఐతే.. ఈసారి మీటింగ్ చాలా సుదీర్ఘంగా జరగడం బట్టి చూస్తే.. రాజకీయ అంశాలు కూడా చర్చకు వచ్చినట్టు తెలుస్తోంది.ఇవాళ 11 గంటల 10 నిమిషాలకు సీఎం జగన్ ప్రధాని ఛాంబర్‌కి వెళ్లారు. ఆ సమయంలో ఏపీ బీజేపీ ఇన్‌ఛార్జ్ మురళీధరన్ కూడా అక్కడే ఉన్నారు. జగన్ వెళ్లిన కాసేపటికి మురళీధరన్ బయటకు వచ్చేశారు. హోమంత్రి అమిత్‌షా కూడా ఆ సమయంలో ప్రధాని ఛాంబర్‌లోనే ఉన్నారు. ప్రధాని మోదీ తర్వాత ఆర్థికమంత్రి నిర్మలా సీతారామన్‌తో జగన్ భేటీ కానున్నారు. ఏపీకి రావల్సిన నిధులపై చర్చించనున్నారు. ఇదిలా ఉంటే రెండ్రోజుల క్రితం చంద్రబాబు ఢిల్లీలో అమిత్ షాతో భేటీ అయ్యారు. నిన్న ఢిల్లీ నుంచి బాబు తిరిగి వచ్చిన తరువాత జగన్ ఇవాళ ప్రధానితో భేటీ కావడంతో తాజా రాజకీయాల పరిణామాలపై ఉత్కంఠ నెలకొంది.



# జైలు నుంచి విడుదలైన కోడికత్తి శ్రీను

- కోడికత్తి శ్రీనుకు నిన్న బెయిల్ మంజూరు చేసిన హైకోర్టు
- విశాఖ జైలు అధికారులకు అందిన బెయిల్ కాపీ
- ఘనస్వాగతం పలికిన కుటుంబ సభ్యులు, దళిత నేతలు

**ఆంధ్రప్రదేశ్, విశాలభారతి:** కోడికత్తి కేసులో ఐదేళ్ల పాటు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉన్న జనుపల్లి శ్రీను ఎట్టకేలకు విడుదలయ్యాడు. కోడికత్తి కేసు నిందితుడిగా ఉన్న శ్రీనుకు నిన్న ఏపీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసిన సంగతి తెలిసిందే. షరతులతో కూడిన బెయిల్‌తో పాటు, రూ.25 వేల చొప్పున రెండు ష్యూరిటీలు సమర్పించాలని కోర్టు ఆదేశించింది. అంతేకాదు, ప్రతి ఆదివారం ముమ్మిడివరం పీఎస్ లో హాజరవ్వాలని తన ఉత్తర్వుల్లో పేర్కొంది. ఈ నేపథ్యంలో, ఏపీ హైకోర్టు బెయిల్ ఉత్తర్వుల కాపీ విశాఖ జైలు అధికారులకు నేడు అందింది. అన్ని లాంఛనాలు పూర్తి చేసిన విశాఖ జైలు అధికారులు కోడికత్తి శ్రీనును విడుదల చేశారు. అప్పటికే జైలు వద్దకు చేరుకున్న శ్రీను కుటుంబ సభ్యులు, దళిత నేతలు అతనికి స్వాగతం పలికారు. జై భీమ్ నినాదాలతో హోరెత్తించారు. అంబేద్కర్ చిత్ర పటం పట్టుకున్న కోడికత్తి శ్రీను చిరునవ్వులు చిందిస్తూ కనిపించాడు.




# బిసి బడ్జెట్ పెంచాలి.

**బీసీ సంఘాల డిమాండ్.**

**న్యూఢిల్లీ,విశాలభారతి:** దేశంలోని అత్యధికంగా ఉన్న బీసీలకు అత్యధిక బడ్జెట్ పెంచాలని బీసీ సంఘాలు డిమాండ్ చేశాయి. ఈ మేరకు శుక్రవారం ఢిల్లీలోని ఓబిసి మహాసభ నేషనల్ కాన్ఫరెన్స్ హాల్లో బీసీ కుల సంఘాల జేఏసీ చైర్మన్ కుందారం గణేష్ చారి అధ్యక్షతన బీసీ సంఘాల సమావేశం జరిగింది. ఈ సమావేశానికి జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, ఎంపీ కేశవరావు, బడుగుల లింగయ్య యాదవ్, మురళీధర్, బాలగౌని బాలరాజు గౌడ్, సంచార జాతి అధ్యక్షులు రవి హాజరయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చట్టసభల్లో బీసీలకు రిజర్వేషన్లు ఏర్పాటు చేయాలని కోరారు. బీసీలకు ప్రత్యేక మంత్రిత్వ శాఖను ఏర్పాటు చేసి కుల జనగణన జరపాలని డిమాండ్ చేశారు. బీసీల సమస్యలు పరిష్కరించిన పార్టీలకే పార్లమెంట్ ఎన్నికల్లో మద్దతు ఉంటుందని కుందారపు గణేష్ చారి తెలిపారు. ఈ కార్యక్రమంలో శ్యాంకుర్మ, తాటికొండ విక్రమ్ గౌడ్, శ్యామల, మహేష్ యాదవ్, కుంచాల శీను, నాగేష్, నరసింహ చారి, తాటికొండ శ్రీనివాస్ చారి, ఈడిగ శ్రీనివాస్ తో పాటు వివిధ రాష్ట్రాల బీసీ నాయకులు పాల్గొన్నారు.



# హార్టికల్చర్ డైరెక్టర్ అశోక్‌రెడ్డికి సన్మానం

**మెరుగైన సేవలందిస్తారని టీఎన్జీవో జిల్లా ప్రెసిడెంట్ ముజీబ్ ఆశాభావం**

**విశాల భారతి, సిటీ బ్యూరో:** టీఎన్జీవోస్ యూనియన్ హైదరాబాద్ జిల్లా అధ్యక్షుడు డాక్టర్ ముజీబ్ ఆధ్వర్యంలో శుక్రవారం.. కొత్తగా నియామకమైన హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌డైరెక్టర్ అశోక్‌రెడ్డి, గవర్నమెంట్ గార్డెన్స్ డిప్యూటీ డైరెక్టర్ బి.విజయ ప్రసాద్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్ సేవలు ప్రశంసనీయమని అశోక్ రెడ్డి అధ్యక్షతన హార్టికల్చర్ డిపార్ట్‌మెంట్‌రానున్న రోజుల్లో మెరుగైన సేవలందించాలని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో టీఎన్జీవో జిల్లా వైస్‌ప్రెసిడెంట్ కుర్రాడి శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ బొల్లిగిద్ద శంకర్, కేంద్ర సంఘ నాయకులు పర్వతాలు, హార్టికల్చర్ యూనిట్ మెంబర్లు యూసుఫ్ బిన్ అలీ దయాని, మహ్మద్ మోయిన్, అహమ్మద్ ఖాన్, సందీప్ పాల్గొన్నారు.





# ఎంపీగా పోటీ చేసేందుకు నా కొడుకు రెడీ

- కేసీఆర్ ఆదేశించడమే తరువాయి
- నాకివే చివరి ఎన్నికలు
- జగ్గారెడ్డి ఫేమస్ అవ్వాలని చూస్తున్నారు
- మంత్రి మల్లారెడ్డి కామెంట్స్

**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** మాజీ మంత్రి మల్లారెడ్డి మరోసారి సంచలన వ్యాఖ్యలు చేశారు. తన కుమారుడు భద్రారెడ్డి పార్లమెంటు ఎన్నికల్లో పోటీ చేసేందుకు రెడీగా ఉన్నారని వ్యాఖ్యానించారు. కేసీఆర్ ఫ్యామిలీలో మూడు పదవులు ఉన్నట్టు.. తన కుటుంబంలో కూడా మూడు పదవులు ఉంటే తప్పేంటని కామెంట్ చేశారు. రాబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తమ కుమారుడు భద్రారెడ్డిని మల్కాజ్‌గిరి నుంచి పోటీ చేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు తెలిపారు. కేసీఆర్ ఆదేశిస్తే పోటీ చెయ్యడానికి తమ కొడకు సిద్ధమని స్పష్టం చేశారు. జగ్గారెడ్డి ఎంపీ టికెట్ కోసం రేవంత్ రెడ్డిని పొగుడుతున్నారని చెప్పారు. జగ్గారెడ్డి రాష్ట్ర వ్యాప్తంగా జగ్గారెడ్డి ఫోకస్ కావడం కోసమే తన పేరును వాడుకుంటున్నాడని, తన పేరు ఎత్తకపోతే ఆయన్ను ఎవరూ పట్టించుకోరని తెలిపారు. తనకు గోవాలో వ్యాపారాలు ఉన్నాయని.. రాజకీయాల నుంచి తప్పుకుంటే అక్కడికి వెళ్లి పోటీచేస్తానని చెప్పారు.

# పీవీకి 'భారతరత్న' ప్రకటించడం సంతోషం

- కేసీఆర్ నాయకత్వంలో పీవీ శత జయంతి ఉత్సవాలు
- అప్పటి నుంచే పీవీకి భారతరత్న ఇవ్వాలని డిమాండ్
- ఎమ్మెల్యే కేటీఆర్



**విశాలభారతి, స్టేట్ బ్యూరో:** కేంద్ర ప్రభుత్వం మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు 'భారతరత్న' పురస్కారం ప్రకటిండం సంతోకరమైన విషయమని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పేర్కొన్నారు. ఈ మేరకు తన అధికారిక ఎక్స్ ఖాతాలో ఆయన పోస్టు పెట్టారు. పీవీకి భారతరత్న అవార్డు ఇవ్వాలనే నిర్ణయం తీసుకున్నందుకు ప్రధాని నరేంద్రమోదీకి కృతజ్ఞతలు తెలిపారు. బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నాయకత్వంలో గతంలో పీవీ నరసింహారావు శత జయంతి ఉత్సవాలు నిర్వహించామని, అప్పటి నుంచే తాము పీవీకి భారతరత్న పురస్కారం ప్రటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తున్నామని కేటీఆర్ గుర్తుచేశారు. అదేవిధంగా.. పీవీకి భారతరత్న ప్రకటించాలని కేంద్రాన్ని డిమాండ్ చేస్తూ గత ఏడాది జూన్‌లో పెట్టిన ట్వీట్‌ను కూడా కేటీఆర్ రీట్వీట్ చేశారు.

# ఇచ్చిన హామీలు నెరవేర్చాలి

- సంఖ్యా బలం ఉందని నోరు నొక్కేందుకు యత్నం
- ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి



**విశాలభారతి, హైదరాబాద్:** సంఖ్యా బలం ఉందని అసెంబ్లీలో ప్రతిపక్షాల నోరు నొక్కేందుకు అధికార కాంగ్రెస్ పార్టీ శతవిధాల ప్రయత్నిస్తున్నది. అందుకు బీఆర్ఎస్ నాయకులు బలమైన కౌంటర్ అటాక్‌తో అధికార పార్టీకి ధీటైన సమాధానమిస్తున్నారు. కాగా, అధికారం ఎవరికి శాశ్వతం కాదు. చేసిన పనులే చిరకాలం చరిత్రలో నిలిచిపోతాయని ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అసెంబ్లీలో గవర్నర్ ప్రసంగంపై చర్చలో భాగంగా ఎమ్మెల్యే పోచారం శ్రీనివాస్ రెడ్డి మాట్లాడారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలనే మీకు గుర్తు చేస్తున్నామని చెప్పారు. ఎన్నికల్లో ఎన్నో హామీలు ఇచ్చారు. హామీలన్నీ నెరవేరిస్తే మీకే మంచి పేరు వస్తుందని ఆయన పేర్కొన్నారు.







# నెగ్గిన అవిశ్వాసం.



- ఆదినుంచి ఛైర్పర్సన్ పై అసమ్మతిగానే ఉన్న సభ్యులు.
- భారీ భద్రత నడుమ అవిశ్వాస తీర్మానం
- తన మార్క్ చూపిన మర్రి.
- కన్నీరు పెట్టిన మాజీ చైర్పర్సన్ కొత్త ఆర్థిక.
- సమావేశానికి వైస్ చైర్పర్సన్ కొరె కళమ్మ గైర్హాజరు

విశాలభారతి ,ఇబ్రహీంపట్నం:
ఆదిభట్ల మున్సిపాలిటీ అవిశ్వాసపు సెగలు జిల్లా రాజకీయాలను ఒక్కసారిగా వేడెక్కించాయి. ఆదిభట్ల మున్సిపల్ చైర్పర్సన్ కొత్త ఆర్థిక, వైస్ చైర్పర్సన్ కోరె కళమ్మలపై అవిశ్వాసం ప్రకటిస్తూ 13 మంది కౌన్సిలర్లు జిల్లా కలెక్టర్ అవిశ్వాస నోటీసులు అందజేసిన విషయం విదితమే. కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లు ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గిడంతో అసమ్మతి నేతలకు మరింత బలం చేకూరినట్లయింది. స్థానిక మున్సిపాలిటీ కార్యలయంలో ఆర్డీఓ అనంత రెడ్డి సమక్షంలో శుక్రవారం నిర్వహించిన సమావేశాంలో అవిశ్వాసానికి అవసరమైన కోరం ఉండటంతో సమావేశాన్ని కోనసాగించారు. మెత్తం 15 మంది కౌన్సిలర్లు ఉండగా అందులో కాంగ్రెస్, బిఆర్ఎస్, బిజెపి పార్టీల 13 మంది కౌన్సిలర్లు హాజరై చైర్పర్సెన్, వైస్ చైర్పర్సెన్పై అవిశ్వాస తీర్మాణానికి ఏకగ్రీవంగా చేతులెత్తి ఆమోదించారు. దీంతో చైర్పర్సెన్ కొత్త ఆర్థిక, వైస్ చైర్పర్సెన్ కోరె కళమ్మలపై ప్రవేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది. కాగా వీరిద్దరు పదవిని కోల్పోయ్యారు. మున్సిపల్ వైస్ చైర్పర్సన్ కొరె కళమ్మ అవిశ్వాస సమావేశానికి గైర్హాజరయ్యారు. సమావేశం ప్రారంభమయ్యే గంట ముందే అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టిన కౌన్సిలర్లు బారీగా ప్రైవేటు భద్రతను ఏర్పాటు చేసుకొని మున్సిపల్ కార్యాలయం చేరుకున్నారు. మున్సిపల్ కార్యాలయం వద్ద ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా సమావేశం ప్రారంభానికి ముందే పోలీసులు మున్సిపల్ కార్యాలయాన్ని రెండువందల మంది సిబ్బందితో తమ ఆధీనంలోకి తీసుకున్నారు. మహేశ్వరం డిసిపి సునితా రెడ్డి సమావేశం పూర్తయ్యేవరకు ప్రత్యేక్షంగా పర్యవేక్షించారు. మున్సిపల్ కార్యాలయం వద్ద పోలీసులు రెండచల భద్రతను ఏర్పాటు చేసారు. మున్సిపల్ కార్యాలయంలోనికి ఎవరిని రానివ్వకుండ బారికేడ్లతో అడ్డుకున్నారు. దీంతో అవిశ్వాస సమావేశం ఏలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముగీయడంతో అందరు ఊపిరి పీల్చుకున్నారు.

**ఆదినుంచి అసమ్మతిగానే..!**

నాలుగు సంవత్సరాల క్రితం జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో బిఆర్ఎస్ నుంచి ఏడు, కాంగ్రెస్ నుంచి ఏడు, బిజెపి ఒకరు గెలుపోందారు. కాగా ఏ పార్టీకి పూర్తి మెజార్టీ లేకపోవడంతో కాంగ్రెస్ నుంచి గెలిచిన కొత్త ఆర్థిక బిఆర్ఎస్ పార్టీ నుండి మద్దతు తీసుకుంది. దీంతో బిఆర్ఎస్ కు ఎనిమిది మంది అయ్యారు. అయినా అధికారం చేజిక్కించుకోవడానికి అవసరమైన మెజార్టీ లేకపోవడంలో ముగ్గురు ఎమ్మెల్యేలు ,ఒక ఎంపి, ఒక ఎమ్మెల్సీ ఎక్స్ అఫీషియో ఓట్లు వేసారు. చైర్మెన్ సీటును చేజిక్కించుకోవడానికి 11 ఓట్లు కావడంతో కాంగ్రెస్ పార్టీలో గెలిచి బిఆర్ఎస్ పార్టీలోకి పోయిన కొత్త ఆర్థిక చైర్ పర్సన్ సీటును దక్కించుకుంది. బిఆర్ఎస్ పార్టీలో గెలిచిన కోరె కళమ్మ వైస్ చైర్పర్సెన్ పదవిని దక్కించుకున్నారు. మిగితా 7 మంది సభ్యులు మిన్నుకుండిపోయారు. చైర్పర్సెన్ అధికారం దక్కించుకున్నప్పటి నుండి మిగితా ఏడు మంది కౌన్సిలర్లు అసమ్మతిగానే ఉన్నారు. మున్సిపల్ చట్టం ప్రకారం పదవిని దక్కించుకున్న నాలుగు ఏండ్ల వరకు అవిశ్వాసం పెట్టడానికి వీలు లేదు. ఈ ఏడాదితో నాలుగు ఏండ్లు పూర్తికావడంతో గత నెల మిగితా ఏడు మంది కౌన్సిలర్లకు, అప్పుడు చైర్పర్సెన్కు మద్దతు తెలిపిన ఆరుగురు బిఆర్ఎస్ కౌన్సిలర్లు అవిశ్వాసానికి తోడయ్యారు. దీంతో అవిశ్వాసానికి కావాల్సిన మెజార్టీ ఉండటంతో చైర్పర్సెన్, వైస్ చైర్పర్సెన్పై ప్ర వేశపెట్టిన అవిశ్వాసం నెగ్గింది.

**మర్రి మంత్రాగం ఫలించేనా..**

అధిబట్ల మున్సి పాలిటీలో చైర్ పర్సన్,వైస్ చైర్పర్సన్ పై ఉన్న అసమ్మతిలో లబ్ధి పొందేందుకు మొదటి నుంచి మర్రి నిరంజన్ రెడ్డి తెరవెనుక తన మార్క్ రాజకీయం నడిపించారనే ప్రచాం కొంతకాలంగా కొనసాగుతుంది. అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ నుండి తనకే టికెట్టు ఇవ్వలని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి మద్దతుతో పోటీలో ఉన్నారు. కాని కాంగ్రెస్ పార్టీ అధిష్టానం కలుగజేసుకోని మర్రి నిరంజన్ రెడ్డికి సర్దిచెప్పారు. దీంతో ఆయన కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్రెడ్డి రంగారెడ్డికి మద్దతు తెలిపారు. కాని అసెంబ్లీ ఎన్నికల తరువాత ఆదిభట్ల మున్సిపాలిటీలో మర్రి నిరంజన్ రెడ్డిన మార్కును చూపి ప్రతిపక్ష బిఆర్ఎస్, బిజెపి కౌన్సిలర్లతోపాటు అధికారంలో ఉన్న కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్లును ఏకం చేసి అవిశ్వాసానికి తెరలేపారు. మర్రిపై పార్టీ అధిష్టానం సీరియస్ అయ్యింది. పార్టీ నిబంధనలకు వ్యతిరేఖంగా పోతున్నారని పార్టీ నుండి సస్పెండ్ చేసారు. కాగా ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్మెన్ పదవిని దక్కించుకోవడానికి తాను ఎక్కడా వెనకాడకుండా 13మంది కౌన్సిలర్లతో అవిశ్వాసాన్ని నెగ్గించుకున్నారు. ఇక మర్రి నిరంజన్ రెడ్డి మంత్రాంగం ఫలిస్తే ఆదిభట్ల మున్సిపాలిటీ చైర్పర్సెన్ పదవిని మర్రి దక్కించుకోవడం ఖాయం.

అభివృద్దికే మద్దతు.

**- అవిశ్వాసం పెట్టిన 13మంది కౌన్సిలర్లు**

అదిభట్ల మున్సిపాలిటీలో గత నాలుగు ఏండ్లుగా ఏలాంటి అభివృద్ధి జరగలేదని.. మున్సిపల్ను అభివృద్ధి చేసేవారికే తమ మద్దతు ఇస్తామని అవిశ్వాసం పెట్టిన 13మంది కౌన్సిలర్లు ఖారాకండిగా చెప్పారు. మున్సిపల్ చైర్పర్సెన్, వైస్ చైర్పర్సెన్పై అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టిన 13మంది కౌన్సిలర్లు ఏకగ్రావంగా మద్దతు తెలిపినట్లు చెప్పారు. ఇదే తరహాలో మున్సి పాలిటీని అభివృద్ధి చేసేవారికే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశ పెట్టిన 13 మంది కౌన్సిలర్లము చైర్మెన్, వైస్చైర్మెన్ పదవులు కట్టబెడతామని వారికి ఏకగ్రావంగా మద్దతు తెలుపుతామన్నారు. చైర్పర్సెన్ గత సంవత్సర కాలంగా మున్సిపల్ సమావేశాన్ని నిర్వహించలేదని విమర్శించారు.

**కన్నీరు పెట్టిన చైర్పర్సెన్ కొత్త ఆర్థిక..**

అదిభట్ల మున్సి పపాలిటీలో 13 మంది కౌన్సిలర్లు చైర్పర్సెన్కు వ్యతిరేఖంగా ఓటు వేయడంతో చైర్పర్సెన్ పదవిని కోల్పోయ్యారు. అవిశ్వాస తీర్మాణం ప్రవేశపెట్టిన అనంతరం సమావేశ మందిరం నుంచి బయటికి వస్తు కన్నీరు పెట్టుకున్నారు. మున్సిపల్ కార్యాలయం బయట మీడియాతో మాట్లాడుతూ.. కొమటి రెడ్డి వెంకట్రెడ్డి అండతోనే తమను ఇబ్బంది పెట్టాలని తమను చైర్పర్సెన్ పదవి నుండి తోలగించారని విమర్శించారు. మున్సిపల్ కోఆప్షన్ సభ్యులు 10 ఏకరాలు, మరో కౌన్సిలర్ 10 ఏకరాలు కబ్జా వీరు చేస్తున్న అవినీతికి అడ్డుగా ఉన్నామని తమపై అక్కసుతో ఇబ్బందులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. కనీసం మున్సిపల్ కార్యవర్గ సమావేశానికి కూడ అవిశ్వాసం పెట్టిన కౌన్సిలర్లు ఒక్కరు కూడారారని ఆరోపించారు.



# ఎక్సైజ్ ఎక్కడుంది... బెల్ట్ రాజ్యమేలుతుంది

- ఏజెన్సీలో మద్యం దందా
- వెంకటాపురం లో జోరుగా బెల్ట్ షాపుల నిర్వహణ
- సూపర్డెంట్ గారు జర చూడండి....?

**విశాల భారతి / వెంకటాపురం :**

మారుమూల ప్రాంతమైన ములుగు జిల్లా వెంకటాపురం కేంద్రంగా బెల్ట్ షాపులు రాజ్యమేలుతుంటే ఎక్సైజ్ శాఖ ఎక్కడుంది అనే ప్రశ్నలు గుప్పమంటున్నాయి సిండికేట్ వ్యాపారంతో మద్యం దందా కొనసాగిస్తూ అధిక ధరలతో మద్యం విక్రయిస్తూ మద్యం ప్రియులను దోచుకుంటున్న కథనమిది.... ములుగు జిల్లా వెంకటాపురం ప్రాంతంలో లైసెన్స్ పొందిన రెండు మద్యం దుకాణాలు ఒక సిండికేట్ గా ఏర్పడి మందు బాబులను అధిక రేట్లతో అడ్డంగా దోచుకుంటున్నప్పటికీ ఎక్సైజ్ శాఖ ఎక్కడుందో అర్థం కాని పరిస్థితి ఇక్కడ ఏర్పడిందని ప్రశ్నలు గుప్పుమంటున్నాయి. రాష్ట్ర ప్రభుత్వం బెల్ట్ షాపులు రద్దు చేయాలని నిర్ణయం తీసుకొని ఆదేశాలు జారీ చేసినప్పటికీ వెంకటాపురం మండలంలో ఆ ఆదేశాలు అమలుకు నోచుకోవడం లేదు. ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయాల్సిన అధికారులు మద్యం వ్యాపారుల వంతు పాడడంతో మద్యం వ్యాపారుల దందా రోజురోజుకు మితిమీరి కొనసాగుతుంది. మద్యం సిండికేట్ షాపు నుండి బెల్ట్ షాపులకు మద్యం బాటిల్లను అధిక రేట్లకు సరఫరా చేస్తున్నారు. బెల్ట్ షాపు నిర్వాహకులు మరో 30 రూపాయలు అదనంగా పెంచి బెల్ట్ షాపుల్లో మద్యాన్ని విక్రయిస్తున్నారు. లైసెన్సు మద్యం షాపుల్లో మందు దొరకకపోయినా బెల్ట్ షాపుల్లో మాత్రం పుల్లుగా దొరుకుతుంది. లైసెన్స్ మద్యం షాపుల్లో దొరకని బ్రాండ్లు కూడా బెల్ట్ షాపుల్లో విక్రయిస్తున్నారు. ఇంత జరుగుతున్న సంబంధిత శాఖ అధికారులు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తున్నారు. పేరుకే నామమాత్రపు దాడులు నిర్వహించి చేతులు దులుపుకుంటున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి. అధికారుల అండదండల సైతం మద్యం వ్యాపారులకు తోడవడంతో వారి దందా అంతా కాదు మద్యానికి బానిసైన మద్యం ప్రియులు అధిక రేట్లకు మద్యాన్ని కొనుగోలు చేసి తమ జేబులు ఖాళీ చేసుకుంటున్నారు. లైసెన్స్ మద్యం షాపుల్లో సరైన మందు లభించడం లేదని మద్యం ప్రియులు తమ ఆవేదనను వ్యక్తం చేస్తున్నారు ప్రారంభ దశ నుండే మద్యం వ్యాపారులు మందును అధిక రేట్లకు విక్రయిస్తూ మందుబాబులను నిలువు దోపిడికి గురి చేస్తున్నారు. సంబంధిత ఉన్నతాధికారుల పర్యవేక్షణ లేకపోవడంతో ఇక్కడి ఎక్సైజ్ అధికారులు అంటి ముంటున్నట్లు వ్యవహరిస్తున్నారని ఆరోపణలు వ్యక్తం అవుతున్నాయి

**జోరుగా బెల్ట్ షాపుల నిర్వహణ:**

వెంకటాపురం ప్రాంతంలో జోరుగా బెల్ట్ షాపుల నిర్వహణ కొనసాగుతుంది అర్ధరాత్రిలో కూడా మద్యాన్ని విక్రయిస్తూ అధిక లాభాలను అర్జిస్తున్నారు. మండలంలో ఏ గ్రామము ఏ వీధిలో చూసిన ఐదు నుంచి 6 బెల్ట్ షాపులు నిర్వహణ కొనసాగుతున్నాయి. ఒక్కొక్క కోటర్ మద్యం బాటిల్ పై అదనంగా 50 రూపాయలు వసూలు చేస్తూ మద్యం ప్రియులను నిలువునా దోచుకుంటున్నారు. కొన్ని బెల్ట్ షాపుల్లో సిట్టింగులు ఏర్పాటు చేసి రాత్రి పగలు అనే తేడా లేకుండా అర్ధరాత్రి వరకు మద్య విక్రయిస్తూనే ఉన్నారు దీనితో ఆ పరిసర ప్రాంత నివాసులు న్యూ సెన్స్ ను భరించలేకపోతున్నామని వాపోతున్నారు ఏజెన్సీ ప్రాంతంలో ఇంత జరుగుతున్న బెల్ట్ షాపులను కట్టడి చేయాల్సిన ఎక్సైజ్ శాఖ అధికారులు ఎక్కడున్నారో కూడా తెలియని పరిస్థితి ఏర్పడిందని ఈ ప్రాంత వాసులు మండిపడుతున్నారు.

**సూపర్డెంట్ గారు జర చూడండి....?**

ప్రభుత్వ నిబంధనలు పక్కనపెట్టి మద్యం వ్యాపారుల వంతు పాడుతున్న ఏటూరు నాగారం సబ్ డివిజన్ ఎక్సైజ్ అధికారుల తీరును జర చూడండి సూపర్డెంట్ గారు అంటూ ఈ ప్రాంత ప్రజలు వేడుకుంటున్నారు ఎప్పటికప్పుడు దాడులు నిర్వహించి బెల్ట్ షాపుల నిర్వహణ కట్టడి చేయాల్సిన సంబంధిత శాఖ అధికారులు నిమ్మకు నిరతని రీతిలో వ్యవహరిస్తున్నారని ఇకనైనా మీరు ప్రత్యేక దృష్టి సారించి తగు చర్యలు చేపట్టాలని ఈ ప్రాంత ప్రజలు ప్రజాసంఘాల నాయకులు మహిళా సంఘాల నాయకులు ముక్తకంఠంతో కోరుతున్నారు



# ఆన్‌లైన్ లో మొక్కులు

- సమ్మక్క, సారలమ్మలకు నిలువెత్తు బంగారం
- సమర్పించిన సీఎం రేవంత్
- ఆన్‌లైన్ సేవలు ప్రారంభం

**విశాలభారతి, హైదరాబాద్:** అసెంబ్లీ కమిటీ హాలులో ఆన్‌లైన్ ద్వారా మేడారం సమ్మక్క, సారలమ్మలకు నిలువెత్తు బంగారం సమర్పించే కార్యక్రమాన్ని సీఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. అనంతరం తన మనవడు రియాన్ష్ నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా సమర్పించారు. అలాగే తన మనవరాలి నిలువెత్తు బంగారం ఆన్‌లైన్ ద్వారా మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి సమర్పించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు కొండా సురేఖ, పొన్నం ప్రభాకర్, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దామోదర రాజనర్సింహ, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి, దేవాదాయ శాఖ కమిషనర్ అనిల్ కుమార్, తదితరులు పాల్గొన్నారు. కాగా, మేడారం జాతర ఆన్లైన్, ఆఫ్లైన్ సేవలను దేవదాయ శాఖ అందుబాటులోకి తెచ్చింది. మేడారానికి వెళ్లలేని భక్తులు సమ్మక్క సారక్కలకు బంగారంగా భావించే బెల్లం సమర్పించే అవకాశంతో పాటు ప్రసాదం తెప్పించుకునే సదుపాయాన్ని రాష్ట్రప్రభుత్వం కల్పించింది. మీసేవ, పోస్టాఫీసులతో పాటు 'టీయాప్ ఫోలియో' యాప్ ద్వారా సేవలు పొందేలా ఏర్పాటు చేశారు.



# హోమ్ గార్డులకు స్థానచలం

- బదిలీ చేసిన జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్
- విధుల నిర్వహణలో క్రమశిక్షణ
- పారదర్శకత ఉండాలి

**సూర్యాపేట, విశాలభారతి :** జిల్లాలో వివిధ పోలీసు స్టేషన్లు, విభాగాలలో విధులు నిర్వర్తిస్తున్న 187 మంది హోమ్ గార్డ్స్ కు జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ శుక్రవారం ఎస్పి కార్యాలయం నందు కౌన్సిలింగ్ నిర్వహించి సీనియారిటీ ప్రకారం బదిలీ చేసినారు. ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ పోలీసు శాఖలో హోమ్ గార్డ్స్ పని చాలా ముఖ్యమైనదని, విలువైన సేవలు అందిస్తున్నారని తెలిపినారు. సిబ్బంది అందరూ పారదర్శకంగా పని చేయాలని, ప్రజలకు యూనిఫార్మ్డ్ సేవలు అందించాలిలని , పనిలో పారదర్శకత, క్రమశిక్షణ ఉండాలని సూచించారు. ప్రజలతో మమేకమై పని చేయాలని , ఆదర్శంగా ఉండాలని సూచించారు. కుటుంబాలకు ప్రాధాన్యత ఇవ్వాలని, ఆరోగ్యం పై దృష్టి పెట్టాలని , ఏదైనా సమస్య వస్తే అధికారులకు తెలపాలని అన్నారు. సిబ్బంది సంక్షేమం కోసం పోలీసు శాఖ కృషి చేస్తుంది అన్నారు.ఈ కార్యక్రమం నందు అడ్మిన్ అదనపు ఎస్పి నాగేశ్వరరావు, ఎ ఆర్ అదనపు ఎస్పీ జనార్ధన్ రెడ్డి, ఆర్ ఐ నారాయణ రాజు, హోమ్ గార్డ్స్ ఇంచార్జ్, తదితరులు పాల్గొన్నారు.




# బంద్ జయప్రదం చేయండి

**ధూళిపాళ ధనుంజయ నాయుడు**

**సూర్యాపేట, విశాలభారతి:** రైతులు గ్రామీణ ప్రాంత కార్మికులు అసంఘటిత రంగ కార్మికులు వ్యవసాయ కార్మికులు కార్మిక వర్గ సమస్యల పరిష్కారం కోరుతూ నరేంద్ర మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఈ నెల 16వ తేదీ జరిగే దేశవ్యాప్త గ్రామీణ బంద్ ను జయప్రదం చేయాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం సూర్యాపేట జిల్లా ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో నరేంద్ర మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత పేదల్లో సామాన్యులు వ్యవసాయ కూలీలు కార్మికులు కష్టజీవుల బ్రతుకులు దుర్భరంగా తయారు అయ్యాయని, సామాన్య ప్రజలు కూలీలు పేదలు బతకలేని స్థితి ఏర్పడిందని,దీనికి వ్యతిరేకంగా 16వ తేదీ దేశవ్యాప్తంగా బంద్ జరుగుతుందని రైతులు గ్రామీణ కార్మికులు ఉపాధి కూలీలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. కార్యక్రమంలో మూరగుండ్ల లక్ష్మయ్య, ఏఐటియుసి నాయకులు ఎస్కే లతీఫ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బూర వెంకటేశ్వర్లు, జడ శ్రీనివాస్, జి. రాజా రామ్ నిమ్మల ప్రభాకర్, త్రిపురపు సుధాకర్ రెడ్డి, రాజు, పాల్గొన్నారు.



# పాఠశాల అభివృద్ధికి నగదు అందజేత

**సూర్యాపేట, విశాలభారతి :** మండల పరిధిలోని సోలిపేట గ్రామానికి చెందిన ఉపసర్పంచ్ నర్ర సుగుణమ్మ తన భర్త కీ"శే" నర్ర రాములు జ్ఞాపకార్థంగా శుక్రవారం నాడు పదివేల రూపాయల నగదును పాఠశాల ప్రధానోపాధ్యాయులకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తన కుమారులు చదివిన పాఠశాలకు నగదును అందజేయడం సంతోషంగా ఉందన్నారు.ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు అన్ని విధాలుగా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. ఉపాధ్యాయులు నేర్పిన బాటలో నడవాలని విద్యార్థులు చిన్న చిన్న ఆశలను నెరవేర్చుకుంటూ భవిష్యత్తులో ఉన్నత ఆశయాలను అధిరోహించాలని, పట్టు వదలకుండా విద్యార్థులు కష్ట పడుతూ ఇష్టంగా చదవడం వల్ల మంచి ఫలితాలు వస్తాయని తెలిపారు. తన కుమారులు కష్ట పడి చదివి ప్రయోజకులుగా మారి వారికి తోచినంత పాఠశాలకు తిరిగి ఇవ్వడంలోనే సంతోషం ఉన్నదని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానో పాధ్యాయులు శ్రీనివాస్ గౌడ్ , ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి,ఉపేందర్,ఉప్పలయ్య,రాణి, జానకి రాములు, పిఈటి నాగేశ్వర్ ,వెంకట్రామ్ తదితరులు పాల్గొన్నారు.



# విజేతలకు బహుమతులు అందజేత

**శాలిగౌరారం,విశాలభారతి:** జాతీయ సైన్స్ సంబరాలలో భాగంగా శాలిగౌరారం ఉన్నత పాఠశాలలో నిర్వహించిన మండల స్థాయి పోటీలలో డి. నంద్, (డ్రాయింగ్ )పెర్క కొండారం హైస్కూల్,ఎన్.ప్రవళిక (కవిత్వం) పెర్క కొండారం హైస్కూల్, జి.ప్రత్యూష గీతాంజలి హైస్కూల్ శాలిగౌరారం, బి.తేజస్విని కేజీబీవీ శాలిగౌరారం నుంచి జిల్లా స్థాయికి ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో మండల విద్యాధికారి మేక నాగయ్య, మండల నోడల్ అధికారి ఎం.సైదులు విజేతలకు బహుమతులు అందజేసి అభినందించారు.



# వాగ్దానాలను అమలు చేసి తీరుతాం

- **10ఏళ్లలో రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చిన కేసిఆర్ ప్రభుత్వం**
- **మహబూబాబాద్ ఎంపి గా పోటీకి సిద్ధం**
- **మాజీ కేంద్ర మంత్రి పోరిక బలరాం నాయక్**

**మణుగూరు, విశాలభారతి :** కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన వాగ్దానాలను ఖచ్చితంగా అమలు చేసి తీరుతామని మాజీ కేంద్ర మంత్రి,మాజీ మహబూబాబాద్ పార్లమెంట్ సభ్యులు పోరిక బలరాం నాయక్ అన్నారు. ఈ మేరకు శుక్రవారం పినపాక నియోజకవర్గ మణుగూరులోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాజీ కేంద్ర మంత్రి బలరాం నాయక్ పాల్గొని ఆయన మాట్లాడారు. 10 సంవత్సరాల బీఆర్ఎస్ పాలనలో రాష్ట్రం ఏ మాత్రం అభివృద్ధి జరగలేదని అన్నారు. గత ప్రభుత్వం ఇచ్చిన ఏ వాగ్దానాలను అమలు చేయలేదన్నారు. కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మన్మోహన్ సింగ్ ప్రధాన మంత్రి ఉన్నప్పుడే జాతీయ రహదారుల కోసం నిధులను మంజూరు చేశామని తెలిపారు.సోనియా గాంధీ, రాహుల్ గాంధీ లు ఇచ్చిన 6 గ్యారెంటిలు అమలులో భాగంగానే మహిళలకు ఉచిత ప్రయాణం,ఆరోగ్య శ్రీ లను అమలు చేశామని చెప్పారు. కార్యక్రమమంలోసీనియర్ కాంగ్రెస్ నాయకులు గాదె కేశవ్ రెడ్డి,అవుల సర్వేశ్వరరావు, బానోత్ లక్ష్మణ్,ఎన్.ఎస్. యు. ఐరాష్ట్ర కార్యదర్శి .ఎస్. యు. ఐఇంఛార్జి షేక్ అరిఫ్ పాషా,సామ శ్రీనివాస్ రెడ్డి,మహబూబ్,శ్రీను లక్ష్మణ,రవి,జాన్, శ్రీను,రామ్ రెడ్డి,పొడుతూరి,ఈశ్వర్ నందు జిలకర నరేష్,నామ రాణి ఆసిఫ్ పాషా రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

# సాదాసీదాగా సర్వసభ్య సమావేశం

**ప్రగతి నివేదికలు చదివి వినిపించిన అధికారులు**



**పినపాక, విశాలభారతి :** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ గుమ్మడి గాంధీ అధ్యక్షతన సాధారణ సర్వసభ్య సమావేశం నిర్వహించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి నిర్వహించే మండల సర్వసభ్య సమావేశం శుక్రవారం నాడు నిర్వహించారు. సమావేశంలో గ్రామాలలో నెలకొన్న సమస్యలు, అభివృద్ధిపై ఎంపిటిసిలు, ప్రత్యేక అధికారులు తమ సమస్యలను సభ దృష్టికి తీసుకువచ్చారు. వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇస్తూ ప్రగతి నివేదికను చదివి వినిపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో చంద్రశేఖర్, వైస్ ఎంపీపీ కంది సుబ్బారెడ్డి, రైతు సమన్వయ కమిటీ అధ్యక్షులు దొడ్డ శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీలు, తదితరులు పాల్గొన్నారు.

# భారత్ బంద్‌ను విజయవంతం చేయండి

**ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు కోటేశ్వరరావు**



**నూతనకల్, విశాలభారతి:** కేంద్రంలోని బిజెపి నేతృత్వంలోని ఎన్‌డిఏ ప్రభుత్వ రైతు ,కార్మిక వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా ఫిబ్రవరి 16వ తేదీన దేశవ్యాప్తంగా గ్రామీణ బంధును జయప్రదం చేయాలని ఏఐకేఎంఎస్ రాష్ట్ర అధ్యక్షులు వి. కోటేశ్వరరావు అన్నారు. దేశవ్యాప్త కార్మిక సమ్మె, గ్రామీణ భారత్ బంద్ ను జయప్రదం చేయాలని నూతనకల్ మండల కేంద్రంలో గుణగంటి సత్యనారాయణ విజ్ఞాన కేంద్రం లో ఏఐకేఎంఎస్, ఐఎఫ్టియు జిల్లా కమిటీ సమావేశం జరిగింది.ఈ సందర్భంగా కోటేశ్వరరావు మాట్లాడుతూ ప్రతి ఏటా రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని ఆర్భాటంగా ప్రకటించినా, పేద, మధ్య తరగతి బ్యాంకు ఖాతాల్లోకి రూ.15 లక్షలు జమచేస్తున్నప్పటికీ, దశాబ్ద కాలంగా సాగుతున్న బీజేపీ ప్రభుత్వ పాలనలో ప్రజల ప్రాథమిక సమస్యలను పెద్దగా పరిష్కరించకపోగా, వాస్తవం మాత్రం అలాంటి వాగ్దానాలకు ద్రోహం చేస్తోందని అన్నారు. శ్రామిక ప్రజల నిజమైన వేతనాలు 20 శాతం పడిపోయాయి ,ధరల పెరుగుదల ఈ కాలంలో అపూర్వమైనదగా ఉందన్నారు. ఉద్యోగుల పిఎఫ్ కార్పొరేట్ దోపిడీకి తెరిచి ఉంది,సిపిఎస్ స్థానంలో ఓపిఎస్ పునరుద్ధరించడానికి ప్రభుత్వం నిరాకరించింది. ఇప్పుడు ప్రభుత్వం ఇజ్రాయెల్‌ను, పాలస్తీనా కార్మికుల స్థానంలో యుద్ధ ప్రాంతానికి తీసుకెళ్లేందుకు, నిరుద్యోగంతో ఎలాగైనా నలిగిపోయిన భారతీయ కార్మికులను రిక్రూట్ చేసుకోవడానికి అనుమతిస్తోంది. ప్రస్తుత ప్రమాదకరమైన రాజకీయ దృష్టాంతంలో, బిజెపి ప్రభుత్వ కార్పొరేట్ అనుకూల, ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికవర్గం ఒకే గొంతుకలో లేవానేతలి , ఈ పనిలో భాగంగా ఫిబ్రవరి 16న పారిశ్రామిక సమ్మెను విజయవంతం చేయాలని కార్మికవర్గానికి పిలుపునిస్తున్నాము అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐకెఎమ్ఎస్ రాష్ట్ర సహాయ కార్యదర్శి డేవిడ్ కుమార్,జిల్లా అధ్యక్షులు పోటు లక్ష్మయ్య , ఐఎఫ్టియు జిల్లా అధ్యక్ష కార్యదర్శులు కామల్ల నవీన్, గంట నాగయ్య,కునుకుంట్ల సైదులు, పెద్దింటి రంగారెడ్డి,వి. నాగేశ్వరరావు,దేశోజు మధు ,దశరథ,మైబెల్లి,శివ,శ్రీను,నర్సిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ సీనియర్ నేతకు ఘన నివాళులు

**నేరేడుచర్ల, విశాలభారతి:** మండల పరిధిలోని పెంచికల్ దిన్న ఆవాస గ్రామమైన గంటవారి గూడెంకు చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తోట శ్రీను తండ్రి తోట హనుమంతురావు భౌతికకాయానికి కాంగ్రెస్ కండువ కప్పి పూల మాలలు సత్కరించిన నేరేడుచర్ల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొణతం చిన వెంకట రెడ్డి. ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు వల్లంశెట్ల లచ్చయ్య , మండల నాయకులు వీరమాచనేని కృష్ణయ్య , నేరేడుచర్ల కౌన్సిలర్ బచ్చలకూరి ప్రకాష్ , నేరేడుచర్ల పి.ఎ.సి.యస్ డైరెక్టర్ తాళ్లూరి సురేష్, మండల కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షులు సిద్దపంగ ఆర్కే , కాంగ్రెస్ పార్టీ మండల యస్సీ.సెల్ అధ్యక్షులు వూట్కూరి భార్గవ్ సైదులు , పెంచికల్ దిన్న కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షులు పెరుగు నాగరాజు , సీనియర్ నాయకులు పెండెం సైదులు , సిరికొండ రామకృష్ణ , సిద్దపంగ సైదులు , సిద్దపంగ మట్టయ్య , నాయిని సైదులు,రవి ,వెంకట రత్నం, తదితరులు నివాళులు అర్పించారు.



# ఊరి పేరు మార్చుకున్న గ్రామస్తులు

**అశ్వాపురం, విశాల భారతి :** అశ్వాపురం మండలంలోని మిట్ట గూడెం గ్రామంలో గల పిచ్చుకల తండాను జనవరి 22 న అయోధ్యలో బాలరాముడు విగ్రహ ప్రతిష్ఠ సందర్భంగా పిచ్చుకల తండా గ్రామస్తులు తమ ఊరి పేరును శ్రీరామ్ నగర్ బస్తీగా మార్చుకున్నారు. ఈ సందర్భంగా ఆ ఊరిలో గల రామ మందిరం నందు భారీ కాషాయ జెండాను ఎగరవేసారు. ఈ విషయాన్ని తెలుసుకున్న అఖండ హిందూ సేవా సంస్థ బజరంగ దళ్ వారు తెలుసుకొని ఆ గుడి నిర్వహణకులను శుక్రవారం నాడు కలుసుకున్నారు. ఆ ఊరి గ్రామ పెద్దలతో మాట్లాడుతూ హైందవత్వాన్ని కాపాడుతున్నందుకు అభినందనలు తెలియజేసారు. ఆ ఊరిలో రామాలయాన్ని కట్టడానికి పునాది వేసిన రామాలయ వ్యవస్థాపకులు ఆలయ ధర్మకర్త బానోత్ రాములు ని పూలమాలతో శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో అఖండ హిందూ సేవా సంస్థ వ్యవస్థాపకులు నరేష్ , లింగంపల్లి రమేష్ , బానోత్ జగ్గారావు, వెలిశెట్టి రామారావు, వాకుడోత్ ప్రవీణ్ , బానోత్ అజయ్ వాకుడోత్ సంతోష్, బోడ వీరు, సురేష్, మరియు గ్రామస్తులు పాల్గొన్నారు.



# గంజాయి నిర్మూలన మనందరి బాధ్యత

**ఎస్సై ఏడుకొండలు**

**తుంగతుర్తి, విశాలభారతి:** యువత మాదకద్రవ్యాలు అయినా గంజాయి డ్రగ్స్ కు బానిసలు కావద్దని తుంగతుర్తి ఎస్ఐ ఏడుకొండలు అన్నారు.

తుంగతుర్తి పోలీస్ స్టేషన్ పరిధిలోని రావుల పల్లి గ్రామంలో ఉన్నతాదికారుల ఆదేశాల మేరకు సీఐ బ్రహ్మ మురారి పర్యవేక్షణలో ఎస్సై ఏడుకొండలు యువతకు మత్తు పదార్దాల నియంత్రణ పై అవగాహనా సదస్సు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ.. సమాజంలో ఒక వ్యక్తి చెడు వ్యసనాలకు అలవాటు పడితే తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, స్నేహితులు ఎప్పటికప్పుడూ వారిలో వస్తున్న మార్పులను గమనిస్తూ ప్రాథమిక స్థాయిలో గుర్తించినట్లతే వాటి బారి నుంచి వారిని కాపాడ వచ్చన్నారు.ప్రస్తుత రోజుల్లో అన్ని ప్రాంతాల్లో మత్తు పదార్థాల వినియోగం అధికంగా కావడంలో నేడు ఇది సామాజిక సమస్యగా పరిగణించబడుతోందన్నారు. ఇలాంటి సామాజిక సమస్యను రూపుమాపడంతో అన్ని వర్గాల ప్రజలు ముందుకు రావల్సి వుంటుందని సూచించారు. ఇందులో భాగంగా ఎవరైన గంజాయి లేదా మత్తు పదార్థాల విక్రయాలు, రవాణా, వినియోగం లాంటి చర్యలకు పాల్పడినట్లుగా ఎవరిలోనైనా గమనిస్తే, వెంటనే పోలీసులకు సమాచారం ఇవ్వాలని అన్నారు.

# నేలరాలిన ఎర్రమందారం

**కుంజ కృష్ణ కుమారి కి విప్లవ జోహార్లు**




**మణుగూరు, విశాలభారతి :** మండలంలోఎర్రమందారం నెలరాలింది. ప్రజా సమస్యలపై అలుపెరగని ఉద్యమాలు, మడమ తిప్పని పోరాటపటిమ గల నాయకురాలు మణుగూరు మల్లు స్వరాజ్యంగా పేరుందారు మండల ప్రజలు కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి పేద ప్రజలు ఆమెను మల్లు స్వరాజ్యంగా పిలుచుకునే కుంజా కృష్ణకుమారి శుక్రవారం మధ్యాహ్నం మరణ వార్త తెలియగానే పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతికి గురి అయ్యారు. సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య, కార్యదర్శివర్గ సభ్యులు ఏజే రమేష్, సీనియర్ నాయకులు నెల్లూరి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి కొడిశాల రాములు తదితరులు ఎర్ర జెండా కప్పారు పూలమాలతో విప్లవ జోహార్లు అర్పించారు. ఈ సందర్భంగా సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య మాట్లాడుతూ కామ్రేడ్ కుంజ కృష్ణకుమారి అంచలంచెలుగా సిపిఎం పార్టీ నాయకురాలుగా ఎదిగారన్నారు. నక్సల్స్ మరియు ఇతర రాజకీయ పార్టీలు ఆర్థికంగా మానసికంగా ఇబ్బందుల గురిచేసిన సిపిఎం పార్టీలోనే ఉద్యమాలు నిర్వహించారని చెప్పారు. నక్సల్స్ కుటుంబ సభ్యులను కిడ్నాప్ చేసి చిత్రహింసల గురిచేసిన మొక్కవోని దీక్షతో సిపిఎం పార్టీని ఆమె ముందు నడిపించారు అలాగే మహిళా సంఘం జిల్లా ఉపాధ్యక్షురాలు గా, సిపిఎం పార్టీ పినపాక డివిజన్ కార్యదర్శి వర్గ సభ్యురాలుగా పగిడేరు సర్పంచిగా, రెండుసార్లు ఎంపీటీసీ గా ప్రజలకు అనేక రకాల సేవలు అందించారని అన్నారు.



# అక్రమ కేసులను ఎత్తివేయాలి

**బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు**

**మరిపెడ, విశాలభారతి:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించి శాఖపరమైన చర్యలకు గురై ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ గుగులోత్ రవిని తక్షణమే విధుల నుండి తప్పించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన ఆందోళన కారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గంలోని మరిపెడ మండలంలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా, కులసంఘాల సమావేశం నిర్వహించారు. ఈసమావేశంలొ యు సి సి ఆర్ ఐ ఎం ఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆదిమూల రవి, సిపిఎం పార్టీ నాయకులు కందాల రమేష్ లు మాట్లాడుతూ డాక్టర్ గుగులోత్ రవి గతంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ వద్దూరు భాగ్యలక్ష్మి పురిటినొప్పులతో కాన్పు కోసం వచ్చిన సందర్భంగా తను ఆపరేషన్ చేసి గంటల కొద్ది ఫోన్ మాట్లాడుతూ బాధితురాలికి తీవ్ర రక్తస్రావం అయిన పట్టించుకోకుండా మృతికి కారణమయ్యాడని, ఎందరో నవజాత శిశ్యులు కూడా తన నిర్లక్ష్యం కారణంగా సరైన వైద్యం అందక ఎందరో చనిపోయారని అన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. బాధితురాలికి న్యాయం చేయాలని శాంతియుతంగా ఆందోళన చేస్తున్న మాపై అప్పటి టిఆర్ఎస్ ప్రభుత్వ పాలకులు, అప్పటి జిల్లా గ్రంధాల చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రోత్బలంతో టీఆరెఎస్ నాయకులను, కార్యకర్తలను వదిలేసి మిగతా 21 మందిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని అట్టి కేసులను ఎత్తివేయకుండా,తీవ్ర వ్యతిరేకతలు ఎదుర్కొంటున్న సదరు వైద్యాధికారిని తిరిగి అదే స్థానంలో నియమించడం పై అంతర్యం ఏమిటో స్థానిక ఎమ్మెల్యే గారు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుసిసిఆర్ ఐఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆదిమూలపు రవి. సిపిఎం మండల కమిటీ సభ్యులు కందాల రమేష్. బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి హలవత్ రంజిత్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జనక స్వామి వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్.ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు హనుమకొండ రంగన్న. కెవిపిఎస్ జిల్లా నాయకులు జిన్న లచ్చన్న. పలు పార్టీల ప్రజా, కుల, సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# బీజేపీ నాయకుల ప్రచారం

**చిట్యాల, విశాలభారతి:** మండల పరిధిలోని గుండ్రాంపల్లి బిజెపి ఆధ్వర్యం లో పల్లెకు పోదాం వార్డుకు పోదాం(గావ్ చలో, బస్తీ చలో అభియాన్) కార్యక్రమాన్ని పార్టీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఓబిసి మోర్చా బిజెపి జాతీయ కార్యవర్గ సభ్యులు కడగంచి రమేష్ కు ఘన స్వాగతం పలికారు.అనంతరం కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం చేపట్టిన సంక్షేమ పథకాలను గురించి వివరిస్తూ ప్రతి వార్డులో ఇంటింటికి వెళ్ళి ప్రచార కర పత్రాలను పార్టీ నాయకులతో కలిసి అందజేశారు.ఈ కార్యక్రమంలో బూత్ అధ్యక్షులు రాచకొండ నరేష్, పాపని వనజ, మైల పరమేష్, నీల నరసింహ, గరిషే నరేష్, కళ్లెం రమేష్, అన్నెబోయిన సైదులు, శివ, బండ నవీన్, చందు మల్ల నవీన్, మహేష్, సురేష్, పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# కేతిరెడ్డి ఫౌండేషన్ ఆపన్న హస్తం

**మునగాల, విశాలభారతి:** మండల కేంద్రంలోని ఆదర్శ పాఠశాల విద్యార్థినీ విద్యార్థుల యొక్క సౌకర్యార్థం మునగాల మండలం గణపవరం గ్రామానికి చెందిన కేతిరెడ్డి వెంకటేశ్వర రెడ్డి కేతిరెడ్డి ఫౌండేషన్ ద్వారా సుమారుగా రెండు లక్షల రూపాయల 2 లక్షల విలువ చేసే డ్యూయల్ డెస్క్ బెంచీలను పాఠశాల ప్రిన్సిపల్ సాయి ఈశ్వరి ఆధ్వర్యంలో పాఠశాలకు బహుకరించారు. వారి గొప్ప మనసుకు పాఠశాలలో చదువుతున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు బెంచీలు బహుకరించిన కేతిరెడ్డి ఫౌండేషన్ వారికి ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు కృతజ్ఞతలు తెలియజేసినారు.



# ప్రజా మన్ననలు పొందాలి

**జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్**

**సూర్యాపేట, విశాలభారతి:** ఉద్యోగస్తులకు బదిలీలు సహజమని మనం పనిచేసిన చోట సేవ చేసి ప్రజల మన్ననలు పొందాలని జిల్లా వ్యవసాయ శాఖ అధికారి రామారావు నాయక్ అన్నారు.జిల్లా ఉద్యాన శాఖ అధికారిగా విశిష్ట సేవలు అందించి సంగారెడ్డి జిల్లాకు బదిలీ పై వెళ్తున్న బెల్లంకొండ శ్రీధర్ గౌడ్ ఆత్మీయ వీడుకొలు సమావేశం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఉద్యోగంలో బదిలీలు సహజమని ప్రతి ఒక ఉద్యోగి నిబద్ధతతో పని చేస్తూ తమ విధులను సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. జిల్లాలో ఉద్యాన శాఖ ద్వారా శాఖ అభివృద్ధి కి రైతుల శ్రేయస్సు కోసం శ్రీధర్ విశేషంగా కృషి చేశారాన్నారు. ఈ సందర్భంగా జిల్లా ఉద్యాన అధికారి శ్రీధర్ గౌడ్ ను ఉద్యాన శాఖ సిబ్బంది పతంజలి ఆయిల్ ఫామ్ కంపెనీ సిబ్బంది, డ్రిప్ కంపెనీ సిబ్బందితో పాటు వివిధ శాఖల అధికారులు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పట్టుపరిశ్రమ జిల్లా అధికారి ఎస్ వీరకుమార్, ఉద్యాన అధికారులు కన్నా జగన్, స్రవంతి, అనిత, టి ఎన్ జి ఓ జిల్లా కార్యదర్శి దున్న శ్యామ్, కె వి కె రైతు మిత్ర వ్యవస్థాపకులు ఉపేందర్ రెడ్డి, ఆయిల్ ఫామ్ కంపెనీ మేనేజర్ జె హరీష్, సూపరిండెంట్ నరహరి, ఏవో మురళి, నరేష్, నరేందర్,ఝాన్సీ, సిబ్బంది రంగు ముత్యం రాజు, భద్రాచలం, సుధాకర్ రెడ్డి, వెంకట్ సుధాకర్, సాయి, మల్లేష్ అనిల్ సైదులు నరసింహ గణేష్ తో పాటు పలువురు కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# భద్రాద్రిలో మద్యం దందా



**భద్రాచలం, విశాలభారతి:** ఏజెన్సీ ప్రాంతంలోమద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి మద్యాన్ని బెల్ట్ షాపులకు తరలిస్తున్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించకుండా ఇష్టానుసారంగా మద్యం అమ్మకాలు జరుగుతుంటే ఎక్సైజ్ శాఖ చర్యలు చేపట్టకపోవడం సోషనీయం కాంగ్రెస్ ప్రభుత్వం మద్యం పాలసీని ఏ అక్రమాలు లేకుండా బెల్ట్ షాపులను నిర్వహించకుండా ప్రభుత్వ నిబంధనలకు లోబడి అమ్ముకోమని లైసెన్స్ ఇస్తే భద్రాచలం ఏజెన్సీ ప్రాంతంలో ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి మద్యం వ్యాపారస్తులు సిండికేట్ గా ఏర్పడి మద్యాన్ని బెల్ట్ షాపులకు అక్రమంగా తరలిస్తున్నారు. ఒకపక్క నూతనంగా ఏర్పడిన కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అక్రమాలకు పాల్పడవద్దని పాల్పడిన వారిని ఉపేక్షించొద్దని కఠినమైన చర్యలు తీసుకోవాలని ఉత్తర్వులు జారీ చేసిన కూడా అధికారులు ముఖ్యమంత్రి ప్రకటనను బేఖాతరు చేసి మద్యం వ్యాపారులకు కొమ్ము కాస్తున్నారని ప్రజలు గుసగుసలాడుతున్నారు. ఎక్సైజ్ అధికారులకు మద్యం అక్రమాల సిండికేట్ వ్యవహారం తెలిసిన పట్టనట్లు ఉన్నారంటే ముడుపులు ముట్టి ఉంటాయని ప్రజలు బహిర్గతంగానే చర్చించుకోవడం గమనాహర్గం. ముల్లె కట్టుకోవడం కోసం నీమద్యం ప్రియుల ప్రాణాలను హరిస్తున్నారని కుటుంబాలను నాశనం చేస్తున్నారని ప్రజా సంఘాలు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. మద్యాన్ని అధిక మొత్తంలో బెల్టు షాపులకు తరలించి. యువతను పెడదారి పట్టిస్తున్నారు. అనేక కుటుంబాలు వీధిన పడటానికి బెల్టు షాపులే కారణం అని ప్రజానీకం వాపోతున్నారు. మద్యం ఏరులై పారించి ప్రజల సొమ్మును కాజేస్తూ పేద బీద మధ్యతరగతి కుటుంబాల డబ్బును జలకల్లా పీకుతున్న మద్యం సిండికేట్ వ్యవహారాన్ని తక్షణమే అరికట్టాలని మద్యం దోపిడిని నిషేధించి మద్యం ప్రియుల ప్రాణాలను కాపాడాలని సిండికేట్ మద్యం చీకటి వ్యాపారాన్ని అడ్డుకోవాలని ఎక్సైజ్ అధికారులను ప్రభుత్వాన్ని అనేక సంఘాలు డిమాండ్ చేశారు.



# వాసవి క్లబ్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం

**కోదాడ, విశాలభారతి:** కోదాడ వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనారోగ్యంతో బాధపడుతున్న పేద ఆర్యవైశ్య కుటుంబానికి చెందిన ఆకుల వెంకన్న కుమారుడు ఆపరేషన్ నిమిత్తం 30,617 రూపాయలను క్లబ్ అధ్యక్షులు వంగవీటి నాగరాజు ఆధ్వర్యంలో శుక్రవారం పట్టణంలోని వారి నివాసంలో అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా క్లబ్ అధ్యక్షులు నాగరాజు మాట్లాడుతూ ఆపదలో ఉన్న నిరుపేద కుటుంబాలను ఆదుకునేందుకు వాసవి క్లబ్ ఆధ్వర్యంలో అనేక స్వచ్ఛంద సేవా కార్యక్రమాలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సెక్రెటరీ చిత్తలూరి భాస్కర్ రావు,కోశాధికారి వెంపటి ప్రసాద్, చల్లా లక్ష్మీ నరసయ్య, చల్లా విజయ్ శేఖర్, జగినీ ప్రసాద్, లోకేశ్వరరావు, సతీష్ బాబు, బండారు శ్రీనివాసరావు, గుడుగుంట్ల సాయి తదితరులు పాల్గొన్నారు.



# సీఐటీయూలో చేరిన అంగని వాడి టీచర్స్

**సూర్యాపేట, విశాలభారతి:** గత పది సంవత్సరాలుగా టీఆర్ఎస్కెవి సంఘానికి రాజీనామా చేసి మాతృ సంస్థ సీఐటీయూలో బొడ్రాయి బజార్ సెక్టార్ అంగడి వాడి టీచర్స్ అండ్ హెల్పర్స్ ఈ రోజు సీఐటీయూలో చేరారు.ఈ సంధర్భంగా సీఐటీయూ జిల్లా కార్యదర్శి నెమ్మాది వెంకటేశ్వర్లు, జిల్లా శ్రామిక మహిళా కన్వీనర్ చెరుకు యాకలక్ష్మీ మాట్లాడుతూ అధికార పార్టీ అనుబంధ సంఘము టీఆర్ఎస్ కెవి లో అధికారుల ద్వారా వత్తిడి చేయించి బలవంతంగా చేర్పించి పోరాడకుండా, హక్కులు సాధించకుండా చేశారన్నారు.పది సంవత్సరాల కాలంలో సాధించింది ఏమీ లేక పోరాడే సంఘము మాతృ సంస్థ సీఐటీయూ లో వందలాది మంది అన్నీ యూనియన్ల నుండి చేరుతున్నారని వారు తెలిపారు. సూర్యాపేట మార్కెట్ దడవాయి నుతన సంఘానికి కాంగ్రెస్ నాయకుడు గౌరవ అధ్యక్షుడు గా టి ఆర్ ఎస్ అనుభంద యూనియన్ నాయకుడు కార్యదర్శిగా ఎన్నిక చేయటం చూస్తే కార్మిక సంఘాలను నిర్మాణాత్మక నడపడం తెల్వని పరిస్థితి ఉందన్నారు. అందుకే పది సంవత్సరాల పాటు మాయ మాటలు చెప్పి గత అధికార పార్టీ వారు అధికారుల ద్వారా వత్తిడి చేయించి బలవంతంగా అనుబంధ యూనియన్ లో చేర్పించి కున్నరని ఇప్పుడూ అధికారం లేకంటే పోగానే దిక్కు లేని పరిస్థితుల్లో ఏమీ తోయక తప్పుడు పద్దతులు అవలంబిస్తున్నరని వారు తెలిపారు.ఫిబ్రవరి 16న దేశ వ్యాప్తంగా జరుగు పారిశ్రామిక గ్రామీణ బంద్ లో జిల్లాలోని అంగని వాడి టీచర్స్ అండ్ హల్పర్స్ అందరు పాల్గోని జయప్రదం చేయాలని కోరారు.



# ఉచిత పశువైద్య శిభిరం

**మఠంపల్లి, విశాలభారతి:** చౌటపల్లి గ్రామము లో మై హోం సిమెంట్స్ ప్రైవేట్ లిమిటెడ్ సూర్యాపేట జిల్లా పశు వైద్య, పశుసంవర్ధక శాఖసంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత పశువైద్య శిబిరాన్ని సంస్థ ప్రెసిడెంట్, యూనిట్ హెడ్ ఎన్.శ్రీనివాసరావు శుక్రవారం ప్రారంబించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ మై హోం సిమెంట్స్ ఆధ్వర్యంలో సి.ఎస్.ఆర్ కార్యక్రమాల క్రింద ప్రతీ ఏటా పశువులకు రోగాలు రాకుండా ముందు జాగ్రత్త చర్యగా ఉచితంగా టీకాలను పంపిణీ చేస్తున్నదని తెలిపారు. అందుకే గ్రామాల్లో పశువైద్య శిబిరాలు నిర్వహించి టీకాలు వేస్తున్నట్లు పేర్కొన్నారు.వీటిని గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.ఈ సంవత్సరము ఇప్పటి వరకు మేళ్ల చెరువు మండలం లో 3 మఠంపల్లి మండలం లో ఒక ఉచిత పశు వైద్య శిబిరాలు నిర్వహించడం జరిగింది అని అన్నారు.ఈ క్యాంపు నందు సూర్యాపేట జిల్లా పశు వైద్య అధికారి శ్రీనివాసరావు, ఎంపీపీ మూడవత్ పార్వతి కొండ నాయక్ పాల్గొని రైతులకు ఉచితంగా మందులు అందజేశారు. ఈ క్యాంపు నందు సుమారు 150 గేదెలకి చికిత్స చేసి సుమారు 3000 మేకలు, గొర్రెలకు, 340 కోళ్లకు, పెంపుడు కుక్కలకు ఉచితంగా మందులు, వ్యాక్సిన్ అందజేసినట్లు చౌటపల్లి పశు వైద్య అధికారి సుష్మిత తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వెటర్నరీ అడిషనల్ డైరెక్టర్స్ రూప్ కుమార్, అనిల్ కుమార్ లో, చౌటపల్లి వెటర్నరీ డాక్టర్ సుష్మిత,ప్రభుత్వ వెటర్నరీ డాక్టర్స్ ఉషారాణి, శంకర్ సిబ్బంది, గ్రామ కార్యదర్శి కవిత, స్థానిక ప్రజా ప్రతినిధులు ఎంపీటీసీ సైదారాణి తదితరులు పాల్గొన్నారు.



# రోడ్లపై అప్రమత్తంగా ఉండాలి

- **అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు**
- **ఆటో డ్రైవర్ల అవగాహన సదస్సులో జిల్లా ఎస్పీ రాహుల్**

**సూర్యాపేట, విశాలభారతి:** అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే ఎక్కువ రోడ్డు ప్రమాదాలు జరుగుతున్నాయని, రోడ్లపై వాహనదారులు అప్రమత్తంగా ఉండాలని, కన్నవారికి దుఃఖం పెట్టొద్దని జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ అన్నారు. శుక్రవారం సూర్యాపేట జిల్లా కేంద్రంలోని పబ్లిక్ క్లబ్ హాల్ నందు ఆటో డ్రైవర్లకు డీఎస్పీ నాగభూషణం, సిఐ రాజశేఖర్, ట్రాఫిక్ ఎస్ ఐ నవీన్ ఆధ్వర్యంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా తో కలిసి జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే ఐపిఎస్ పాల్గొనిమాట్లాడారు.ఆటో డ్రైవర్లకు ట్రాఫిక్ నియమ, నిబంధనలు, మోటార్ ట్రాన్స్పోర్ట్ చట్టాలపై జిల్లా ఎస్పీ అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఆటో అనేది ప్రతి సామాన్యుడి రథం, ఆటో డ్రైవర్లు వారి వృత్తిని గౌరవించాలి, ప్రయాణికుల పట్ల మర్యాదగా ప్రవర్తించాలి, ప్రతి ఒక్కరినీ సురక్షితంగా గమ్యానికి చేర్చాలి అని అన్నారు. ఆటోలకు చట్టపరమైన అన్ని అనుమతులు కలిగి ఉండాలి, డ్రైవర్ లైసెన్స్, ఇన్స్యూరెన్స్ కలిగి ఉండాలి అన్నారు. రోడ్డు భద్రత సమిష్టి బాధ్యత, ప్రమాదాల కు విలువైన జీవితాన్ని బలి చేయవద్దని సూచించారు.అతివేగంతో అనర్థాలు వస్తాయని , మధ్యం మత్తులో డ్రైవింగ్ చేసి ప్రమాదానికి కారకులైతే పది సంవత్సరాలు జైలు శిక్ష పడే అవకాశం ఉన్నదని తెలిపారు, ట్రాఫిక్ రూల్స్ పాటిస్తూ సురక్షితంగా ఇంటికి చేరాలని , ప్రమాదాలకు కారకులుగా మారొద్దని ఆర్థికంగా జీవితాలను నష్టపోవద్దని తెలిపారు.అలసత్వం నిర్లక్ష్యంతో ప్రమాదాలకు బాధ్యులు కావద్దని,మీ కుటుంబంతో పాటు ఇతరుల కుటుంబాలను రోడ్డున పడేయవద్దు కోరినారు. జీవితం విలువైనది రోడ్డు భద్రత ముఖ్యమైనది అన్నారు.రోడ్లపై ఇతరులకు ఇబ్బంది కలిగించవొద్దని , ఎక్కడపడితే అక్కడ వాహనాలు నిలపొద్దని , బాధ్యతగా నడుచుకోవాలని అన్నారు. ప్రమాద సమయంలో ఆటోవాలాలు క్షతగాత్రులకు సహాయ సహకారాలు అందించిన సంఘటనలు చాలా ఉన్నాయని వారిని అభినందించారు. ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా , డీఎస్పీ నాగభూషణం మాట్లాడుతూ జీవితంలో రోడ్డు భద్రత అనేని చాలా ప్రధానమైనది, ఎక్కువగా ప్రమాదాలు అజాగ్రత్త, నిర్లక్ష్యం వల్లే సంభవిస్తున్నాయని , వాహనాలు నడిపేటప్పుడు అత్యంత జాగ్రత్తగా, సురక్షితంగా వాహనాలను నడపాలన్నారు. కార్యక్రమంలో ఆటో డ్రైవర్స్, ట్రైనీ ఐపిఎస్ అధికారి రాజేష్ మీనా, డీఎస్పీ నాగభూషణం, ఇన్స్పెక్టర్ రాజశేఖర్, ఎస్ ఐ నవీన్ పోలీసు సిబ్బంది ఉన్నారు.



# అంధకారంలో బంచరాయితండ

- **గ్రామపంచాయతీ తాళం**
- **సమస్యలు పట్టించుకోని గ్రామ కార్యదర్శి రమాదేవి**
- **గ్రామపంచాయతీ కార్యదర్శి పై చర్యలు తీసుకోవాలి**

**కురవి, విశాలభారతి:** బంచరాయితండ గ్రామపంచాయతీలో గత కొన్ని రోజుల నుండి వీధి దీపాలు లేక అంధకారంలో ఉన్న బంచరాయితండ గ్రామస్తులు అని ఆవేదన వ్యక్తం చేశారు.గ్రామపంచాయతీ కార్యదర్శి ఇష్టారాజ్యంగా గ్రామపంచాయతీ తాళం ఇవ్వడంతో వాళ్ల ఇష్ట రాజ్యంగా ఎప్పుడు పడితే అప్పుడు గ్రామపంచాయతీ తాళం తల తల. సమయపాలన పట్టించకుండా గ్రామపంచాయతీ తాళం ఎందుకు తిస్తారు అని గ్రామస్తులు ఆవేదన. గ్రామ కార్యదర్శి పై చర్యలు తీసుకొని గ్రామ కార్యదర్శి రమాదేవి నా సస్పెంచాలని అన్నారు. బంచరాయితండా లో వీధి దీపాలు లేవని గ్రామ కార్యదర్శి రమాదేవికి ఎన్నిసార్లు మొరపెట్టుకున్న పట్టించుకోవడం సరికాదని అన్నారు. తక్షణమే వీధిదీపాలు నిర్వహించి గ్రామ అభివృద్ధి పై పాటుపడాలని అన్నారు లేని ఎడల భారీ ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.



# మెడికల్ ఆఫీసర్ ని విధుల నుండి తొలగించాలి

- **ఆందోళన కారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలి**
- **బీఎస్పీ జిల్లా కార్యదర్శి ఐనాల పరశురాములు**

**మరిపెడ, విశాలభారతి:** విధుల పట్ల నిర్లక్ష్యం వహించి శాఖ పరమైన చర్యలకు గురై ఆరోపణలు ఎదుర్కొంటున్న డాక్టర్ గుగులోత్ రవిని తక్షణమే విధుల నుండి తప్పించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలని డిమాండ్ చేస్తూ ఆందోళన నిర్వహించిన ఆందోళన కారులపై పెట్టిన అక్రమ కేసులను ఎత్తివేయాలని బహుజన్ సమాజ్ పార్టీ జిల్లా కార్యదర్శి డోర్నకల్ అసెంబ్లీ ఇంచార్జ్ ఐనాల పరుశురాములు డిమాండ్ చేశారు. శుక్రవారం మహబూబాబాద్ జిల్లా డోర్నకల్ నియోజకవర్గం లోని మరిపెడ మండలంలోని బిఎస్పి పార్టీ కార్యాలయంలో అఖిలపక్ష పార్టీలు, ప్రజా, కులసంఘాల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆదిమూల రవి, సి.పి.ఎం పార్టీ నాయకులు కందాల రమేష్ లు మాట్లాడుతూ... డాక్టర్ గుగులోత్ రవి గతంలో స్థానిక ప్రభుత్వ వైద్యశాలలో మెడికల్ ఆఫీసర్ గా విధులు నిర్వహిస్తూ వడ్డూరు భాగ్యలక్ష్మి పురిటినొప్పులతో కాన్పు కోసం వచ్చిన సందర్భంగా తను ఆపరేషన్ చేసి గంటల కొద్ది ఫోన్ మాట్లాడుతూ.. బాధితురాలికి తీవ్ర రక్తస్రావం అయిన పట్టించుకోకుండా మృతికి కారణమయ్యాడని, ఎందరో నవజాత శిష్యులు కూడా తన నిర్లక్ష్యం కారణంగా సరైన వైద్యం అందక ఎందరో చనిపోయారని అన్నారు. ప్రజలు ప్రభుత్వ ఆసుపత్రికి రావాలంటేనే భయాందోళనకు గురవుతున్నారని తెలిపారు. బాధితురాలికి న్యాయం చేయాలని శాంతి యుతంగా ఆందోళన చేస్తున్న మాపై అప్పటి టి.ఆర్.ఎస్ ప్రభుత్వ పాలకులు, అప్పటి జిల్లా గ్రంధాల చైర్మన్ గుడిపూడి నవీన్ రావు ప్రోత్బలంతో టీ.ఆర్.ఎస్ నాయకులను, కార్యకర్తలను వదిలేసి మిగతా 21 మందిపై పోలీసులు అక్రమ కేసులు పెట్టారని అట్టి కేసులను ఎత్తివేయకుండా, తీవ్ర వ్యతిరేకతలు ఎదుర్కొంటున్న సదరు వైద్యాధికారిని తిరిగి అదే స్థానంలో నియమించడం పై అంతర్యం ఏమిటో స్థానిక ఎమ్మెల్యే సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యుసిసిఆర్ ఐ ఎంఎల్ పార్టీ జిల్లా కార్యదర్శి ఆదిమూలపు రవి సిపిఎం మండల కమిటీ సభ్యులు కందాల రమేష్, బీఎస్పీ మండల ప్రధాన కార్యదర్శి హలవత్ రంజిత్ నాయక్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు జనక స్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి గుండ గాని మధుసూదన్, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మృతుడి కుటుంబానికి కాంగ్రెస్ నేతల పరామర్శ



**పాలకుర్తి, విశాలభారతి:** మండలంలోని బీక్యానాయక్ పెద్ద తండాకు చెందిన గుగులోతు బాలు నాయక్ మృతి చెందగా శుక్రవారం బాధిత కుటుంబాన్ని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గిరగాని కుమార స్వామి పరామర్శించారు. అనంతరం ఆయన భౌతిక కాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుమారస్వామి మాట్లాడుతూ.. బాలు నాయక్ మృతి కాంగ్రెస్ పార్టీకి తీరని లోటు అని అన్నారు. పార్టీ కోసం నిరంతరం శ్రమించిన వ్యక్తి బాలు నాయక్ అని అన్నారు. ఆయన కుటుంబాన్ని అన్ని విధాల ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. బాధిత కుటుంబాన్ని పరామర్శించిన వారిలో కాంగ్రెస్ పార్టీ మల్లంపల్లి అధ్యక్షుడు చింతం వెంకన్న, పెద్ద తండా కాంగ్రెస్ అధ్యక్షుడు గుగులోతు సోమ్లా నాయక్, సోషల్ మీడియా కోఆర్డినేటర్ తాళ్లపల్లి మధు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు తాళ్లపల్లి ఆగయ్య, అక్కిరెడ్డి శ్రీనివాస్, సంపతి మల్లన్న, దేవరాయ వెంకన్న, పుర్మ సంజీవ, తాళ్లపల్లి ఎల్లయ్య, తాళ్లపల్లి సంపత్, గుగులోతు వెంకన్న, గుగులోతు రామ్ దాన్ నాయక్ తదితరులు ఉన్నారు.



# మహిళలకు చీరల పంపిణీ

**దేవరుప్పుల, విశాలభారతి:** మండలం హనుమాండ్ల ఝాన్సి రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి,పాలకుర్తి నియోజక వర్గ ఇంచార్జీ హనుమాండ్ల ఝాన్సిరెడ్డి ఆదేశాలమేరకు మేడారం శ్రీ సమ్మక్కసారలమ్మ పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గ ఆడపడుచులకు చీరలను అందజేస్తున్నారు. అందులో భాగంగానే నేడు దేవరుప్పుల మండల వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పెద్ది కృష్ణమూర్తి గౌడ్ మహిళలకు చీరల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మేడారం సమ్మకసారలమ్మ పండుగ సందర్భంగా పాలకుర్తి నియోజక వర్గ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మహిళామణులందరికి చీరల కానుకలను ఇస్తున్నారని.. దేవరుప్పుల మండలంలోని 32 గ్రామాలకు చీరలను అందజేయడం జరుగుతుందనిప్రతీ గ్రామానికి,తండాకి కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన మహిళలందరికీ కూడా ఇవ్వాలని ఝాన్సి రాజేందర్ రెడ్డి చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని అందుకు తొర్రురు పట్టణం నుండి ఇంచార్జీలను కూడా నియమించిందనినియోజక వర్గ ప్రజలు సుఖసంతోషాలతో ఉండాలని మన ఎమ్మెల్యే ఈ నిర్ణయం తీసుకున్నారని అంతే కాకుండా ఇంకా ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలను ట్రస్ట్ ద్వారా అందిస్తారని తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఉప్పుల ఉప్పలయ్య,మండల యూత్ అధ్యక్షుడు ఉప్పుల అనిల్ కుమార్,నాయకులు చిలుకూరిచంద్ర మౌళి,పులిగిళ్ళ వెంకన్న, తోటకూరి రమేశ్, ఆకుల సోమనర్సయ్య, రవి, వెంకన్న,శేఖర్,అబ్బయ్య,ప్రకాష్,శ్రీకాంత్,శ్రీను,సందీప్,తదితరులు పాల్గొన్నారు.

# బంద్ ను జయప్రదం చేయండి

**ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు పర్వత కోటేష్ పిలుపు**



**మహబూబాబాద్, విశాలభారతి:** కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలను, వైఫల్యాలను వ్యతిరేకిస్తూ ఈనెల 16న దేశవ్యాప్తంగా కార్మికులు, రైతులు ఐక్యంగా కార్మికుల పారిశ్రామిక సమ్మె , గ్రామీణ భారత్ బంద్ ను నిర్వహిస్తున్నట్లు దీనిలో పెద్ద ఎత్తున రైతులు, కార్మికులు పాల్గొనాలని. భారత కార్మిక సంఘాల సమాఖ్య ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు కామ్రేడ్ పర్వత కోటేష్ పిలుపునిచ్చారు. మహబూబాబాద్ పట్టణంలోని రాజ్ దాల్, శ్రీరామ బాలాజీ రైస్ మిల్లులలో సమ్మె నోటీసు ఈస్తు హమాలీల తో ప్రచారం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా కామ్రేడ్ కోటేష్ పాల్గొని మాట్లాడుతూ.. మోడీ ప్రభుత్వం పదేళ్ల కాలంలో ప్రభుత్వ రంగ సంస్థల ఆస్తులను ధ్వంసం చేస్తూ కార్పొరేట్లకు అమ్మేస్తున్నదని, ప్రైవేటీకరణ విధానాలను మరింతగా పెంపొందించిందని ఆయన అన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలలో లక్షలాది ఉద్యోగాలు ఖాళీ ఉన్న భర్తీ చేయకుండా నిరుద్యోగాన్ని పెంచి పోషించిందని దానితో ఉద్యోగ, ఉపాది అవకాశాలు లేక నిరుద్యోగులు అనేక ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కార్మిక చట్టాలను నాలుగు లేబర్ కోడ్ లుగా మార్చి కంపెనీల యాజమాన్యాలకు వత్తాసు పలుకుతుందన్నారు. 8 గంటల పనిని రద్దు చేసి 12 గంటల పని విధానాన్ని అమలు చేస్తూ కార్పొరేట్లకు కార్మిక శ్రమను దోచి పెడుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో హమాలీ ఫెడరేషన్ నాయకులు సురేష్ , లింగన్న, రాజు ,శంకర్ రాంబాబు, రామ్మూర్తి ఉప్పలయ్య తదితరులు పాల్గొన్నారు.



# జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా శశికుమార్

**మందమర్రి, విశాల భారతి:** మంచిర్యాల జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా కోఆర్డినేటర్ గా చెన్నూరు శాసనసభ్యులు గడ్డం వివేక్ వెంకట స్వామి, విశాఖ జేఎండి గడ్డం వంశీ కృష్ణ చేతుల మీదుగా నియమాక పత్రాన్ని రామటెంకి శశికుమార్ కు అందజేశారు. ఈ సందర్భంగా శశికుమార్ మాట్లాడుతూఈ బాధ్యతల అప్పగించిన రాష్ట్ర అధ్యక్షుడు శివసేన రెడ్డి, రాష్ట్ర యువజన కాంగ్రెస్ ఇంచార్జ్ సురభి, సోషల్ మీడియా స్టేట్ కన్వీనర్ నార్ల నిహార్, జిల్లా అధ్యక్షుడు తాళ్లపల్లి సంపత్ రెడ్డి, బెల్లంపల్లి యువజన కాంగ్రెస్ నియోజకవర్గం అధ్యక్షుడు ముడిమడుగు మహేందర్ లకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తూ రానున్న పార్లమెంట్ ఎన్నికల్లో పెద్దపల్లి పార్లమెంట్ సెగ్మెంట్ గెలుపు దిశగా పనిచేస్తానని, వారు నాపై పెట్టుకున్న నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు.

# ఆయుర్వేద వైద్యంలో మెరిసిన విద్యార్థిని

- యూనివర్శిటీ స్థాయిలో స్టేట్ టాపర్
- పలువురి ప్రశంసలు పొందినడాక్టర్ సౌమ్య శ్రీ.



**జనగామ, విశాల భారతి :** డా.వై.యస్.ఆర్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం పరిధిలో ఆయుర్వేద మెడిసిన్ (బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసిన్ అండ్ సర్జరీ ) పరీక్ష ఫలితాల్లో వరంగల్ కాకతీయ యూనివర్సిటీ ప్రాంతానికి చెందిన విద్యార్థిని పాశికంటి సౌమ్యశ్రీ యూనివర్సిటీ టాపర్ గా నిలిచారు.ఆమె తల్లిదండ్రులు పాశికంటి రమాదేవి, శ్రీనివాస్ ల ప్రోత్సాహంతోనే పతకాలు బహుమతులు పొందటం జరిగిందని సౌమ్యశ్రీ శుక్రవారం ఓ ప్రకటన తెలిపారు. వివరాల్లోకి వెళ్తే..వరంగల్, హన్మకొండ అనంతలక్ష్మి ప్రభుత్వ ఆయుర్వేద విద్యా కళాశాలలో 20152016 సంవత్సరంలో (బ్యాచిలర్ ఆఫ్ ఆయుర్వేద మెడిసన్ అండ్ సర్జరీ) విద్యలో చేరింది. ఫిబ్రవరి 6వ తేదిన డాక్టర్ వైఎస్సార్ ఆరోగ్య విజ్ఞాన విశ్వ విద్యాలయం 26వ స్నాతకోత్సవం అట్టహాసంగా నిర్వహించడం జరిగింది. విజయవాడలోని వెన్యూ కల్యాణ మండపంలో ప్రతిభ చూపి రెండు తెలుగు రాష్ట్రాల నుండి స్టేట్ టాపర్ గా నిలిచినందుకు విద్యార్థిని డాక్టర్.పాశికంటి సౌమ్యశ్రీకి బిఏఎంఎస్ ఆయుర్వేదిక్ మెడిసిన్ లో ఒక బంగారు పతకం ,రెండు వెండి పతకాలు బహుమతులు రావటం జరిగింది.ఈ స్వర్ణ పతకాలను యూనివర్సిటీ ఛాన్స్ లర్, రాష్ట్ర గవర్నర్ ఎస్.అబ్దుల్ నజీర్ అందజేశారు. తన తల్లిదండ్రుల,కుటుంబ సభ్యుల ప్రోత్సాహంతోనే తాను యూనివర్సిటీ స్థాయిలో టాప్ ర్యాంక్, బహుమతులు, పతకాలు సాధించగలిగానని సౌమ్యశ్రీ తెలిపారు.డాక్టర్ పాశికంటి సౌమ్యశ్రీ విద్యనభ్యసిస్తున్న సమయంలో ప్రసూతి స్త్రీ రోగ చికిత్స,శల్య చికిత్సలో రెండు బంగారు పతకాలు సాధించినట్లు తెలిపారు. ప్రసూతి స్త్రీ రోగ చికిత్సలో పీజీ చేసి మహిళలకు మంచి వైద్య సేవలను అందించాలని తమ కోరిక ఉన్నట్లు తెలిపారు.రానున్న రోజుల్లో నాణ్యమైన వైద్య సేవలు అందించేందుకు తనవంతు కృషి చేస్తానన్నారు.



# రూరల్ సీఐగా ఎల్ మంగీలాల్

**మహబూబాబాద్, విశాలభారతి:** గతంలో వివిధ పోలీస్ స్టేషన్ లలో, మరియు నర్సింహులపేట ఎస్సైగా పనిచేసి సీఐగా పదోన్నతి పొంది. రామగుండం కమిషనరేట్ డీఎస్బి సిఐగా పని చేశారు.

# బీజేపీ చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జిగా వెంకటరమణ



**మందమర్రి టౌన్, విశాల భారతి:** గోదావరిఖనికి చెందిన భారతీయ జనతా పార్టీ సీనియర్ నాయకులు క్యాతం వెంకటరమణను పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని చెన్నూరు నియోజకవర్గ ఇన్చార్జిగా బిజెపి రాష్ట్ర పార్టీ అధ్యక్షులు కిషన్ రెడ్డి నియమించారు. చెన్నూరు నియోజకవర్గంలోని వేలాల చెన్నూరులతో పాటు మంచిర్యాల, ముల్కల్ల లక్షెట్ పేట్ లలో నిర్వహించిన గోదావరి హారతి, హిందు డిజిటల్ లాంటి కార్యక్రమాల ద్వారా పెద్దపల్లి పార్లమెంటు పరిధిలో పార్టీ అభివృద్ధికి కృషి చేసిన అనుభవాన్ని దృష్టిలో పెట్టుకొని మోడీ నాయకత్వాన్ని బలపరుస్తూ కేంద్ర ప్రభుత్వం తీసుకున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకువెళ్లేందుకు అనుగుణంగా పెద్దపల్లి పార్లమెంటు బిజెపి అభ్యర్థిగా మెండుగా అవకాశాలు ఉన్న నేపథ్యంలో పెద్దపల్లి పార్లమెంటు పరిధిలోని చెన్నూరు నియోజకవర్గం ప్రబారీగా క్యాతం వెంకటరమణను నియమించినట్లు రాష్ట్ర నాయకత్వం పేర్కొంది. ఈ సందర్భంగా తనను నియమించిన రాష్ట్ర పార్టీ నాయకత్వానికి వెంకటరమణ కృతజ్ఞతలు తెలియజేశారు. గావ్ చలో అభియాన్ కార్యక్రమానికి వచ్చినటువంటి వెంకటరమణను మందమర్రి భాజపా పార్టీ నాయకులు షాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో భాజపా పట్టణ అధ్యక్షులు మార్త కుమార స్వామి, మల్లోజుల అభిలాష్, రమేష్, రామ్ కిష్టయ్య, సీనియర్ నాయకులు డివి దీక్షితులు, రామటెంకి దుర్గరాజ్, పోతునూరు రాజేందర్, ఏర్రోజు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.



# జెడ్పీటీసీ పట్నం అవినాన్రెడ్డి, సాన్వి దంపతులకు సన్మానం

- షాబాద్ వైస్ ఎంపీపీ జడల లక్ష్మి
- సర్దార్నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్

**షాబాద్, విశాల భారతి:** షాబాద్ జెడ్పీటీసీ పట్నం అవినాన్రె రెడ్డి, సాన్వి దంపతులను షాబాద్ వైస్ ఎంపీపీ జడల లక్ష్మి, సర్దార్ నగర్ మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ నక్క శ్రీనివాస్ గౌడ్, బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఘనంగా సన్మానించారు. శుక్రవారం జెడ్పీటీసీ అవినాన్రెడ్డి, సాన్వి వివాహ వార్షికోత్సవంలో సందర్భంగా షాబాద్ మండల కేంద్రంలోని వారి నివాసంలో ఆయా గ్రామాల బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు కలిసి పూల మాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. అనంతరం స్వీట్లు తినిపించి పెళ్లిరోజు శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల మాజీ సర్పంచ్లు పోనమోని కేతన రమేష్ యాదవ్, శుర్వ జయమ్మ సుదర్శన్, పోలేపల్లి పూజిత శ్రీనివాస్ గౌడ్.. వీఆర్ఎస్ పార్టీ నాయకులు రాందేవయాదవ్, సామ ప్రధాన్రెడ్డి, నక్క అవిలాస్ గౌడ్, జడల సాయిచరణ్ గౌడ్, తదితరులున్నారు..



# మైసమ్మ చెరువు పరిశీలన

- చెరువులు కబ్జాలకు గురికాకుండా పరిరక్షించాలని కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి బండి రమేష్

**కూకట్ పల్లి, విశాలభారతి:** నియోజకవర్గంలోని చేరువులు కబ్జాకు గురై అన్యాక్రాంతమవుతున్నాయని, బఫర్ జోన్, ఎఫ్ టి ఎల్ లలో నాలాలను కబ్జా చేసి స్థిర నివాసాలు ఏర్పరచుకోవడం వల్ల బుగర్భజలాలు ఆవిరౌతువతున్నాయని, వాటిని కాపాడవలసిన బాధ్యత సంబంధిత అధికారులపై ఉందని కూకట్ పల్లి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి బండి రమేష్ అన్నారు. బాలాజీనగర్ డివిజన్ పరిధిలోని మైసమ్మ చెరువును పరిశీలించడానికి మండల రెవెన్యూ అధికారి స్వామి, నీటిపారుదల శాఖ అధికారి లక్ష్మినారాయణ, జీ హెచ్ ఎం సి టౌన్ ప్లానింగ్ అసిస్టెంట్ సిటీ ప్లానర్ మల్లేశం తదితరులు సందర్శించారు. చెరువులో కబ్జాలు జరిగాయాని అధికారులు గుర్తించారు. దీనిపై సమగ్ర దర్యాప్తు చేసి బౌండరీలను ఏర్పాటు చేస్తామన్నారు. కబ్జాల్లో ఉన్న ఎలాంటి వారినైనా నిర్దాక్షిణ్యంగా కలిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం కాంగ్రెస్ నాయకుడు గొట్టిముక్కల వెంకటేశ్వర రావు, బి బ్లాక్ అధ్యక్షులు తూము వేణు పటేల్, డివిజన్ అధ్యక్షులు కృష్ణ రాజపుత్, మాజీ కార్పొరేటర్ సయ్యద్ బాబు, మాజీ కౌన్సిలర్ లక్ష్మయ్య, తూము సంతోష్, చున్ను పాషా, నయీమ్ మహ్మద్, మహిళా నాయకురాళ్లు పాల్గొన్నారు.



# ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి

- పీఆర్ టీయూ టీఎస్ మండల అధ్యక్షులు సుదర్శన్

**షాబాద్, విశాల భారతి:** ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ ఎంతో కృషి చేస్తోందని ఉపాధ్యాయ పీఆర్ టీయూ టీఎస్ మండల అధ్యక్షులు సుదర్శన్ పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల కేంద్రంలో పీఆర్టీయూ ఆవిర్భావాన్ని పురస్కరించుకుని సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పీఆర్టీయూ భవనంపై సంఘం పతాకాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఉపాధ్యాయులకు అన్ని రకాల సదుపాయల కల్పన కోసం పీఆర్ యూ టీఎస్ ఎల్లప్పుడూ కృషి చేస్తుందన్నారు. టీచర్ల సమస్యలు ప్రభుత్వం దృష్టికి తీసుకువెళ్లి వాటి పరిష్కారానికి చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు యాదయ్య, ప్రధాన కార్యదర్శి క్రిష్ణ, రాష్ట్ర బాధ్యులు ఎల్. నర్సింహులు, దేవిరెడ్డి అంజయ్య, జిల్లా బాధ్యులు ప్రభాకరరెడ్డి, రవీందర్ గౌర్, గోవింద్, మండల బాధ్యులు హనుమంతు, భాజపాషా, ఆంజి, సింహాద్రి నాయుడు, సరేష్ రాజేంద్రప్రసాద్, తదితరులున్నారు.



# ఏకో టూరిజం స్థల పరిశీలన

- త్వరలో పనులు ప్రారంభం
- డీఎఫ్ఓ రంజిత్ నాయక్

**ఆర్మూర్, విశాల భారతి:** శుక్రవారం ఏకో టూరిజం కోసం నందిపేట్ మండలంలోని ఉమ్మెడ గ్రామ శివారులో గల స్థలాన్ని ఫారెస్ట్ అధికారులు పరిశీలించారు. ఎకో టూరిజం అభివృద్ధిలో భాగంగా తెలంగాణ ప్రభుత్వం కేటాయించిన ఐదు ఎకరాల భూమిలో కావలసిన సదుపాయాలను కల్పిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా అటవీ శాఖ అధికారి రంజిత్ నాయక్ మాట్లాడుతూ బోటింగ్ రిసార్ట్స్, బర్డ్ వాచింగ్ పాయింట్ లను ఏర్పాటు చేయడం జరుగుతుంది అని అన్నారు. అదేవిధంగా ఏకో టూరిజం అభివృద్ధి చెందితే స్థానిక యువకులకు ఉపాధి అవకాశాలు లభిస్తాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా అటవీ అధికారి వికాస్ మీనా, అటవీ క్షేత్ర అధికారులు శ్రీనివాస్, లక్ష్మణ్, ఉప అటవీ క్షేత్ర అధికారి సుధాకర్ ఉమ్మెడ మాజీ సర్పంచ్ రాముడ పోశెట్టి , గాదేపల్లి మాజీ సర్పంచ్ నక్కల భూమేష్,వీడీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు



# మాజీ ఎంపీటీసీ కుటుంబాన్ని పరామర్శించిన జీవన్ రెడ్డి

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలోని ఐలాపూర్ గ్రామానికి చెందిన మాజీ ఎంపిటిసి ఎర్రటి సుజాత మోహన్ కుటుంబాన్ని మాజీ ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ నిజామాబాద్ అధ్యక్షులు జీవన్ రెడ్డి గురువారం పరామర్శించారు. మోహన్ మాతృమూర్తి ఇటీవల అనారోగ్యంతో మరణించడంతో విషయం తెలుసుకొని ఆయన వెళ్లారు. ఆయన వెంట బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు ఉన్నారు.



# రైతులకు అవగాహన కల్పన

**షాబాద్, విశాల భారతి:** నూనె గింజల సాగులో యాజమాన్య పద్ధతులపై రైతులకు అవగాహన కల్పిన కల్పిస్తున్నట్లు భారతీయ నూనె గింజల పరిశోధనా స్థానం ప్రిన్సిపాల్ సైంటిస్ట్ డా.జి.డి. సతీశ్ కుమార్, "సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ప్రాజెక్ట్ మేనుజర్ రత్నాకర్లు పేర్కొన్నారు. శుక్రవారం షాబాద్ మండల పరిధిలోని తిర్మలాపూర్ గ్రామంలో భారతీయ నూనె గింజల పరిశోధనా స్థానం రాజేంద్రనగర్, సేవా స్ఫూర్తి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కుసుమ పంట క్షేత్ర దినోత్సవం సందర్భంగా రైతులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. నూనె గింజల సాను ప్రోత్సాహంలో భాగంగా గత సంవత్సరం అక్టోబర్లో షాబాద్ మండల పరిధిలోని ముద్దంగూడ, తిర్మలాపూర్, రేగరిదొ స్పాక, బొబ్బిలిగామ గ్రామాల్లోని సుమారు 180 మంది రైతులకు అధిక దిగుబడి నిచ్చే ఐఎస్ఎఫ్ 746 రకం కుసుమ విత్తనాలు పంపిణీ చేసిన్నట్లు తెలిపారు. పంటక్షేత్ర దినోత్సవం ఆధ్వర్యంలో తెల్ల ముద్దుమ పంట క్షేత్రస్థాయి పరిశీలన చేశామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ మంగేష్ దుబే, కురేషి, సురేష్, జవహర్, సుగుణ మాల రైతు ఉత్పత్తి దారుల సంఘం గౌరవ అధ్యక్షులు లింగం, డైరెక్టర్లు గోపాల్రెడ్డి, మల్లారెడ్డి, ఆంజయ్య, యాదవరెడ్డి, రాజు, శంకరయ్య, కిరణ్, రథోడ్, అశోక్, మాజీ సర్పంచులు మాజీ ఉపసర్పంచ్లు, ఎంపీటీసీలు, సింజెంట కంపెనీ ప్రతినిధులు వివిధ గ్రామాల రైతులు తదితరులున్నారు.



# దేశవ్యాప్త కార్మికుల సమ్మెను విజయవంతం చేయాలి

**మంచిర్యాల, విశాల భారతి:** కేంద్ర బిజెపి కార్పొరేట్ మతతత్వ విధానాలకు ప్రతికడిద్దాం.. మోడీ ప్రభుత్వం వైఫల్యాలపై చార్ సీడ్ ప్రకటిద్దాం.. ఈనెల ఫిబ్రవరి 16న దేశవ్యాప్త కార్మికుల సమ్మె గ్రామీణ భారత్ బంద్ ను విజయవంతం చేయాలని జెఏసి ఆధ్వర్యంలో మంచిర్యాలలో సన్నహాక సదస్సు ఏర్పాటు చేసారు. ఈ కార్యక్రమంలో 15 కార్మిక సంఘాలు సంఘటిత అసంఘటిత కార్మిక వర్గానికి సమ్మెను విజయవంతం చేయాలని కోరారు. ఈ సమావేశంలో ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు శ్రీనివాస్, టి ఎన్ టి యు సి రాష్ట్ర ఉపాధ్యక్షుడు టీ మణి రామ్ సింగ్, సిఐటియు జిల్లా అధ్యక్షులు సంఖ్య రవి, ఏఐటియుసి నాయకులు మేకల దాసు, ఐఎన్టిసి నాయకులు, హెచ్ ఎం ఎస్ నాయకులు తదితర కార్మిక నాయకులు కార్యకర్తలు భారీ ఎత్తున పాల్గొని సనహక సదస్సును విజయవంతం చేశారు.



# గ్రామ దేవతలకు జలాభిషేకం

**ఆర్మూర్, విశాల భారతి:** నందిపేట్ మండలంలోని బాద్గుణ, తోండకుర్, షాపూర్ గ్రామాల ప్రజలు చిలుకల చిన్నమ్మ జాతరను పురస్కరించుకొని శుక్రవారం గోదావరి జలాలను తీసుకువచ్చి గ్రామ దేవతలకు జలాభిషేకం చేశారు. గ్రామాల ప్రజలంతా సుభిక్షంగా ఉండాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమాలలో గ్రామ వి డి సి సభ్యులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# ఉరి వేసుకుని ఏపీడిఏ ఉద్యోగి ఆత్మహత్య



**ఆర్మూర్, విశాల భారతి:** నిజామాబాద్ జిల్లా డి ఆర్ డి ఏ శాఖలో ఏపీడిఏ గా విధులు నిర్వహిస్తున్న సంజీవ రావు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శుక్రవారం మధ్యాహ్నం నిజామాబాద్ నగరంలోని మారుతి నగర్ లో తన సొంత ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఉదయం కలెక్టరేట్లోని డిఆర్డిఏ కార్యాలయంకి వెళ్లి విధులు నిర్వహించి మధ్యాహ్నం ఇంటికి వచ్చి ఆత్మహత్యకు పాల్పడడంతో కలకలం రేపింది. సంజీవరావు ఆత్మహత్య చేసుకోవడంతో తోటి ఉద్యోగులు జీర్ణించుకోలేకపోతున్నారు. ఇటీవల పదోన్నతి పొందిన తర్వాత డి ఆర్ డి ఏ కార్యాలయముకు చేరిన సంజీవరావుకు భార్య ఒక కుమారుడు ఉన్నట్లు తెలిసింది. నిజామా బాద్ రూరల్ పోలీసులు కేసు నమోదు చేసుకుని విచారణ చేపట్టారు.

# పీవీ నరసింహారావుకు భారతరత్న పట్ల హర్షం

- ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి.



**సైదాపూర్, విశాల భారతి:** భారత మాజీ ప్రధాని తెలుగు బిడ్డ పీవీ నరసింహారావుకు కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల హర్షం వ్యక్తం చేస్తున్నట్లు ఎంపీపీ సారబుడ్ల ప్రభాకర్ రెడ్డి అన్నారు. ఈ మేరకు ఆయన సైదాపూర్ మండల పరిషత్ కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ.. దక్షిణ భారత దేశం నుంచి తెలుగు రాష్ట్రం నుండి ఏకైక ప్రధానిగా కొనసాగి దేశాన్ని ఆర్థిక లోటు నుంచి ఎదుగుతున్న దేశంగా తయారు చేసిన ఘనత ఆయనకే దక్కిందని అన్నారు. సంస్కరణల పితామహునిగా పేరుపొంది భారతదేశాన్ని అగ్రరాజ్యాల సరసన నిలబెట్టిన ఘనత పివి నరసింహారావుదే అని కొనియాడారు. ఈ సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు సోమారపు రాజయ్య, మాజీ సర్పంచులు కాయిత రాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు రాజేశ్వర రెడ్డి, రేగుల అశోక్ తదితరులు పాల్గొన్నారు.

విశాలభారతి
తెలుగు దిన పత్రిక
www.vishalabharati.com
epaper:vishalabharati.com
GENERAL NEWS
జనరల్ న్యూస్
vishalabharathi Telugu Daily




# మాజీ ప్రధాని పివి నరసింహారావుకి భారతరత్న

- స్వంత గ్రామంలో సంబరాలు

**భీమదేవరపల్లి, విశాల భారతి:**హనుమకొండ జిల్లా భీమదేవరపల్లి మండలంలోని మాజీ ప్రధాని పివి నరసింహారావు స్వగ్రామం వంగరలో పివికి కేంద్ర ప్రభుత్వం భారతరత్న ప్రకటించడం పట్ల గ్రామస్తులు, పివి కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు. పివి ఇంటి ఆవరణలో టపాసులు కాల్చారు. పివి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి, పిల్లలకు మిఠాయిలు పంచిపెట్టారు. గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఎన్నో ఉన్నత పదవులు అధిరోహించిన మాజీ ప్రధాని పీవీ నరసింహారావును ఆలస్యంగానైన గుర్తించి భారతరత్న ఇచ్చినందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలకు పివి కుటుంబ సభ్యులు, గ్రామస్తులు ధన్యవాదాలు తెలిపారు. ఎన్నో భూసంస్కరణలు, ఆర్థిక సంస్కరణలు చేసిన ఘనత పివికే సొంతమని గుర్తు చేశారు. అలాగే పీవీ నరసింహారావును గౌరవించి ఢిల్లీలో పివి సమాధితో కూడిన పీవీ ఘాటును.. అదేవిధంగా రాష్ట్రంలో పీవీ జిల్లాను ప్రకటించాలని, పివి నరసింహారావు పేరుపై యూనివర్సిటీని కూడా ఏర్పాటు చెయ్యాలని రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

**మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం:**
మాజీ ప్రధాని పీవీ నరసింహారావుకు భారత రత్న రావటం పట్ల రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖా మంత్రి పొన్నం ప్రభాకర్ హర్షం వ్యక్తం చేశారు. పీవీ జాతి మరువలేని నేత అని, దేశ ఆర్థిక వ్యవస్థకు పివి ఆయువుపట్టుగా నిలిచాడు అని అన్నారు.

**భారత దేశ కీర్తిని దశ దిశలా చాటిన పివి:**
పీవీకి భారతరత్న పట్ల మాజీ రాజ్యసభ సభ్యులు కెప్టెన్ వి లక్ష్మి కాంతారావు హర్షం వ్యక్తం చేసారు. హుస్నాబాద్ మాజీ శాసనసభ్యులు వొడితల సతీష్ కుమార్ మాజీ ప్రధాని స్వర్గీయ పీవీ నరసింహారావు భారత దేశ కీర్తి ప్రతిష్టలను ఉన్నత స్థాయికి చేర్చారని అన్నారు. నాడు అప్పుల ఊబిలో కూరుకుపోయిన భారతదేశాన్ని తన ఆర్థిక సంస్కరణలతో అభివృద్ధి విషయంలో పరుగులు పెట్టించారని, అన్నారు. పీవీకి దేశ అత్యున్నత పురస్కారం భారతరత్న ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు.



# దేశవ్యాప్త కార్మిక కర్షకుల బందును విజయవంతం చేద్దాం

- సిఐటియు

**మంచిర్యాల, విశాల భారతి:**రామకృష్ణాపూర్ ఓపెన్ కాస్ట్ లో ఈ నెల 16న జరిగే దేశవ్యాప్త సమ్మెలో సింగరేణి కార్మికులు తమ బొగ్గు బావులను వేలం పాటలు వేస్తున్న కేంద్ర ప్రభుత్వానికి బుద్ధి చెప్పే విధంగా సమ్మెలో పాల్గొని విజయవంతం చేయాలని సిఐటియు, ఏఐటీయూసీ., ఐ ఎన్ టి యు సి, హెచ్ ఎం ఎస్, సంఘాలతో పాటు రైతు సంఘాలు చేస్తున్న సమ్మెను విజయవంతం చేయాలని కార్మికులను కోరారు. బిజెపి నరేంద్ర మోడీ ప్రభుత్వం రెండవసారి అధికారంలోకి వచ్చినాక నడుస్తున్న కోల్ ఇండియాలో నడుస్తున్న బొగ్గు బావలను సైతం వేలంపాటలో పెట్టి ప్రభుత్వ రంగమైన కూలింగ్ నిర్వీర్యం చేయడమే కాక సింగరేణి సంస్థ ఎక్స్ప్లోరేషన్ ద్వారా ఖర్చు చేసిన నాలుగు బొగ్గు బావులను కూడా వేలం పాటలో పెట్టి బడా కార్పొరేట్లకు పెట్టుబడిదారులకు అప్పగించే విధంగా వేలంపాట్ల చట్టాన్ని తీసుకువచ్చారని అన్నారు. సమ్మెకు రైతు సంఘాలు సైతం మద్దతు తెలుపుతున్నందున సింగరేణిలోనూ పెండింగ్ సమస్యలైన అలవెన్స్ లపై ఐటి మాఫీ సొంతింటి పథకం వంటి సమస్యలపై కార్మికులందరూ కలిసి వచ్చి దేశవ్యాప్తంగా జరుగు సమ్మెలో సింగరేణి కార్మికులు పాల్గొని విజయవంతం చేయాలని ఆయన కార్మికులను కోరుతూ బ్రాంచ్ అధ్యక్షులు ఎస్ వెంకట స్వామి సీనియర్ నాయకులు అలవాల సంజీవులు కరపత్రాలు పంచడం జరిగింది.



# పీర్జాదిగూడ కార్పొరేషన్ ముట్టడి..

- అభివృద్ధి కోసం పలుమార్లు ఫిర్యాదు చేసిన పట్టించుకోని అధికారులు.
- పీర్జాదిగూడ కార్పొరేషన్ లో పడకేసిన పాలన.
- కాంగ్రెస్ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో ముట్టడి.

**మేడిపల్లి,విశాలభారతి:**పీర్జాది గూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో శుక్రవారం ఉదయం కార్పొరేషన్ కార్యాలయాన్ని ముట్టడించి, మెయిన్ గేట్ బంద్ చేసి నిరసన కార్యక్రమాలు తెలియజేశారు.పీర్జాదిగూడ మున్సిపల్ ఆఫీస్ ను ముట్టడి చేసిన పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ కమిటీ సభ్యులు. ఈ మేరకు తుంగతుర్తి రవి మాట్లాడుతూ.. పీర్జాదిగూడ పరిధిలోని పాలన, ప్రజల ప్రాణాలు అంటే క్విజ్ పోటీలతో సమానమని పాలకవర్గం, కమిషనర్, అధికారులు అనుకుంటున్నారని కానీ పాలకవర్గం అంటే ప్రజలని, ప్రజల ఓట్లతో గెలిచి, ప్రజలు ఇచ్చిన బాధ్యతను, అవకాశాన్ని మర్చిపోయి కొన్ని రోజులు అవిశ్వాస తీర్మానానికి భయపడి గోవా ట్రిప్పులు వేసేచ్చారని, మరికొన్ని రోజులు అవిశ్వాసానికి భయపడి కార్పొరేటర్లను కొన్ని టీములుగా తయారు చేసుకొని పైరవీలకు పాల్పడుతున్నారని, మొత్తంగా చూస్తే ప్రజలను, పాలనను మర్చిపోయి ఇటు పాలకవర్గం, అటు కమిషనర్, అధికారులు సమయపాలన చేస్తున్నారని ఆరోపించారు. అదేవిధంగా స్థానిక కమిషనర్ మిగతా డిపార్ట్మెంట్ అధికారులకు గ్రామ సింహాలైన కుక్కలు దోమలతో అనారోగ్యం పాలై హాస్పటల్స్ లో చికిత్స పొందుతున్నారని, ఎన్నోసార్లు ఈ కమిషనర్ కు వినతి పత్రాలు ఇచ్చిన పట్టించుకోలేదని, ఈరోజు ప్రజలు కుక్కలు, దోమలతో ఎన్నో ఇబ్బందులు పడుతూ బయటికి రావాలంటే వృద్ధులు, స్కూల్ పిల్లలు, మహిళలు కుక్కలకు భయపడి బయటికి రాని పరిస్థితి నెలకొందని, ఈ కుక్కల నియంత్రణ కోసం కోట్లాది రూపాయలు వెచ్చించి ఈరోజు మొత్తానికి మొత్తము పాలననే మర్చిపోయారని ఎద్దేవా చేశారు. కాబట్టి ఇప్పటికైనా పాలకవర్గం స్పందించి కమిషనర్ సంబంధిత అధికారులు స్పందించి కుక్కలను నియంత్రించాలని, అదేవిధంగా దోమలపై దోమల మందు పిచికారి చేసి ప్రజలకు అందుబాటులకు రావాలని పిలుపునిచ్చారు. అదేవిధంగా పీర్జాదిగూడలో ప్రధాన సమస్యలైనా కుక్కల నియంత్రణ, దోమల నివారణ కొరకు ఎన్ని సార్లు కంప్లైంట్ చేసిన మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా, ప్రజల జీవితాలతో చెలగాటం ఆడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారులు బిఆర్ఎస్ నాయకులకు తొత్తులుగా పనిచేస్తున్నారని మున్సిపల్ ఆఫీస్ ముందు కూర్చొని నిరసనలు వ్యక్తం చేయటం జరిగిందని అన్నారు. కార్పొరేషన్ ముందు భాగంలో ఉన్నటువంటి మెయిన్ గేట్ బంద్ చేసి శాంతియుత నిరసనలు వ్యక్తం చేశారు. ఇప్పటికైనా పాలకవర్గం కమిషనర్ సంబంధిత అధికారులు స్పందించి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సీఎం రేవంత్ రెడ్డి పిలుపునిచ్చిన ప్రజాపాలనలో భాగంగా పాలనను ప్రారంభించాలని, లేనిపక్షంలో కార్పొరేషన్ మేయర్, కమిషనర్ కార్యాలయాలను దిగ్బంధిస్తామని హెచ్చరించారు.

ఈకార్యక్రమంలో పీర్జాదిగూడ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుంగతుర్తి రవి,నాయకులు ప్రభాకర్ రెడ్డి, రంజిత్ రెడ్డి, పవన్ గౌడ్, మోహన్, మజర్,నాగేష్, కవిడె కుమార్,సురేందర్ రెడ్డి,వంగూరి పరమేష్,భాస్కర్,నాగరాజు,సుదర్శన్ రెడ్డి,సోమయ్య,దేవరాజ్, అమర్నాథ్, జలగం శరత్ గౌడ్ , సాయిరాం రెడ్డి, కరీం, మహిళా అధ్యక్షురాలు శ్రీలత బద్రు నాయక్, మహిళా కాంగ్రెస్ నాయకురాల్లు ఎన్ ఎన్ కే దుర్గ, అంజమ్మ నాయకులు, యువత తదితరులు హాజరయ్యారు.

# సమ్మెను జయప్రదం చేయండి

- గోడ పత్రిక పోస్టర్ ఆవిష్కరణ
- సీఐటీయు మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్



**కూకట్ పల్లి, విశాలభారతి :** బాలానగర్ లోని పారిశ్రామిక ప్రాంతంలో దేశ వ్యాప్త గ్రామీణ బంద్ పట్టణ ప్రాంతాల్లో సెక్టోరియాల్ సమ్మె ను జయప్రదం చేయాలని జరిగే సమ్మె వాల్ పోస్టర్లను శుక్రవారం సీఐటీయూ మేడ్చల్, మల్కాజిగిరి జిల్లా సహాయ కార్యదర్శి ఐలాపురం రాజశేఖర్ పోస్టర్ ఆవిష్కరించారు. అనతంరం ఆయన మాట్లాడుతూ నిరంకుశ ప్రజా కార్మిక వ్యతిరేక విధానాలను అమలు చేస్తున్న కేంద్ర ప్రభుత్వం బీజేపీకి, కార్మికులకు మధ్య జరుగుతున్న దేశ వ్యాప్త సెక్టోరియాల్ సమ్మెను దేశంలోని ప్రతి వ్యక్తి జయప్రదం చేయాలన్నారు. దేశంలో ఆకలి మంటలు రోజు రోజుకు పెరుగుతున్నాయని, ఆకలితో అలమటిస్తున్న ప్రపంచ 126 దేశాల్లో మన దేశ స్థానం 111 వ స్థానంలో ఉన్నదని, న్ దేశంలో అచ్చే దిన్, ఆత్మ నిర్భత్ భారత్ అంటే ఇదేనా మేకిన్ ఇండియా అంటే ఇదేనా అన్నా రు. ప్రభుత్వ రంగ సంస్థలు, సహజ వనరులను కేంద్ర ప్రభుత్వం కార్పొరేట్ల పరం చూస్తుంటే వ్యూహాత్మక అమ్మకాల పేరుతో ప్రభుత్వ రంగ సంస్థల్లో 100% వాటాలు తెగనమ్ముతున్నదని, నేషనల్ మనీటైజేషన్ పైపులైన్ పాలసీ ద్వారా మౌలిక వసతులను లీజు పేరుతో ప్రవేటికరిస్తున్నది, మన తెలంగాణలోని సింగరేణిలోని నాలుగు బొగ్గు గనులను వేలం వేయడానికి సిద్ధంగా ఉన్నారు విద్యుత్ను ప్రైవేటీకరణ చేయడానికి విశ్వ ప్రయత్నాలు చేస్తున్నారు ఎల్ఐసి వాటాలను ప్రైవేటు పరం చేయడానికి ప్రయత్నాలు చేస్తున్నారు నాలుగు లేబర్ కార్డులను తీసుకువచ్చి కార్మికులను కట్టు బానిసలుగా చేసే ప్రయత్నం చేస్తున్నారు కార్మికునికి 12 గంటల పని భారం చేస్తూ కార్మికులను మోసం చేస్తున్నది ప్రతి కార్మికునికి కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం అదేవిధంగా కార్మికులకు వర్తించే ఈపీఎస్ పెన్షన్ రూ.10,000 కు పెంపు చేయాలని డిమాండ్ చేస్తున్నాం పండించిన పంటకు ఎంఎస్పి ఇవ్వాలని కోరుతున్నామని వివరించారు. ఈ కార్యక్రమంలో యూనియన్ ప్రధాన కార్యదర్శి బి. మల్లేష్, శ్రీనివాసు, వినోద్, లక్ష్మి, వనిత, సబితా తదితరులు పాల్గొన్నారు.



# పాఠకుల హృదయాల్లో విశాల భారతిది చెరగని ముద్ర

- అనతి కాలంలోనే నెంబర్ వన్ స్థానంలో..
- -మంత్రి పొన్నం ప్రభాకర్

**సైదాపూర్, విశాల భారతి:**పాఠకుల హృదయాల్లో విశాల భారతిది చెరగని ముద్ర అని మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. విశాల భారతి యాజమాన్యం రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ ను మంత్రి పొన్నం ప్రభాకర్ శుక్రవారం ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రావడంలో విశాల భారతి పాత్ర ఎనలేనిదని కొనియాడారు. స్థాపించిన అనతి కాలంలోనే విశాల భారతి దినపత్రిక అన్ని వర్గాల ప్రజల ఆదరాభిమానాలను చూరగొన్నదని అన్నారు. ఇదే విధానాన్ని అనుసరిస్తూ పత్రిక రంగంలో నెంబర్ వన్ స్థానంలో నిలవాలని ఆకాంక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ విశాల భారతి యాజమాన్యానికి, విలేకరుల బృందానికి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పొన్నం రోహిత్,గుండారపు శ్రీనివాస్, ఎంపీటీసీ చాంద్ పాషా పంతంగి రవీందర్,కొండల్ రెడ్డి, మల్లయ్య, విష్ణువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.



# దయనీయస్థితిలో "పీర్జాదిగూడ ప్రభుత్వ పాఠశాల"

- కనీస వసతులు లేక "విద్యార్థుల" అవస్థలు
- శుభ్రత సిబ్బంది లేక మురికి కూపంల పాఠశాల వాతావరణం
- పాఠశాల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి
- కెసిఆర్ పాలనలో ప్రభుత్వ విద్యావ్యవస్థ నిర్వీర్యం
- తుంగతుర్తి రవి పీర్జాదిగూడ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు

**మేడిపల్లి,విశాలభారతి:**కేజీ టు పేజీ ఉచిత ప్రభుత్వ నిర్బంధ విద్య అందిస్తామని గద్దెనెక్కిన కేసీఆర్ 10 సంవత్సరాల పాలనలో ప్రభుత్వ పాఠశాలలను పట్టించుకున్న దాఖలాలు లేవు గత బిఆర్ఎస్ ప్రభుత్వ పాలనకు నిదర్శనంగా సరైన బోధన సిబ్బంది లేకుండా విద్యార్థినిలకు బాత్రూంలు,మంచినీటి సరఫరా మొదలైన కనీస వసతులు కూడా లేకుండా అధ్వాన్న స్థితిలో దర్శనమిస్తుంది పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని 6వ డివిజన్లో గల "జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల". పీర్జాదిగూడ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుంగతుర్తి రవి ఆధ్వర్యంలో పలువురు కాంగ్రెస్ నేతలు శుక్రవారం రోజు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను సందర్శించారు. పాఠశాలలోని వసతులు విద్యార్థుల సంఖ్య తదితర అంశాలను పాఠశాల ప్రధానోపాధ్యాయుడుతో అడిగి తెలుసుకున్నారు .ఈ సందర్భంగా తుంగతుర్తి రవి మాట్లాడుతూ అభివృద్ధిలో పీర్జాదిగూడ కార్పొరేషన్ నెంబర్ వన్ అనే డబ్బా కొట్టుకుంటున్నావ్ పాలకవర్గం ఒక్కసారి కళ్ళు తెరిచి కనీస సౌకర్యాలు లేని జడ్.పి.హెచ్.ఎస్ పాఠశాలలో విద్యార్థులు నిత్యం పడుతున్న అవస్థలను చూడాలని, సుమారు 900 మంది విద్యార్థులు చదువుతున్న పాఠశాలలో సరైన బోధన సిబ్బంది లేరని,స్వచ్ఛమైన మంచినీటి సరఫరా,లేదని కనీసం ఆయాలు, ఇతర సిబ్బంది లేకపోవడంతో అపరిశుభ్రమైన, అసౌకర్యమైన బాత్రూంలు, మురుగు కాలువలుగా మారిన తాగునీరు నల్లాలు దర్శనమిస్తున్నాయని, ఇలాంటి దుర్భర పరిస్థితుల్లో విద్యార్థులు నాణ్యమైన విద్యను ఎలా చదువుతారని తుంగతుర్తి రవి కార్పొరేషన్ పాలకులను ప్రశ్నించాడు.పాఠశాల సెలవు దినాలలో అనేక సాంఘిక కార్యక్రమాలు జరుగుతున్నాయని పాఠశాల ప్రధానోపాధ్యాయులు వివరించారని, తక్షణమే పాఠశాల ఆవరణంలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసి, పాఠశాలలో మెరుగైన సౌకర్యాలు కల్పించాలని తుంగతుర్తి రవి డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సురేందర్ రెడ్డి,మోహన్, వంగూరి పరమేష్,సుదర్శన్ రెడ్డి,జలగం శరత్ గౌడ్, ఎన్ ఎన్ కె దుర్గ,అంజమ్మ,పరమేష్,కపిల్ తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి విక్రయిస్తున్న ఐటీ ఉద్యోగి అరెస్ట్

- నిందితుడి వద్ద కిలోన్నర గంజాయి స్వాధీనం.



**శేరిలింగంపల్లి,విశాలభారతి:**అక్రమంగా గంజాయి విక్రయిస్తున్న వ్యక్తిని శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.ఐటీ కంపెనీలో ఉద్యోగం చేస్తున్నా బీరంగూడ కు చెందిన బి.అర్జున్ గౌడ్(25) నెల రోజుల క్రితం విహారయాత్రకు అరకు వెళ్ళాడు. అక్కడ ఏర్పడ్డ పరిచయాలతో గంజాయిని తీసుకువచ్చి తెలిసిన వారికి విక్రయిస్తున్నడు.ఈ క్రమంలో రెండు సార్లు గంజాయిని నగరానికి తీసుకు వచ్చి విక్రయిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారంతో గురువారం రాత్రి 9 గంటల సమయంలో శేరిలింగంపల్లి ఎక్సైజ్ పోలీసులు నిందితుని ఇంట్లో సోదాలు చేయగా 1.5 కేజీల గంజాయిని గుర్తించారు.దీంతో పోలీసులు నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించారు.



# నేటి నుంచి బాలయేసు పుణ్యక్షేత్ర మహోత్సవాలు

- అందంగా ముస్తాబైన చర్చ్
- వేలాదిగా తరలిరానున్న భక్తులు

**ఇబ్రహీంపట్నం, విశాలభారతి** :తుర్కయంజాల్ మున్సిపాలిటీ పరిధి కమ్మగూడలోని అద్భుత బాల యేసు పుణ్యక్షేత్రం వార్షిక మహోత్సవాల కోసం ముస్తాబైంది. తెలుగు రాష్ట్రాల్లో తొలిసారిగా కమ్మగూడలో బాలయేసు క్షేత్రాన్ని నిర్మించారని ప్రతీతి. 1920లో చిన్నగా మొదలై నేడు అద్భుత పుణ్యక్షేత్రంగా విలసిల్లుతోంది. అప్పటి నుంచి ఊరు పండగ పేరుతో ప్రతి ఏడాది ఫిబ్రవరి రెండో శనివారం, రెండో ఆదివారం రోజున ఇక్కడ ఉత్సవాలను నిర్వహిస్తున్నారు.

**ప్రత్యేక పూజలు-ప్రార్థనలు..**
ఇవాళ ఉదయం 7గంటలకు దివ్య బలిపూజలో ఫాస్టర్ డేవిడ్ కొప్పర ప్రార్థనలు ప్రారంభిస్తారు. శిష్యులను తయారు చేయడంపై ప్రసంగం కొనసాగిస్తారు. సాయంత్రం 5గంటలకు గంటారాధన, వాక్య పరిచర్యపై ప్రసంగం ఉంటుంది. 11తేదీన ఉదయం 5గంటలకు బోయిగూడ నుంచి బాలయేసు తేరు ప్రదక్షిణ మొదలు అవుతుంది. ఉదయం 9 గంటలకు బాలయేసు మహోత్సవం దివ్య బలిపూజ (ఇంగ్లిష్) ను పాస్టర్ ఆనంద్ ఆంధ్రు, 11.30కి తెలుగులో హైదరాబాద్ అతి మేత్రాణులు పూల ఆంటోనీ వివరిస్తారు. అనంతరం ప్రార్థనలు కొనసాగుతాయి. రాత్రి 7గంటలకు దివ్య బలిపూజ తర్వాత పతాకం దించడంతో ఉత్సవాలు ముగుస్తాయని యంజాల విచారణ గురువు, పాస్టర్ ఉడుముల జె. చిన్నపరెడ్డి తెలిపారు.

**ఇక్కడ చూడదగ్గవి..**
బాలయేసు పుణ్యక్షేత్రం దూరం నుంచి చూస్తే మత్స్య ఆకారంలో చూడముచ్చటగా కన్పిస్తుంది. దేవమాత గుహ, పవిత్రభూమి, కలవరి కొండ ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి.
తెలుగు రాష్ట్రాల నుంచే కాకుండా తమిళనాడు, కర్ణాటక, కేరళ నుంచి బాలయేసు ఉత్సవాలను వీక్షించేందుకు భక్తులు తరలిరానున్నారు. హైదరాబాద్లో నివసించే విదేశీయులు కూడా ఈ మహోత్సవాలకు హాజరయ్యే అవకాశం ఉంది. రోడ్డుపై షాపులు ఇతరత్రా ఏర్పాటు చేయకుండా మున్సిపల్ అధికారులు చర్యలు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు.

**ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు..**
బాలయేసు వార్షిక మహోత్సవాల సమయంలో ఆర్టీసీ ప్రతి ఏడాది ప్రత్యేక బస్సులు నడుపుతోంది. ఈ సంవత్సరం ప్రత్యేకంగా ఇన్ఫంట్ జీసస్ స్పెషల్ పేరుతో బస్సులను నడుపుతున్నట్లు ప్రకటించారు. కోఠీ, ఎంజీబీఎస్, జేబీఎస్, సికింద్రాబాద్, దిల్ సుఖ్ నగర్ నుంచి బస్సులు అందుబాటులో ఉంటాయి. ఇబ్రహీంపట్నం వైపు వెళ్లే 277, 277డి, 279 బస్సులను వినియోగించుకోవచ్చని నిర్వాహకులు తెలిపారు



# పర్యావరణ పరిరక్షణలో అందరూ భాగస్వాములు కావాలి

- పచ్చదనం పరిశుభ్రతపై అవగాహన కల్పించాలి
- సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి

**పటాన్ చెరు,విశాలభారతి:**పారిశుద్ధ్య వారోత్సవాలలో ప్రజలందరూ భాగస్వాములై గ్రామంలోని సమస్యలను పరిష్కరించుకోవాలని సంగారెడ్డి జిల్లా కలెక్టర్ వల్లూరు క్రాంతి ఉద్బోధించారు. పారిశుద్ధ్య వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం కలెక్టర్ రుద్రారం గణేష్ టెంపుల్ సమీపం గల గ్రీన్ ఇండియా చాలెంజ్ లో భాగంగా ఏర్పాటు చేసిన ప్రకృతి వనాన్ని సందర్శించారు. ప్రకృతి వనంలో మొక్కలు నాటి నీళ్ళు పోసారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ... పారిశుద్ధ్య వారోత్సవాలను వారం రోజులపాటు చేసుకుంటున్నామన్నారు. ఈ వారంలోపు గ్రామస్తులందరూ కలిసి గ్రామంలో గల సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మురుగు కాలువలు, రోడ్లు శుభ్రం చేసుకోవడం, త్రాగునీటి పైపుల మరమ్మత్తులు, వాటర్ ట్యాంకులను శుభ్రం చేసుకోవడం, మొక్కలకు నీటి సంరక్షణ ఏర్పాటు చేసుకోవడం, చనిపోయిన మొక్కల స్థానంలో కొత్త మొక్కలను పెట్టడం, తదితర పనులు చేసుకోవాలని సూచించారు. పచ్చని పారిశుద్ధ్య గ్రామాలుగా రూపొందించాలన్నారు. ప్రజలు ఆరోగ్యంగా ఉండాలంటే గ్రామం పచ్చదనం పరిశుభ్రంగా ఉండాలన్నారు. గ్రామ పరిధిలో గల రెస్టారెంట్లు, దాబాలు అక్కడే ఒక కంపోస్ట్ పిట్స్ ఏర్పాటు చేసుకోవాలని, రెండు వారాలలోగా ఏర్పాటు చేసుకునేలా చర్యలు చేపట్టాలని పంచాయతీ కార్యదర్శి సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు బట్ట బ్యాగులను తయారు చేయాలని, దాంతో ఆదాయం వస్తుందన్నారు. దాంతో కొంతవరకు ప్లాస్టిక్ నిర్మూలించిన వాళ్ళు అవుతారని అన్నారు. ఎవరు కూడా ప్లాస్టిక్ వాడరాదని, పేపర్, కాటన్ బ్యాగులు వాడాలని సూచించారు. స్వయం సహాయక సంఘాల మహిళలు పేపర్, కాటన్ బ్యాగులు తయారుచేసి దేవాలయానికి సరఫరా చేయాలని సూచించారు. తయారీ పనిని వెంటనే ప్రారంభించాలని మహిళలను ప్రోత్సహించారు. అంతకు ముందు కలెక్టర్ వల్లూరు క్రాంతి గణపతి దేవాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. దేవాలయ అర్చకులు పూర్ణకుంభంతో కలెక్టర్ కు స్వాగతం పలికారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, ఆశీర్వచనంతో ప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్పిఓ సతీష్ రెడ్డి, ఎంపీడీవో బన్సీలాల్, ఎంపీఓ హరిశంకర్ గౌడ్, దేవాలయ ఈవో మోహన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శి, మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, ఎంపిటిసి మన్నెరాజు, స్వయం సహాయక సంఘాల మహిళలు, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

విశాల భారతి
తెలుగు దిన పత్రిక

సినిమా
www.vishalabharati.com
epaper:vishalabharati.com



శనివారం,
10.02.2024
హైదరాబాద్

vishalabharathi Telugu Daily



## గవర్నర్ ను కలిసిన మెగా ఫ్యామిలీ

ఈ రోజు ఉదయం మెగాస్టార్ చిరంజీవి గారు, సురేఖ గారు తెలంగాణ గవర్నర్ తమిళసై సౌందర్య రాజన్ గారిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మేడం గవర్నర్ చిరంజీవి గారి సామాజిక సేవలని ప్రస్తావిస్తూ, పద్మవిభూషణ్ పురస్కారం పొందినందుకు అభినందించారు. ఈ సమావేశం లో సౌందర్ రాజన్ గారు కూడా చిరంజీవి గారికి అభినందనలు తెలియజేసారు.



## 'భీమా' నుంచి ఫస్ట్ సింగిల్ రిలీజ్

మాచో స్టార్ గోపీచంద్ యాక్షన్ ఎంటర్‌టైనర్ 'భీమా' మేకర్స్ ఫస్ట్ ఆఫర్ టీజర్ తో అందరినీ ఆశ్చర్యపరిచారు. ఎ హర్ష దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రాన్ని శ్రీ సత్యసాయి ఆర్ట్స్ బ్యానర్‌పై కెకె రాధామోహన్ లావిష్ గా నిర్మిస్తున్నారు. తాజాగా ఈ చిత్రం ఫస్ట్ సింగిల్ ఏదో ఏదో మాయ సాంగ్ ని విడుదల చేశారు. టీజర్ ప్రధానంగా సినిమా బ్యాక్‌డ్రాప్‌ను, గోపీచంద్ పాత్రను టఫ్ కాప్‌గా పరిచయం చేయడంపై దృష్టి పెట్టగా, ఫస్ట్ సింగిల్ ద్వారా భీమా ప్రేమ కథను ప్రజెంట్ చేశారు.KGF, సలార్ ఫేమ్ రవి బస్రూర్ స్వరపరిచిన ఏదో ఏదో మాయ అద్భుతమైన రొమాంటిక్ నంబర్. కంపొజింగ్ చాలా ప్లజెంట్ వుంది , వెంటనే పాటతో ప్రేమలో పడతాము. కళ్యాణ్ చక్రవర్తి రాసిన సాహిత్యం కథానాయకుడు తాను గాఢంగా ప్రేమిస్తున్న అమ్మాయి పట్ల చూపే ఆరాధనను వర్ణిస్తుంది. అతను ఆమెతో సమయం గడపడానికి తన ఇగోలను పక్కన పెట్టే పోలీసు. టీచర్‌గా పరిచయమైన మాళవిక శర్మ కూడా పిల్లలతో కలిసి మెలిసి వారికి సహాయం చేస్తూ కనిపించింది. గోపీచంద్, మాళవిక జంట తెరపై లవ్లీ, బ్యూటీఫుల్ కెమిస్ట్రీని పంచుకున్నారు. అనురాగ్ కులకర్ణి వాయిస్ కట్టిపడేసింది. మొత్తంమీద పాట శాశ్వతమైన ముద్ర వేస్తుంది.



## చియాన్ విక్రమ్ 62వ ప్రాజెక్ట్‌లో ఎస్ జే సూర్య

విలక్షణ నటుడు, ప్రముఖ హీరో చియాన్ విక్రమ్ ప్రస్తుతం తన 62వ ప్రాజెక్ట్‌ను ఎస్.యు. అరుణ్ కుమార్ దర్శకత్వంలో చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ ప్రాజెక్ట్‌కు ప్రస్తుతం చియాన్ 62 అని వర్కింగ్ టైటిల్‌ను పెట్టారు. ఈ క్రేజీ ప్రాజెక్టులోకి విలక్షణ నటుడు ఎస్ జే సూర్య కూడా ఎంట్రీ ఇచ్చారు. నేడు ఈ విషయాన్ని చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. ఎస్.యు. అరుణ్ కుమార్ గతంలో 'పన్నయ్యరుమ్ పద్మినియుమ్', 'సేతుపతి', 'సింధుబాద్', ఇటీవలి హిట్ 'చిత' వంటి చిత్రాలతో గుర్తింపు తెచ్చుకున్న సంగతి తెలిసిందే. చియాన్ విక్రమ్ ఈ సినిమాలో ఓ డిఫరెంట్ పాత్రలో కనిపించనున్నారు. ఈ చిత్రానికి జీవీ ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు. శిబు థమీన్ కుమార్తె రియా శిబు ఈ చిత్రాన్ని హెచ్‌ఆర్ పిక్చర్స్ బ్యానర్ మీద భారీ స్థాయిలో నిర్మిస్తున్నారు. ఈ ప్రాజెక్ట్‌కి సంబంధించి ప్రొడక్షన్ హౌస్ గతంలో ఒక ప్రత్యేక ప్రకటనను విడుదల చేసి అందరిలోనూ ఆసక్తిని రేకెత్తించింది. ఇప్పుడు విలక్షణ నటుడు ఎస్‌జె సూర్య ఎంట్రీతో మరింత ఇంట్రెస్ట్‌ను క్రియేట్ చేశారు. ఈ చిత్రంలో ఎస్‌జె సూర్య మునుపెన్నడూ చూడని పాత్రలో కనిపిస్తారని చిత్రబృందం వెల్లడించింది. చియాన్ విక్రమ్, ఎస్ జే సూర్యల కలయికతో అభిమానులలో అంచనాలను పెంచడమే కాకుండా ట్రేడ్ వర్గాల్లో కూడా ఆసక్తిని క్రియేట్ చేసింది.

## 'యాత్ర 2' థియేటర్లో మంచి రెస్పాన్స్ వస్తోంది



### .. దర్శకుడు మహి వీ రాఘవ్

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి పేదల కష్టనష్టాలను తెలుసుకుని వాటిని తీర్చటానికి చేసిన పాదయాత్ర ఆధారంగా రూపొందిన సినిమా 'యాత్ర'. దీనికి కొనసాగింపుగా రూపొందిన చిత్రం 'యాత్ర 2'. వై.ఎస్.ఆర్ పాత్రలో మలయాళ స్టార్ మమ్ముట్టి నటించగా ఆయన తనయుడు వై.ఎస్.జగన్ పాత్రలో కోలీవుడ్ స్టార్ జీవా నటించారు. 2009 నుంచి 2019 వరకు ఆంధ్రప్రదేశ్‌లో జరిగిన రాజకీయ పరిస్థితులు, వై.ఎస్.జగన్ పేదల కోసం చేసిన పాదయాత్ర ఆధారంగా 'యాత్ర 2' చిత్రాన్ని రూపొందించారు. ఫిబ్రవరి 8న విడుదల చేసిన ఈ చిత్రానికి ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. ఘన విజయాన్ని సాధించడంతో చిత్రయూనిట్ శుక్రవారం సక్సెస్ మీట్‌ను నిర్వహించింది. ఈ సందర్భంగా దర్శకుడు మహి వీ రాఘవ్ మీడియాతో మాట్లాడుతూ.. 'నేను తీసిన యాత్ర 2 కొందరికి నచ్చింది.. ఇంకొందరికి నచ్చలేదు.. తీసిందే పొలిటికల్ మూవీ, రాజకీయ నాయకుడి మీద కాబట్టి.. భిన్నాభిప్రాయాలు రావడం సహజం. కానీ ఓ స్టోరీ టెల్లర్‌గా, నేను అనుకున్న కథ, స్క్రిప్ట్‌ను తీశాను. చాలా మందికి నా సినిమా నచ్చింది. అందరూ తమ తమ అభిప్రాయాలు పంచుకున్నారు. కొంత మంది పాజిటివ్‌గా రివ్యూ ఇచ్చారు. ఇంకొంత మంది నెగెటివ్ రివ్యూలు ఇచ్చారు. యాత్ర 2 తీయాలని 2019లోనే నిర్ణయించుకున్నా. తండ్రీ కొడుకుల కథ చెప్పాలని అనుకున్నా. ఆ కథకు తగ్గట్టుగానే పాత్రలను పెట్టాను. వేరే పాత్రలు లేవు అని అంతా అడుగుతుంటారు. కానీ నా కథకు తగ్గట్టుగానే నేను పాత్రలు పెట్టుకున్నాను. సీఎం వైఎస్ జగన్ గారు ఇంకా సినిమాను చూడలేదు. త్వరలోనే చూస్తారు. నంద్యాల బై ఎలక్షన్ సీన్ తీశాను. కానీ ఎడిటింగ్‌లో తీసేశాను. సినిమా విడుదలై ఒక్క రోజే అయింది. సినిమా విడుదల రోజే మేం థియేటర్లకు వెళ్తే రియాల్టీ తెలియదు. సోమవారం నుంచి రియల్ టాక్ తెలుస్తుంది. థియేటర్లో మ్యూజిక్, విజువల్స్, డైలాగ్స్‌కు మంచి రెస్పాన్స్ వచ్చింది. నాకు వీలైనంతగా సినిమాను ప్రమోట్ చేసేందుకు ప్రయత్నిస్తా. మీడియా కూడా సహకరించాలి. త్వరలోనే సేవ్ ది టైగర్స్ 2 రాబోతోంది. నేను ఓ కథను రాయడానికే టైం పడుతుంది. మెల్లిగానే సినిమాలు చేస్తాను. ప్రస్తుతం కొంత బ్రేక్ తీసుకుని సినిమాలు చేయాలని అనుకుంటున్నా' అని అన్నారు.



## స్టెల్లా మోడల్ మడోన్నా పిక్చర్ నువ్వమ్మా!

ఓవైపు రకుల్ ప్రీత్ సింగ్ తన ప్రియుడు జాకీ భగ్నానీని గోవాలో పెళ్లాడేందుకు రెడీ అవుతోంది. మరోవైపు కాస్మోపాలిటన్ కవర్ పేజీ కోసం వైరల్ ఫోటోషూట్ తోను ఇంటర్నెట్ ని షేక్ చేస్తోంది. రకుల్ లోని ఈ విలక్షణతే కుర్రాళ్లను ఎప్పుడూ యంగేజ్ చేస్తుంటుంది. అప్పటికప్పుడు బొద్దుగా కనిపించే రకుల్ ఉన్నట్టుండి ఇటీవల పెళ్లికి ముందు బాగా స్లిమ్ అయిపోయి కనిపిస్తోంది. ఇప్పుడు జెన్ జెడ్ ఫార్ములా ప్రకారం.. రకుల్ లుక్ పూర్తిగా మారిపోయింది. ఇక రకుల్-జాకీ భగ్నానీ జంట పెళ్లి, ఆ తర్వాత అందమైన జీవితం గురించి కలలు ఇవన్నీ యూత్ లో చర్చగా మారాయి. తాజాగా కాస్మోపాలిటన్ కవర్ పేజీపై రకుల్ ప్రీత్ ఫోజులు ఇంటర్నెట్ ని షేక్ చేస్తున్నాయి. ఈ ఫోటోషూట్ లో డార్క్ బ్లూ మెస్సీ ఫ్రాక్ తో రకుల్ ఫోజులు కుర్రాళ్ల గుండెల్లో గుబులు రేపుతున్నాయి. తన పొడవాటి ముఖాకృతికి తగ్గట్టుగా బాబ్డ్ హెయిర్ కట్ .. దానికి కాంబినేషన్ గా మెస్సీ డిజైనర్ డ్రెస్ ఎంతో యాప్ట్ గా కుదిరాయని చెప్పాలి. రకుల్ పూర్తి ఫిట్ లుక్ తో సన్నజాజి తీగను తలపిస్తోంది. దానికి తగ్గట్టే రకరకాల భంగిమలతో మత్తు చల్లిందనడంలో సందేహం లేదు. స్టెల్లా మోడల్ మడోన్న పిక్చర్ నువ్వమ్మా! అంటూ ఒక అభిమాని కాస్త పోయెటిక్ గానే స్పందించాడు. ప్రస్తుతం ఈ ఫోటోగ్రాఫ్స్ అంతర్జాలంలో వైరల్ గా మారాయి.

**పెళ్లికి డిజైనర్లు వీళ్లే:** నటి రకుల్ ప్రీత్ సింగ్ నిర్మాత జాకీ భగ్నాని గోవాలోని సుందరమైన బీచ్ డెస్టినేషన్ లో పెళ్లి చేసుకోబోతున్నారు. ఈ స్పెషల్ డేపై ఊహాగానాలు విస్తృతంగా ఉన్నాయి. ముఖ్యంగా రకుల్-జాకీ జంట వివాహ దుస్తుల ఎంపిక ఎలా ఉంటుందోనన్న చర్చా సాగుతోంది. వీరిద్దరూ తమ వివాహ వేడుకల మూడు రోజుల పాటు వస్త్రధారణ కోసం ముగ్గురు డిజైనర్లను షార్ట్‌లిస్ట్ చేశారని తెలుస్తోంది. జాకీ -రకుల్ అన్ని ఫంక్షన్లలో ప్రత్యేకంగా కనిపించాలని అనుకుంటున్నారు. దీనికోసం సభ్యసాచి సృష్టిలోని డిజైనర్ లుక్ ని, మనీష్ మల్హోత్రా టైమ్‌లెస్ డిజైన్ .. లేదా అద్భుతమైన తరుణ్ తహిలియానీ నుంచి మిశ్రమమైన సొగసు.. వీటిలో వేటిని ఎంపిక చేస్తారు? అన్నది వేచి చూడాలి. ఆ ముగ్గురిలో ఎవరో ఒకరిని వధూవరులు ఖరారు చేస్తారని తెలుస్తోంది.

## తెల్ల గులాబీలా బెంగాలి ముద్దుగుమ్మ

బెంగాళి ముద్దుగుమ్మ త్రిధా చౌదరి తెలుగు ప్రేక్షకులకు సూర్య వర్సెస్ సూర్య సినిమాతో పరిచయం అయిన విషయం తెల్సిందే. అంతకు ముందే ఈ అమ్మడు పలు బెంగాళి సినిమాల్లో నటించి నటిగా మంచి మార్కులు దక్కించుకుంది. ఈ మధ్య కాలంలో సోషల్ మీడియాలో ఈ అమ్మడు తెగ సందడి చేస్తోంది. తెలుగు లో పలు సినిమాల్లో నటించినా కూడా ఈ అమ్మడికి అదృష్టం కలిసి రాలేదు. దాంతో గత మూడు ఏళ్లుగా టాలీవుడ్ కు దూరం అయ్యి మళ్లీ బెంగాళి సినిమాలు చేస్తోంది. ప్రస్తుతం ఈ అమ్మడి చేతిలో ఒక బెంగాళి సినిమా ఉన్నట్లుగా తెలుస్తోంది. అయితే సోషల్ మీడియా ద్వారా ఈమె బిజీగా ఉంది. రెగ్యులర్ గా అందాల ఆరబోత ఫోటోలు షేర్ చేస్తూ ఉంటుంది. తాజాగా మరోసారి ఈ అమ్మడు తన అందమైన ఫోటోలను షేర్ చేసింది. మత్తెక్కించే ఫోజ్ తో వైట్ డ్రెస్ లో తెల్ల గులాబీని ధరించి ఉంది. చాలా మంది నెటిజన్స్ ఈ ఫోటోలకు ఫిదా అయ్యి తెగ షేర్ చేస్తూ లైక్ చేస్తున్నారు. తెల్ల గులాబీ చేతిలో తెల్ల గులాబీ అన్నట్లుగా కామెంట్స్ త్రిధా చౌదరి అందంకు ఫిదా అవుతున్నారు. ఇంతటి అందగత్తెకు ఎందుకు అదృష్టం కలిసి రావడం లేదు పాపం అన్నట్లుగా కొందరు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇంతటి అందంకు ఇక ముందు అయినా మంచి ఆఫర్లు రావాలని చాలా మంది కోరుకుంటున్నారు.



## 16న ఐ హేట్ లవ్



సుబ్బు ,శ్రీవల్లి , కిట్టయ్య ప్రధాన పాత్రలో " ఐ హేట్ లవ్ " నేనూ ప్రేమలో పడ్డాను ఉపశీర్షి. ఫిబ్రవరి 16న ఈ చిత్రం థియేటర్లో విడుదల కానుంది. ఈ నేపథ్యంలో గుడుంబా శంకర్ చిత్ర దర్శకుడు వీరశంకర్ ట్రైలర్ ని లాంచ్ చేశారు. ఈ సందర్భంగా వీర శంకర్ మాట్లాడుతూ ట్రైలర్ చాలా బాగుంది సహజత్వంగా బాగా చిత్రీకరించారని అన్ని వర్గాలవారికి ఈ చిత్రం నచ్చుతుందని ఈ చిత్రం మంచి సక్సెస్ అవుతుందని మంచి చిత్రాన్ని ప్రేక్షకులు ఎప్పుడూ ఆధరిస్తారని చిత్ర యూనిట్ సభ్యులను అభినందించారు. నిర్మాత డాక్టర్ బాల రావి గారు (USA) మాట్లాడుతూ కథ పరంగా ఎక్కడ రాజీపడకుండా అద్భుతంగా తెరకెక్కించాము. గోదావరి ఒడ్డున కూర్చుంటే ఎంత ప్రశాంతంగా ఉంటుందో మా సినిమా అంత ప్రశాంతంగా ఆస్వాదించవచ్చన్నారు. కో ప్రొడ్యూసర్ పాలగుమ్మి వెంకట కృష్ణ మాట్లాడుతూ మంచి చిత్రాలను ఎప్పుడూ ప్రేక్షకులు ఆదరిస్తారనే నమ్మకంతో ఈ చిత్రం తీసామన్నారు. దర్శకుడు వెంకటేష్.వి మాట్లాడుతూ గోదావరి జిల్లా యాసతో పూర్తిగా కోనసీమ పరిసరప్రాంతాల్లో షూటింగ్ చేయడం జరిగింది. ఇది యూత్ ని బాగా ఆకట్టుకునే సందేశాత్మక కథ. పెద్దపల్లి రోహిత్ సంగీతాన్ని అందించారు. పాటలకి మంచి స్పందన వచ్చింది, మా సినిమాని ప్రేక్షకులు ఆదరిస్తారని కోరుకుంటున్నానన్నారు. అలాగే అంగర శివ సాయి గౌడ ఈ సినిమాకి ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్ గా పనిచేసారు, ఈ చిత్రం రెండు తెలుగు రాష్ట్రాల్లో ఎస్ కె యల్ ఎమ్ మోషన్ పిక్చర్స్ డిస్ట్రిబ్యూషన్ ద్వారా ఫిబ్రవరి 16వ తేదీన రిలీజ్ కాబోతుంది అన్నారు.

Published by Rajini Pagilla on behalf of Keerthi Media House, Editor : Gaddam Shyam. RNI No APTEL/2010/32877.